THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Wednesday, the 10th March 1954.

The House met in the Assembly Hall, Kurnool, at Eleven of the Clock. The Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS.

Construction of the Krishna Regulator cum Road Bridge.

* 261-A Q—Sri P. KOTAIAH :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government propose to entrust the contractors with the construction of the Krishna Regulator Road Bridge or take it up themselves ?

The Hon. Sri N. SANJEEVA REDDY :—The work is proposed to be executed on contract.

Supreme Court Judgment on the Acquisition of Private power supply schemes.

* 261-B Q—Sri S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the steps that are being contemplated upon in pursuance of the Supreme Court Judgment, declaring that the acquisition of Private Power Supply schemes by the Government in the State is invalid ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— The matter is under consideration.

Immovable property of Government servants.

* 262 Q.—Sri G. SIVASANKARA REDDY :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether Government servants are required to take the previous sanction of the State Government before they could earn or acquire any immovable property; and

(b) if so, the procedure followed to detect the defaulters?

The Hon. Sri T. PRAKASAM :—

(a) Government servants are required to take the previous sanction of the Heads of Departments or the State Government, as the case may be, for acquiring any immovable property other than for the purpose of residence, if its value exceeds Rs. 200.

(b) Every Government servant is required to submit to the Government or other prescribed authority before the 15th January of each year a statement containing full particulars about all immovable property held or acquired by him or by his wife or by any member of his family living with or in any way dependent upon him at the close of the preceding calendar year. Any attempt to mislead and any failure to give full and correct information will render him liable to dismissal from public service.

Sri C. SUBBARAYUDU:—ఇప్పుడు ఈ rule ను Government servants ఎంతవరకు అనుసరిస్తారో కాస్త విచారిస్తారా ?

The Hon. Sri T. PRAKASAM :—ఇది విచారించడం కష్టమనే సంగతి ప్రశ్న వేసినటువంటి వారికి తెలుసును. అయినప్పటికీ, అడిగారు కనుక కనుక్కొని చెపుతాను.

Sri T. NAGI REDDI :— Immovable property ని acquire చేయడంలో defaulters ను detect చేయడమనేటటువంటిది కష్టమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిని సులభము చేయడానికి ఏదైనా పద్ధతి అవలంభిస్తారా ? అవలంబిస్తున్నట్లయితే, ఆ పద్ధతి ఏమిటి? అవలంభించక పోయినట్లయితే ఈ కష్టతరమైన దానిని సులభముగా ఎట్లు చేయగలుగుతారు ?

10th March 1954]

The Hon. Sri T. PRAKASAM:—దీనికి మార్గము Opposition Leader గారే చూపిస్తారని నమ్ముచున్నాను.

Sri T. NAGI REDDI:— నేను చూపించునట్టి మార్గాన్ని ప్రభుత్వము ఆచరణలో పెడుతుందనే హామీ ఇస్తుందా ?

The Hon. Sri T. PRAKASAM:—ఆచరణ లో పెట్టడానికి అవకాశమున్నవన్నీ పెడుతున్నాము.

Sri P. PUNDARIKAKSHACHARYULU:— ఇది వరకు ప్రభుత్వము కి తీసుకు ఈలాంటి defaulters ఉన్నట్లు reports వచ్చాయా ? వచ్చిఉంటే, వాటిమీద చర్యతీసుకొన్నారా ?

The Hon. Sri T. PRAKASAM:—దానికి వేరే ప్రశ్న వేస్తే, కనుక్కొని చెబుతాను.

Sri S. VEMIAH:—అయ్యా, Government servants మాత్రమే కాకుండా, వాళ్ళభార్యలు, ఇతరబంధువులు acquire చేసినట్లయితే, అటువంటి వాటిని దర్యాప్తు చేయడానికి వీలుఉన్నదా?

The Hon. Sri T. PRAKASAM;—వీలున్నదని అనుకొంటాను.

Sri G. SIVASANKARA REDDI:—ఈ ఉత్తరువు అమలులో వున్నప్పటికీ చాలామంది పలువిధములుగా దీనిని ఉల్లంఘించారనే విషయము ప్రభుత్వమునకు తెలుసునా? తెలిసినట్లయితే ఉన్నత అధికారులను నియమించి దీనిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri T. PRAKASAM:—అటువంటి ప్రయత్నము ఇప్పుడు ఏమీ చేయము. సాధ్యమైనంత మట్టుకు ఇవి జరగకుండానే చూస్తున్నామని, ఉద్యోగములో ఉండేవాళ్లు ఉద్యోగముమీద ఆశ ఉండేటటువంటి వాళ్లు ఈ rule ప్రకారం నడుచుకుంటున్నారనే అనుకొంటున్నాను.

Sri K. RAJAGOPALA RAO:—శాసన సభ్యులను, మంత్రులను కూడా ఈ list లో చేర్పిస్తారా ?

Mr. SPEAKER:—It does not pertain to the question.

Sri K. RAJAGOPALA RAO:—It is quite relevant. Sir.

Mr. SPEAKER:—No.

Remuneration to the Census enumerators in Andhra Districts.

* 263 Q:—Sri K. KRISHNA RAO:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(*a*) whether the Census enumerators for the Census of 1951 in Andhra districts have not been paid the remuneration due to them;

(*b*) if so, the arrears of remuneration pending disbursement; and

(*c*) when the entire amount is proposed to be disbursed?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(*a*) The payment of remuneration to enumerators for the Census of 1951 was completed in the districts of Krishna, West Godavari, East Godavari and Srikakulam. A small number of enumerators in the districts of Visakhapatnam, Nellore, Chittoor, Guntur, Cuddapah, Kurnool and Anantapur have not yet been paid the remuneration due to them as their whereabouts are not traceable.

(*b*) The arrears of remuneration are as follows:—Visakhapatnam Rs. 105/-; Nellore Rs. 74/-; Chittoor Rs. 33/8/-; Guntur Rs. 61/-; Cuddapah Rs. 87/9/-; Kurnool Rs. 867/- and Anantapur Rs. 26/-.

(*c*) Instructions were issued by the Collectors concerned to the Tahsildars and other subordinate officers to find out the correct addresses and whereabouts of the enumerators to whom the remuneration is due and disburse the payment.

10th March 1954]

Sri K. KRISHNA RAO:—అధ్యక్షా, ఈ census enumerators జిల్లాబోర్డు సర్వెంట్సుగా కాక గవర్నమెంటు సర్వెంట్సుగా కాని local board servants గా కానప్పుడు యివ్వకపోవడం వారు సరాకెంట్సు ప్రపంచము ఎల్లా సంభవిస్తుదండి?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఇవ్వవలసినవి చాలా చిన్నచిన్న మొత్తాలు. పైగా వాళ్ళు అనేకమూళ్ళకు యింకా ఎక్కడెక్కడికో మార్చబడ్డారు. వారి అడ్రసులు సరిగా తెలియలేదు. పైగా యివి చిన్నమొత్తాలు గనుక ఎవరెవరికి ఎక్కడెక్కడికి ఎంతెంత పంపాలో కనుక్కోవడం కష్టమని యివి ఆపుదల అయినవి. వాళ్ళ అడ్రసులు తెలియగానే disburse చేస్తారు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఈ enumerators యొక్క మార్పులను గురించి కనుక్కోవడం కష్టమని మంత్రిగారు యింతకుముందే చెప్పారు. జిల్లాబోర్డువాళ్లను జిల్లాలో ఎక్కడికి మార్చబడ్డారో తెలుసుకోవడం కష్టమౌతుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— కొందరు ఇంక వేరే ఉద్యోగాలలోకూడా వుండిపోయారు. ఇలాంటివాళ్ళు ఎక్కడెక్కడికో పోయివుంటారు. వాళ్ళందరి అడ్రసులు కనుక్కోవడమంటే, చాలా యిబ్బందులుంటాయి. ఇబ్బందులు లేకపోతే పరవాలేదు. వీళ్ళందరికి ఈ చిన్నచిన్న మొత్తాలు పంపడమనేది కష్టం. These are small amounts, and naturally it must be treated to concern only with very small number of people.

Sri. T. NAGI REDDI:— చిన్నజీతాలు తీసుకునేవారికి, అవి చిన్నమొత్తాలు అయినప్పటికీకూడా, రెండు సంవత్సరాలయినప్పటికీ వారికి యివ్వలేదు. వారికి అవిత్వరలో అందేటట్లుగా చేస్తే, వారు సంతోషించరా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— వచ్చే చిక్కు ఈ చిన్నజీతాలవాళ్ళదే కాబట్టి అవిత్వరలో యివ్వమని ఆర్డర్లు ప్యాసుచేశాము.

[10th March 1954

Sri T. NAGI REDDI:— ఒక చిన్నకాగితము పెట్టుకుంటే అది త్వరగా యిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— అలాంటి అవకాశాలున్నాయి, వారు apply చేస్తే, వెంటనే యిస్తారు. లేకపోతే విధిగా వెంటనే యివ్వడానికి ప్రయత్నంచేస్తారు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:-అధికార్ల యొక్క countersignature వుంటే నేకాని, యివ్వటానికి వీలుండదను ఆ కారణము ఒకటి వుంది. అది లేకపోయినందువల్ల యివ్వడం ఆగిపోయిందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— Counter-signature ద్వారా ఈ మొత్తాలు disburse చేయడం మంచిదే.

Sri R. SIDDANNA GOWD:— Claim చేసే వుపాధ్యాయులయొక్క అజాగ్రత్తవల్ల ఈ మొత్తాలు యివ్వబడలేదా, లేక ఆఫీసులలోవున్న సిబ్బందియొక్క అవకతవకలవల్ల యింతకాలంగా యివ్వబడలేదా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— రెండూగా వచ్చింది.

Sri K. RAJAGOPALA RAO:— ఈ remuneration వ్యవహారం ఏళ్లావున్నా, ఉపాధ్యాయులను compel చేయవద్దని చాలా కాలంగా ఆందోళనచేస్తున్నారు. అటువంటప్పుడు దీనికిగాను ఆ సమయంలో ప్రత్యేకమైన staff ను వేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

The Hon Sri N. SANJEEVA REDDI:— ఎప్పుడో పది పండ్లకొకసారి వచ్చేదానికి, ప్రత్యేకంగా staff ను వేయడమంటే, అది ఖర్చేగాని మరేమివుండదు. అందువల్ల ఆ విధంగా వేయడం దుస్సాధ్యమైన సంగతి.

10th March 1954]

Cultivation of the Tank Bed Lands.

* 264 Q.—Sri K. KRISHNA RAO :— Will the hon. the Minister for Land Revenue be pleased to state.

(a) Further to the answer to the unstarred question No. 175, dated 24-7-1953, in the Madras Legislative Assembly, the reasons banning cultivation of the tank bed lands in fasli 1362, which had been under continuous occupation and cultivation from 1945 to 51; and

(b) if so, whether the Government will take steps to restore the position as it existed prior to 1951 ?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) It is not a fact that cultivation of the tank bed lands in Penubarthi village, Nellore district was banned only in Fasli 1362. The cultivation of these lands was prohibited even in 1921 and the encroachments were being treated as objectionable and penalized every year.

(b) Does not arise.

Sri K. KRISHNA RAO :— ఆర్యా, 144 వ సెక్షను విషయంలో "apprehension of peace" అనే దాన్ని ban చేశారు. ఇప్పుడు ఆ "apprehension of peace" అనేది ఏమీ లేదు. ఈవిషయంలో అంతా landlords rowdism against landless labourers వల్ల జరిగింది కాబట్టి, అది విచారించి ఆ ban ను lift చేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఆ సంగతి నాకు తెలియదు. విచారిస్తాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— ఈ tank beds cultivation వల్ల తగువులకు కారణము అవుతున్నది. tank beds అంటే abolished tank beds క్రింద cultivation జరుగుచున్నది. ఈ cultivation G. M. F. campaign క్రింద యీ beds లో

సాగుచేయుచున్నారు. కొన్ని ఎస్టేట్సులో కూడా tank beds పట్టాలకు యివ్వబడినవి. ఈ cultivation విషయములో తగువులు లేకుండా సక్రమమైన విధానాన్ని ప్రభుత్వం అమలుజరుపుతుందా?

The Hon. Sri K. KOTI REDDI :— పట్టాలకివ్వబడిన భూముల విషయములో encroachments ఎక్కడకూడా వుండవు. ప్రభుత్వం penalties కూడా వేయడములేదు. ప్రభుత్వమునకు ఏవైనా భూములు అవసరమైనయెడల వాటికి compensation యిచ్చి ఆ భూమిని తీసుకోవలసి వుంటుంది. తక్కిన విషయాలనుగురించి యిదివరకే నేను చెప్పాను. అయినప్పటికి యీ tank bed cultivation కొన్ని tank beds గవర్నమెంటుకు అవసరమని తోచినచోట్లలో కూడా నిలుపివేయకుండా చేయమంటే, దాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri S. VEMIAH :— పెనుబర్తి గ్రామములో సుమారు 200 ఎకరాలు భూమి, నీరు ఏమాత్రము లేక నాగుచేస్తున్నది. ఆ భూమిని ఇంజనీర్లుకూడా చూచివెళ్ళారు. ఆ భూమిని cultivation చెయ్యటానికి ప్రభుత్వం ఆర్డరుయిస్తారా?

The Hon. Sri K. KOTI REDDI :— ఆ భూమి విషయంలో cultivation కు ఆక్షేపణ లేకుండావుంటే, చేస్తేచేయవచ్చు. ఈ tank bed lands cultivation చేసే విషయములో 2, 3 కారణములు నేను యిదివరకే చెప్పాను. ఆక్షేపణలు వచ్చినయెడల అది cultivation చేయకూడదు. ఆక్షేపణలువస్తే, దాన్నిగురించి ఆలోచించి చేస్తాము.

Sri B. SANKARAYYA :— ఈ tank bed lands లో cultivation చేస్తే, కొన్నిటికి penalties వేస్తాము అని మంత్రిగారు చెప్పారు. అసలు ఈ cultivation విషయంలో position అంతా review చేస్తామని అంటున్నారు. కాబట్టి ప్రస్తుతానికి ఈ penalties వేయకుండా ఆపుదలచేస్తారా?

The Hon. Sri K. KOTI REDDI :— Penalties వేసే విషయంలో cultivation కు ఆక్షేపణకరంగావుండే భూములకో,

అయినా statutory penalties కాదు, penalties విధించవచ్చును. penalties జాస్తిగా చేయకపోతే, గొప్పవుతుంది. ఇంత వరకూ లంబాడా ప్రత్యేకంగా ఆక్రమణదారులు ఎవరు కూడా, కాని గవర్నమెంటు eviction notice ఇచ్చిన తర్వాత ఖాళీ చెయ్యవలసి వుంటుంది.

Sri D. LAKSHMAYYA :— గ్రామప్రజలందరు ఆక్రమణ చేస్తే, భూములను రాజకీయబాధితులు అని చేసి కట్టాలని యిచ్చారు. ఆ భూములు యిచ్చివేయడంలో ఆ గ్రామప్రజలందరికీ యివ్వడానికి వీలుంటుంది కాబట్టి, అది ప్రభుత్వం దగ్గర వున్నదా?

The Hon. Sri K. KOTI REDDI :— గ్రామస్థులందరికీ ఆక్రమణ లేదని తెలిసితే ఆ భూములు రాజకీయబాధితులకు ప్రభుత్వం యిచ్చివుంటుంది.

Legal Assistance to the Harijans in the State.

* 265 Q.—Sri S. VEMAYYA :— Will the Hon. the Minister for Finance and Law be pleased to state :

(a) the number of cases in which the Government have given legal assistance to the Harijans in the State against the caste Hindus ;

(b) whether the Government received the report of Judicial Reform Committee or not ; and

(c) whether the copies are available to the public ?

The Hon. Sri T. VISWANATHAM :—

(a) Legal assistance was given to the Harijans in Srikakulam District in one case under the Removal of Civil Disabilities Act and the case was finally compromised by the parties without consulting the Collector or the Police.

(b) No such Committee was constituted by the Government.

(c) The question does not arise.

(a) Removal of Civil Disabilities Act క్రింద శ్రీకాకుళం జిల్లాలో ఒక కేసులో గవర్నమెంటు హరిజనులకు సహాయముచేశారు. కాని ఆఖరులో చివరికి కలెక్టరుగారుగాని, పోలీసువారినిగాని సంప్రదించకుండానే, రాజీజరిగింది.

(b) Judicial Reform Committee యొక్క రిపోర్టు వున్నదా అని, అటువంటి కమిటీ ప్రభుత్వమువారు ఏర్పాటుచేయనేలేదు.

(c) జవాబుచెప్పడానికి ఏమీ లేదు

Sri S. VEMIAH :— రాష్ట్రం మొత్తముమీద ఒకే ఒక కేసు వచ్చింది. కాబట్టి ఈ విషయములో అనేకసార్లు Collectors కు ఈ legal assistance కొరకు apply చేసినప్పటికికూడా అటువంటి సహాయము లభించడములేదు. అటువంటప్పుడు deserving cases అయినా take up చేయమని క్రింది వుద్యోగస్థులకు instructions యిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM :— ఆ పనిచేయడం ఇదివరకే జరిగింది.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఆవుత్తరువులు పంపిన తరువాత legal assistance యిచ్చినట్లుగా ఎన్ని కేసులలో రిపోర్టువచ్చింది? composite State లో వున్నప్పటినుంచి కూడా, ఈ ఒక్క కేసేనా?

The Hon. Sri T. VISWANATHAM :— లేదు, లేదు. కలెక్టరుకు apply చేస్తే, ఆయన సహాయము యిస్తాడు. వచ్చినవో లేదో తెలియదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Legal assistance యివ్వమని conditions తో వుత్తరువులు వున్నవా?

The Hon. Sri T. VISWANATHAM :— ఉత్తరువులలో అటువంటి conditions ఏమీలేవు. అయితే అది సరియైన కేసుగా

March 10th 1954]

వుండాలి. Deserving case గా వుంటే తప్పకుండా legal assistance యిస్తాడు.

Sri S. NARAYANAPPA:— ఈ legal assistance ప్రభుత్వం ఒక్క హరిజనులకే యిస్తారా? లేక యితరులెవరికైనా కూడా యిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:— ఇప్పటికినుంచుకు కేవలం హరిజనులకుమాత్రమే యివ్వడమవుతున్నది.

Sri G. SIVASANKARA REDDI:— ఇలాంటి legal assistance లభ్యమవుతుందనే సంగతి జిల్లాలలో హరిజనులకు తెలియకుండా వున్నది కాని ఈ సంగతి విరివిగా ప్రచారం చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri T. VISWANATHAM:— Director of Publicityని అడుగుతున్నాము. పత్రికలలో వేస్తాము. శాసన సభ్యులు ముఖ్యంగా వారివారి నియోజకవర్గాలలో చెబితే చాలా బాగుంటుంది.

Sri T. NAGI REDDI:— శాసన సభ్యులు వారి నియోజక వర్గాలలో తప్పకుండా చెబుతారు. కేసులు మాత్రము ఎక్కువగా వెవస్తవి. పంపిస్తాముకూడా. కాని నయాతీరంగా ఒకటికాకుండా, ఒకటి పక్కన రెండు సున్నలుగూడ పెట్టటానికి ప్రభుత్వం సహాయము చేస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM:— సరిగాను, నమ్మకంగాను ప్రచారంచేస్తే, గవర్నమెంటు కేసులలో ప్రభుత్వం తప్పకుండా సహాయము చేస్తారు.

Sri P. VENKATASUBBAYYA:— Legal assistance యివ్వాలనే G. O. ను ఎటువంటి కేసులలో అమలుపరుస్తారండి ?

The Hon. Sri T. VISWANATHAM:— హరిజనులు ఎక్కడైతే పేదవాళ్ళైవుండి లాయర్లను పెట్టుకోవటానికి అవసరమై

[10th March 1954

వుంటుందో, అటువంటివారి విషయములో ఉన్నచోట్లగూడా కలెక్టర్లు ఆలోచించి సహాయము చేస్తారు.

Sri PILLALAMARRI VENKATESWARLU:— హరిజనులకోసం అంటే, హరిజనులలో ధనికులు, పేదవాళ్ళు అనే విచక్షణలేకుండా హరిజనుల కేసులన్నిటిలో సహాయముచేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు పంపిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:— లాయర్లను పెట్టుకోగలిగిన హరిజనులకుగూడా మాకు తోచిన లాయర్లను పెట్టుకుంటారో, లేదో, దానికి సమాధానం నేను చెప్పలేను. లాయర్లను పెట్టుకోలేనివారికి సహాయం కావాలంటే యిస్తారు.

Sri PILLALAMARRI VENKATESWARLU:— యిటువంటప్పుడు ఈ Legal assistance పేద హరిజనులకు అనే వారికేనా?

The Hon. Sri T. VISWANATHAM:— ఆ విషయం గురించి నేను యిదివరకే ఎన్నోసార్లుచెప్పాను. వేరేప్రశ్న వేయండి.

Sri K. RAJAGOPALA RAO:— కృష్ణా జిల్లాలో గుడివాడ తాలూకాలో ఒక గ్రామంలో హరిజనులు అక్రమంగా భూములు ఆక్రమించారని హరిజనులమీద అన్యాయముగా కేసుపెట్టింది. హైకోర్టువారు ఆ భూములు హరిజనులకు యివ్వమని తీర్పుయిచ్చారు. ఆ భూములను యివ్వమని ప్రభుత్వానికి పిటిషను పెట్టుకున్నారు. ఆ భూములను ప్రభుత్వం త్వరలో యిప్పిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:— హైకోర్టులో తీర్పు చెప్పినదానికి, యిక ఆలస్యము చేయటానికి యేమున్నదని.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— అయ్యా, ఈ legal assistance కావాలని అడిగినప్పుడు, అక్కడ వున్న అధికారులు Caste Hindus అయినందువల్ల, వారి విషయంలో గూడ శ్రద్ధాలోపం వుండడమువల్ల, ఆ cases గురించి చాలామటుకు applications అధికారంవున్నను వస్తున్నాయి. అధికారులు Caste Hindus కాబట్టి, హరిజనులను ఏడిపిస్తున్నారు. ఈ సంగతి తెలుసునా?

March 10th 1954]

ఇంతకు ఆ G. O. వారికి వుద్దేశింపబడినది కదా, వారి విషయంలో ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri T. VIWSANATHAM:— గౌరవ సభ్యులు చెప్పినట్లు సరిగా యిక్కడకు applications ఆ cases గురించి యేమీరాలేదు. కాని, గౌరవసభ్యుడు ఆవిధంగా చెప్పినట్లయితే, ప్రయోజనం యేమీవుండదని నేను అనుకొంటున్నాను.

Sri SAKA VENKATA RAO :— ఈ legal assistance సరియైన cases లో మాత్రమే యిస్తారని మంత్రిగారు సెలవిచ్చారు. అవి సరియైనవి అవునో, కాదో అని మొట్టమొదట, judgment ఇవ్వకుండగనే, యెట్లా తెలుస్తుందో చెప్పగలరా ?

The Hon. Sri T. VISWANATHAM :— మొట్టమొదట, judgment యివ్వకముందే అది *prima facie case* అని తెలుసుకోలేకపోతే యెట్లా చెప్పండి.

Sri P. PUNDARIKAKSHACHARYULU :—మెంబర్లు ప్రచారంచేసి, యే కేసులలో legal assistance యివ్వటకు వీలగునో వాటిని ప్రభుత్వ notice కు తీసుకురావలెనని మంత్రిగారు అన్నారు. దానిలో ప్రభుత్వపక్ష మెంబర్లు విన్నీ, ప్రభుత్వ వ్యతిరేకపక్ష మెంబర్లు అనిన్నీ విచక్షణ చూపకూడదని ప్రభుత్వమునకు వుద్దేశ్యముకలదా ?

The Hon. Sri T. VISWANATHAM :— ఆ చార్లుగారు పై జవాబులను సరిగావిననందువల్ల, వారి మనస్సులో వున్నదానికి ప్రశ్న వేశారు. నేను ఆవిధంగా చెప్పలేదు.

Sri R. SIDDANNA GOWD :— అయ్యా, ఇటీవల అనంతపురం జిల్లాలో హరిజనులమధ్య తదితర హిందువులమధ్య బంజరుభూముల విషయంలో అనేక తగాదాలు కోర్టులోవున్నవి. వాటిలో యెన్ని కేసులకు legal assistance యిచ్చినారో మంత్రిగారు తెలిపెదరా ?

The Hon. Sri T. VISWANATHAM :— అది యీ విధంగా అడగడంకాదండి. అనంతపురంలో యీవిధంగా ఫలానా ఫలాన వారికి మధ్య జరిగింది. దీనివిషయంలో Collector కు application

పెట్టుకొన్నారు. అవిచెప్పి అమలుచేస్తే, దానికి చేయవలసిన కార్యక్రమము వస్తాయి.

Provision of Houses to Harijans in Srikakulam District.

* 266 Q.—Sri P. GUNNAYYA :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state :

(a) in how many villages the homeless Harijans have been provided with houses in Srikakulam district; and

(b) how many are still to be provided?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) and (b) :- Acquisition in 31 villages and assignment proposals in 3 villages have been initiated. 24 of the acquisition proposals are in various stages of acquisition like the submission of 4 (1) or 6 notifications or sanction of award etc. In one case of the village of Konada of Parvatipur taluk house sites have been granted. The remaining 6 cases are under preliminary investigation stage. Of the three assigment cases, the sites have to be laid out into plots and assigned in two cases and the classification of the land into village site has to be made before assignment in the third case.

అధ్యక్షా, ఇండ్లులేనివారికి యిల్లుకట్టించలేదు కాని, కొంతవరకు వారికి యిండ్లస్థలాలను చూపిస్తున్నాము శ్రీకాకుళం జిల్లాలో 31 గ్రామాలలో land acquisition proceedings జరుగుతున్నవి. మూడు గ్రామములలో ప్రభుత్వమునకు చెందిన భూములను వారికి యివ్వడంలో యేర్పాట్లు (assignment proposals) జరుగుతున్నది. 24 ప్రపోజల్సు ఆ గ్రామాలలో 4 (1) notification క్రింద, 6 notification క్రింద acquisition చర్యలు జరుగుతున్నవి. మిగిలిన 6 కేసులలోను preliminary investigation జరుగుతున్నవి. ఈ 3 assignment కేసులలోను, ఇండ్లస్థలములను plots గా విభజించి, రెండు case లలో ఆ land sites assign చేయవలసివున్నది. మూడవది assignment ముందు యివ్వవలసివున్నది. ఇవన్ని త్వరగా యివ్వబడుతవి.

Sri G. BAPANAYYA:—ఇప్పుడు, ఈ pending లో వున్న కేసులు, యెన్ని సంవత్సరములనుండి pending లో వున్నవి?

The Hon. Sri D. SANJIVAYYA: ఇక్కడ దానికి సంబంధించి information లేదు. చాలా గ్రామములకు సంబంధించినవి pending లో వున్నవి. ఒక్కొక్క గ్రామమునకు సంబంధించినటువంటి information యిప్పుడు నేను చెప్పలేను.

Sri PILLALAMARRI VENKATESWARLU అధ్యక్షా ఈ మంత్రిగారు వారికి సంబంధించిన ప్రశ్నలకు యెప్పుడు జవాబు చెప్పినా information లేదని చెప్పుతున్నారు. ఈ Assembly ప్రారంభమైనప్పటినుండీ, ఒకందుకైన సమాధానము చెప్పలేదు. ఈ రకమైన సమాధానాలు చెప్పవద్దని పూర్తి information వచ్చిన తరువాతనే, questions, ను table of the House పై పెట్టడం మంచిది అని చెప్పాము. పూర్తి information లేనప్పుడు, question table మీద పెట్టడం అనవసరము. ఏ department వారైతే information పంపడంలేదో, ఆ department staff పై తగు చర్య తీసుకోవలెను. Department వారు supplementary questions యేవేవి వస్తాయో, వారు ముందుగానే తెలుసుకోవచ్చు. ఆ విధంగా తెలుసుకొని వారు వాటికి సమాధానములు యివ్వాలిగాని, ఈ విధంగా inform-tion లేదని సమాధానము చెప్పడము సరికాదు.

The Hon. Sri D. SANJIVAYYA:— వారు దానిమీద యింతకుముందు యిదివరకు ప్రశ్నల సందర్భాలో అధ్యక్షులవారి దృష్టికి తీసుకువచ్చినపుడు, నేను దానికి జవాబుచెప్పాను. ఈ answer కు సంబంధించి, ఒక మాసంక్రితము సమాచారాన్ని సేకరించాము. వారి ఒక్కొక్క ప్రశ్నకు జవాబు వచ్చినప్పుడు, దానిని ఆలోచించి దానిపై యేయే supplementary questions కు information యివ్వడానికి వీలవుతుందో ఆ information తెప్పించడానికి ప్రయత్నిస్తాము. అవి వచ్చిన తరువాత, information తప్పకుండా యిస్తాము.

Sri G. C. KONDAYYA:— మంత్రిగారు సమాధానము చెప్పుతూ, యెన్ని కేసులు pending లో వున్నాయో తెలియదన్నారు.

అటువంటిది నాకు తెలుసు. నాయొక్క నియోజక వర్గమునకు సంబంధించినంతవరకు, కేసులు మూడు సంవత్సరములనుండి pending లో వున్నవి. అసలు హరిజనులకు house sites యిచ్చే విధానము (చట్టము) లోనే defects వున్నాయని అనుకొంటున్నాను. కనుక cases speed up చేయడానికి, ఈ పద్ధతిని మారుస్తారా? లేక ఈ పద్ధతినే అనుసరిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:— వారు చెప్పినది వాస్తవమే. రెండో మూడో, నాల్గో, లేక పది సంవత్సరములనుండో pending లో వున్న cases వున్నాయి. కాని, ఈ land acquisition proceedings చాలా చిక్కులు వున్నాయి. అందుచేత, అసలు ఈ Land Acquisition Act ను amend చేస్తేనేగాని ఆ కేసులన్నింటికీ, land acquisition proceedings apply చేసి దాని ప్రకారము త్వరగా land acquire చేయడం వీలుకాదు. కాబట్టి అందులో వుండే defective clauses ను రద్దుచేసినట్లయితే ఆలస్యం యేమీ వుండదు. అందుచేత, దానికి ఒక Amendment Bill తెసు వచ్చినపుడు, వారు (opposition party) దానిలో యే clause నూ oppose చేయకుండా ఆమోదించినట్లయితే, అప్పుడు త్వరగా dispose of చేయుటకు చాలా వీలుగా వుంటుంది. ప్పుడు తప్పకుండా ఆలస్యం లేకుండా చేస్తాము.

Sri T. NAGI REDDI:— ఈ answer మంత్రిగారు table మీద పెట్టడంలో చాల క్లుప్తమైన జవాబు పెట్టారు. ఒక వూరికి, ఒక గ్రామానికి land acquisition జరిగి, house sites యివ్వడమైనదని చెప్పారు మిగతా మూడు గ్రామాలలో land acquisition proposals అలాగునే వున్నాయని చెప్పారు. ఈ land acquisition విషయంలో వారికి నేక కష్టాలున్నాయని చెప్పారు. పెద్దపెద్ద పట్నములలో land acquire చేసినప్పుడు, దానికి యేదైనా objection వున్నా, అటువంటిది త్వరలో పూర్తిఅవుతున్నది. ఒక విషయము వుదహరణకు చెప్తున్నాను, మన కర్నూలులో వుండే Queen's Garden ఒక వుదహరణవుండగా, మామూలుగా చిన్నచిన్న పల్లెలలోను, గ్రామాలలోనువుండే house sites ను acquire చేసేదానికి కొన్ని సంవత్సర

ములు పడుతున్నది. ఈ ఆలస్యం ఎందువలన జరుగుతున్నదో తెలియ జేస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:—కర్నూలులో ఇచ్చిన స్థలం విషయంలో హరిజనులకు యిచ్చినట్లుగా, ఉచితముగా ఇవ్వ బడలేదు. దానికి వారిదగ్గరనుండి market value వసూలు చేశాము. వారందరూ కలసి Co-operative House Building Society ఒకటి form చేసుకొన్నారు. ఈ విషయములో ప్రభుత్వమే హరిజను లకు యిచ్చే house sites యొక్క ఖర్చులను భరించుకోవలసి వుంటుంది. ప్రభుత్వము private వ్యక్తుల విషయములో యేవిధమైన ఖర్చులను భరించదు. ఆ private వ్యక్తులే ఆ ఖర్చులను భరించుకో వలసి వుంటుంది. అందుచేత, హరిజనులకుయిచ్చే house site విషయంలో యీరకమైన బాధలు, యిబ్బందులు వున్నవి.

Sri C. PULLA REDDI :—కర్నూలులో Queen's Park లో వుండే భూములు వుచితంగా యివ్వలేకున్నారు. Market value కట్టియిచ్చామన్నారు. అయితే రాష్ట్రములోని హరిజనులకు కూడా ఆవిధంగా Co-operative House Building Society Market value కట్టి, త్వరలో వారి ఇండ్లస్థలములను యిచ్చే యేర్పాట్లు చేస్తారా? వారికికూడ అప్పులు యిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA :—శ్రీపుల్లారెడ్డిగారు రాష్ట్రంలోని హరిజనుల నందరిని ఒకటిగా చేర్చి, వారికి ప్రత్యేక సంఘాలు యేర్పాటుచేసి, ఈగృహ నిర్మాణ సంఘాలను నియమించినట్లయితే, దానికి తగినట్లుగా, కోరినట్లయితే, వారికి లక్షలాదిగా సహాయం చేయడానికి మేము సిద్ధంగా వున్నాము అని చెప్తున్నాను.

Sri T. NAGI REDDI :— హౌస్ బిల్డింగ్ సొసైటీలకు డబ్బిచ్చి పట్టణాలలో కట్టించే కంటె, పల్లెటూళ్ళలో పెట్టి హరిజనులకు ఎందుకు కట్టించ కూడదు?

The Hon. C. SANJIVAYYA :—ఈ నాడు హరిజనులకు ఇళ్లు కట్టించాలని, స్థలాలు ఇవ్వాలని కూడామీరు చెప్పారు. వీటన్నిటికీ కూడా డబ్బుచూపిస్తే మీరు చెప్పిన ప్రకారం చేస్తాం.

Sri T. NAGI REDDI :—పట్టణాలలో షాహుకార్లకు ఖర్చు పెట్టే డబ్బు పల్లెల్లో ఉన్న హారిజనులకు ఇవ్వడానికి డైవర్టు చేస్తారా ?

The Hon. Sri C. SANJIVAYYA:—అయ్యా, మద్రాసు ప్రభుత్వంలో ఉన్నప్పుడు, 1952-53 సంవత్సరములో ఈ rural housing societies క్రింద 20 లక్షల రూపాయలు ప్రత్యేకించారు. ఒక్కపైనా కూడా ఖర్చుకాలేదు. ఆవిధంగా ఏర్పాటు చేసినా కూడా, ప్రత్యేకంగా సహకార శాఖకు సంబంధించిన ఉద్యోగులు పోయి ప్రచారం చేసినాకూడా ఎవరూ ఈ లాభం పొందలేక పోయినారు. అందుపల్ల ఇంతకుముందే విశ్వనాథంగారు చెప్పినట్లు ఈ శాసనసభ్యులందరు తమ నియోజక వర్గాలకుపోయి ప్రచారం చేసి applications పెట్టించినట్లో దాన్ని గురించి ప్రయత్నం చేస్తాము.

Sri P. GUNNAYYA :—అధ్యక్షా ! మంత్రిగారు శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి 32 గ్రామాల్లో హరిజనులకు ఇళ్ళస్థలాలు రెవెన్యూ ఆఫీసర్లు ఎక్వైర్ చేస్తున్నారని చెప్పారు. 3 గ్రామాల్లో ఇళ్ళ స్థలాలు ఈ సంవత్సరంలో ఇవ్వబోతున్నారని అంటున్నారు. కొమరాడ అనే గ్రామంలో స్థలం ఇచ్చినమాట నిజమేగాని, ఆస్థలం ఆగ్రామంలో ఉన్న ధనవంతులు ఒకరు ఇచ్చారు. అది గవర్నమెంటు పేరుపెట్టుకోడం ఏమిన్యాయం స్వామీ ? (గొల్లున నవ్వులు)

The Hon. Sri D. SANJIVAYYA :—ఇందులోఉన్న సమాచారాన్ని బట్టి చూస్తే ఇది గవర్నమెంట్ ఇచ్చినట్లు తోస్తోంది. చాలా చోట్ల హారిజనులకు స్థలాలు ఇచ్చినప్పుడు ప్రభుత్వ స్థలాలను ఎక్వైర్ చేసి ఇవ్వడంగాని, వాటి భూములను యివ్వడంగాని జరుగుతోంటుంది. ఇప్పుడు ఈ 31 గ్రామాల్లోను individuals దగ్గరనుంచి, ప్రయివేటు ఓనర్సు దగ్గరనుంచి ఎక్వైర్ చేసి ఇస్తున్నాం. ఈ 3 గ్రామాల్లో మాత్రం ప్రభుత్వానికి చెందిన స్థలాలను ఎసైన్ చేస్తున్నాం. కాని అవి ప్రత్యేకమైన వ్యక్తికి చెందింది అయితే దానికి compensation ఇవ్వవలసి ఉంటుంది ఇప్పుడు, దీని విషయంలో compensation తీసుకున్నారో లేదో తెలియదు. నాదగ్గరవున్న కాగితాలుచూస్తే వారిదగ్గరకూడా acquire చేసినట్లు తోస్తుంది.

March 10th 1954]

* 267 Q.—Sri K. GOVINDA RAO:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(*a*) whether the Government propose to suspend the modified Elementary Education Scheme now in force; and

(*b*) if so, when?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—

(*a*) *and* (*b*):—The whole question of Elementary Education is under examination (will be examined) by a Committee which will report by 31st March 1954 and the scheme to be recommended by the new committee will, it is hoped, be brought into effect in June 1954.

Sri K. GOVINDA RAO:-ఇప్పుడు ప్రభుత్వం ఏర్పరచిన ఈ committee chairman రాజీనామా చేసినట్లు పత్రికల్లో పడ్డది. కొత్తగా chairman ని ఎవరినైనా వేశారా? వేస్తే ఎవర్ని వేశారు? దీని ఆఫీసు ఎక్కడ? దీనికి సంబంధించిన వివరాలు చెప్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—దీనిలో చాలా ప్రశ్నలు ఉన్నాయి. మొదటి ప్రశ్నకు జవాబుచెపితే తక్కిన అర్థం అంతా అందులోనే ఉంటుంది ఆయన రాజీనామా ఇచ్చారు. తరువాత ఇంకొకరిని chairman గా అడిగాము. ఆయన కన్‌సెంట్ ఇంకా చేరలేదు ఇప్పుడు ఈ విషయం ఇంకా అన్వేషణలో ఉంది.

Sri. B. KRISHNAMURTHI RAO:—అధ్యక్షా, ఈ ప్రాథమిక విద్యావిధానం పరిశీలించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించడం, ఆ కమిటీ సభ్యులను అందరినీకూడా ఖనీసం మార్చి నెలాఖరుకు ఒక రిపోర్టు ఇమ్మని అడగడం జరిగింది. జూన్ జూలై educational academic year ప్రారంభమవుతుంది. ఇప్పుడున్న ఈవిధానాన్ని ఇలాగే ఉంచి, ఆ తరువాత కొత్త సంవత్సరం ప్రారంభంలో ఈ కమిటీ ఇచ్చే విధానాన్ని అమలు జరుపుతారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— అది ఆలోచిస్తాం.

Sri M. VEERABHADRAM:— ఆ కమిటీ అధ్యక్షులు రాజీనామా ఇచ్చారని చెప్పారు. ఇంకొకరికోసం అన్వేషణలో వున్నాం అని చెప్పుతున్నారు. ఇలాంటి పరిస్థితి ఏర్పడ్డానికి శ్రీరామమూర్తి కమిటీవారు ఇచ్చిన సిఫార్సులకు దక్కిన మర్యాదే మాకూ దక్కుతుందని వారు రావడం మానివేశారా? లేక మరో కారణం ఏదైనా ఉందా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఒక ప్రశ్నలోంచి ఇంకో ప్రశ్న లోకి వెడుతున్నారు. శ్రీరామమూర్తి కమిటీనివేసిననాడు గౌరవనీయ సభ్యులు కొందరు శంకించారు. అయినా ఆ కమిటీని వేశాం. ఆ కమిటీవారు రిపోర్టు ఇచ్చారు. అది పరిశీలనలో ఉంది. దానికి దీనికి సంబంధమేమిటో తెలియదు. ఆ కమిటీలో మొత్తం 12 మంది సభ్యులను వేశాం దానికి అధ్యక్షులుగా ఉండడానికి ఓపికతో కూర్చొని పనిచేయ కలిగినవారు కావాలి. ఇప్పుడు ఇంకొకరికి వ్రాశాం. వారి కన్‌సెంట్ లేకుండావారి పేరు చెప్పలేము. వారి కన్‌సెంటు తీసుకున్న తరువాత కమిటీ కూర్చొని రిపోర్టు తయారుచేస్తుంది.

Tax Resources in Nellore Municipality.

* 268Q:—Sri K. KRISHNA RAO :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:—

(a) how, as per the reports of the working of Municipalities in Madras State for 1950-51 and 1951-52 in G. O. 1286 dated 30-6-1952 and G. O. No. 1741 dated 18-8-1953 there has been a sharp fall of percentage of current collection to current demand of tax resources in the case of Nellore Municipality from 86·7 in 1950-51 to 27.4 in 1951-52 while in the same Municipality the corresponding figures for non tax demand and collections were 91·4 and 88·5 respectively; and while the State average of the percentages of current collection to current demand of tax resources was 89·0 in 1950-51 and 86·9 in 1951-52; and

10th March 1954]

(b) the explanation of the Executive Authority of Nellore Municipality for such sharp fall in collections of tax resources?

The Hon. Sri P. THIMMA REDDI:— (a) and (b):- The general revision of taxes in the Municipality came into effect on 1-4-1951. 8000 revision petitions from aggrieved property owners were filed. The collection staff were busy in connection with the disposal of those papers. There was consequently a fall in collections.

నెల్లూరు మునిసి పాలిటీలో 1-4-51 నుంచి కొత్తగా వేసినపన్నులు అమల్లోకి వచ్చాయి. దానిమీద 8 వేల రివిజన్ పిటిషన్లు వచ్చాయి. మునిసిపాలిటీవారు పన్నులు వసూలు చేయడానికి కొంచెం కాలం పడుతుంది. tax evation అనేది ప్రతి మునిసిపాలిటీలోను ఉన్నదే.

Sri K. KRISHNA RAO:—ఈ విధంగా రెండు సంవత్సరాలు ఖచ్చితంగా నిలుపుదలచేసి డిమాండ్ నోటీసుకూడా rate payers కు ఇవ్వకుండా staff అంతాకూడా idle గా ఉండేటట్లుచేసిన instances ఎక్కడైనా ఉన్నట్లు మంత్రిగారు చెప్తారా?

The Hon. Sri P. THIMMA REDDI:Bill collectors కు పనిలేకుండా చేయవలసిన పనిలేదు. అది ఆంధ్రదేశంలో పేరుపడిన మునిసిపాలిటీ కొత్తగాపన్నులు వేసినప్పుడు 8 వేల రివిజన్ పిటిషన్లు వచ్చిఉన్నాయి. 1952-53 లో ఎక్కువగా వసూలుచేశారు. కొద్దిగా ఉన్న ఎరియర్స్ ఈ సంవత్సరం వసూలు చేయబోతున్నారు.

Sri K. KRISHNA RAO:—నేనుకూడా అక్కడ రేట్ పేయరును. three half years నుంచి ఇవి వసూలుచేయకుండా నిలిపివుంచారనే విషయం, ప్రభుత్వంకు తెలుసా?

The Hon. Sri P. THIMMA REDDI:—మూడు అర్థ సంవత్సరాలు ఇవ్వలేదంటే M. L. A. లు కాబట్టి వారంతట వారే కడతారనుకొని ఉంటారు. కొద్దిగా ఉన్నవాటిని వసూలుచేస్తారు.

Machkund Hydro Electric Project.

* 269 Q.—Sri K. GOVINDA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) when the 1st stage of the Machkund Hydro Electric Project is to be completed ;

(b) when the first unit is likely to come into operation ; and

(c) the areas that will be first supplied with electricity when the first unit comes into operation ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) By the end of the year, 1955.

(b) By June, 1955.

(c) The Machkund Hydro Electric first unit and the Vijayawada and the Visakhapatnam Thermal stations which will have to work as a grid for some time, will supply power from Srikakulam to Ongole.

Sri K. GOVINDA RAO :—ఈపనికి కొంతకాలం క్రితం యిచ్చిన టైము పెడ్యూల్సుకు ఇప్పుడిచ్చిన టైముషెడ్యూల్సుకు చాలా వ్యత్యాసం కనపడుతోంది. ప్రాజెక్టుపని ఆలస్యం కావడానికి retard అయిన కారణం ఏమిటో మంత్రిగారు చెప్పగలరా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—పని ఎక్కువగా retard కాలేదు. మొదట్లో ఒక polish కంపెనీకి కంట్రాక్టు యివ్వడము, వారు సరుకులు సప్లయి చెయ్యలేకపోవడం జరిగినందువల్ల కొంత ఆలశ్యం అయినమాట వాస్తవమే. కాని షెడ్యూలు టైముకన్న విపరీతంగా ఆలశ్యం కాలేదు.

Sri M. HANUMANTHA RAO:— Electricity ని శ్రీకాకుళం జిల్లానుంచి వొంగోలు వరకు సప్లయి చేస్తామన్నారు. ఇది మెయిన్ లైను మీదనేగాక ప్రక్కనున్న చిన్నచిన్న తాలూకా head quarters గావున్న రేపల్లెలాంటి పట్టణాలకి కూడా సప్లయి చెయ్యడానికి అవకాశాలుంటాయా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:— వ్యారికే మెయిన్ లైను పోతే లాభంలేదు. తాలూకా సెంటర్లయిన రేపల్లె, నందిగామా వగైరా తాలూకా సెంటర్లన్నింటికి ఇస్తేనేగాని ఉపయోగం లేదు. ఇవన్నీ స్కీములో include అయివున్నాయి. ఒకే వేళ lines ను పెంపుచెయ్యడం కష్టముగావచ్చు. అదేమైనా ఒక కోటి రెండు కోట్లు ఖర్చు మనకు పడ్డప్పుడు వీటిని మా తాలూకా సెంటర్లన్నింటికి తీసుకు పోవడం మా ఉద్దేశ్యం.

Sri K. GOVINDA RAO:—మాచ్‌ఖండ్‌లో Diversion Dam ఎత్తు మొదటి plan ప్రకారం కట్టకుండా 30 అడుగులు తక్కువగా కట్టడం మూలంగా silt up అయి Diversion Dam కు ప్రమాదం యేర్పడుతోంది. దానిని మళ్ళీ ఎత్తుచెయ్య డానికి ఏర్పాట్లు చేయిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— అది నాకు తెలియదు. అయినా నేను మాచ్‌ఖండుకు వెళ్ళలేదు. కొద్ది రోజుల్లో పోవాలనుకుంటున్నాను. వెళ్ళినప్పుడు ఛీఫ్ ఇంజినీర్ గారిని కూడా తీసుకువెళ్ళి అన్నీ personal గా చూచి చేయవలసిన వన్నీ వీలైనంత వరకు చేయించాలని ఆశిస్తున్నాను.

Sri K. MALAKONDAYYA:—దీనికి పెదూర్యాల్పు లైను ఎంతండి?

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఈ ప్రశ్న నాకర్థం కాలేదు. By the end of December 1954 or June 1955, it will be completed

Sri R. SIDDANNA GOWD:—అయ్యా, ఎన్ని కిలోవాట్ల పవర్‌ను ఈ ప్రాజెక్టు జనరేట్ చేస్తుందండి? దీనిని పల్లెలకుకూడా తీసుకు పోయి వ్యవసాయాభివృద్ధికి సహాయం చేస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— పల్లెలకు తీసుకు పోయినప్పుడు పవర్ గదులలోనే పెట్టుకుంటారని అనుకోను. వ్యవసాయానికికూడా ఉపయోగ పడుతుంది. ఈ ప్రాజెక్టులలో తయారయ్యేది ప్రస్తుతం 51 వేల కిలోవాట్లు. Develop అయితే ఒక లక్షకిలో వాట్ల విద్యుచ్ఛక్తి వుంటుంది.

Sri K. GOVINDA RAO :—విద్యుచ్ఛక్తి లైను వెయ్యడంలో సుగడ 20 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రాజమండ్రినుంచి గుణదలవరకు వేసి, తిరిగి అదితప్పుగా వేశామని, ఎత్తు తక్కువ యుందని ఇంకొక 2 లక్షల ఖర్చుపెట్టి అదిపీకించి పారవేశారు. ఇదిముందుగా ఆలోచించుకోకుండా చేసినందువల్ల అయిన దుర్వ్యయముకదా. ప్రభుత్వం తగిన దర్యాప్తు చేసి చర్య తీసుకుంటారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:— వేరే ప్రశ్న వేయండి. తప్పకుండా చెప్తాను. ఈ సంగతి మీరు చెప్పే వరకు నాకు తెలియదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ప్రయారిటీలిస్టు తయారుచేసినప్పుడు 1942-43 సంవత్సరాలలో తయారు చేసిన Postwar schemes లోని ప్రయారిటీని దృష్టిలో పెట్టుకుని చేస్తున్నారా లేక మంత్రిగారికి కావలసిన వారిని దృష్టిలో పెట్టుకుని మళ్ళా priorities తయారుచేస్తున్నారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఇప్పటికి తయారుచేసిన స్కీములున్నాయి. Voluntary loan system పెట్టి నిలుపుదలచేసిన స్కీములన్నీ తిరిగి తీసుకుని పూర్తిచెయ్యమని చెప్పాము. ఇందులో వెంకటేశ్వర్లుగారని, మరొకరనే విచక్షణలేకుండా శాంక్షన్ అయివున్న స్కీములన్నీ తీసుకుని పూర్తిచెయ్యమని ఉత్తర్వులు యిచ్చాము.

Sri C. SUBBARAYUDU :— క్రొత్తస్కీములు తీసుకునే ముందు కొన్ని థర్మల్ స్టేషన్లు పెట్టారు. అవి పెద్ద నష్టంతో పనిచేస్తున్నాయి. ఆ నష్టాన్ని పూడ్చడానికి, scarcity areas ను దృష్టిలోపెట్టుకొని ప్రయారిటీ వాటికిచ్చి పనిచేయిస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఆలోచిస్తాము.

Headquarters Hospital in Nellore.

* 270 Q.—Sri S. VEMIAH :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

10th March 1954]

(*a*) the number of beds increased in Nellore Headquarters Hospital during 1950-51, 1951-52 and 1952-53; and

(*b*) the expenditure in 1951-52 on (1) staff; (2) on Medicine?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) The number of beds increased is given below:

Year	Number of beds increased
1950-51	Nil
1951-52	32
1952-53	10

(b) The expenditure incurred in 1951-52 on the maintenance of the staff and the purchase of medicine is Rs. 67,704 and Rs. 57,625 respectively.

Sri S. VEMIAH :— అయ్యా, ఈ హాస్పిటలులో మంచాలు చాలక, అర్జెంటు కేసులలో నేలమీద పడుకుంటున్నారు. కాబట్టి మంచాలను ఇంకా ఎక్కువ చెయ్యడానికి ప్రభుత్వం చర్యతీసుకుంటుందా?

The Hon. D. SANJIVAYYA :— ఇటువంటి యిబ్బందులు ప్రతి హాస్పిటల్‌లోనూ వున్నాయి ఈ హాస్పిటల్‌లో యీయేడు 12 beds అదనంగా పెడుతున్నారు.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— District Headquarters hospitals అన్నవి ప్రతి జిల్లాకూ వున్నాయాండి? ఒకవేళ ఎక్కడైనా లేకపోతే ముందైనా పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA :— శ్రీకాకుళం జిల్లాకు తప్ప రాష్ట్రంలో అన్నిచోట్ల వున్నాయి, అక్కడకూడా పెట్టిస్తాము.

Sri T. NAGI REDDI :— శ్రీకాకుళం జిల్లాలో Headquarters hospital లేదని చెప్పారు. ఇక్కడ దీనిని కట్టడానికి ఏమైనా ఆలోచనలు ఇదివరకు జరిగాయా?

[10th March 1954

The Hon. Sri D. SANJIVAYYA :— ఈమధ్యనే నేను port folio చేసుకున్నాను. కాబట్టి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వారు ఏమి చేయదలచిందీ నాకు తెలియదు. జిల్లాకొక Headquarters hospital వుండాలన్నది ప్రభుత్వవిధానం కాబట్టి, దీనినిగురించి త్వరలోనే ఆలోచిస్తాము.

Sri B. SANKARAYYA :— అధ్యక్షా, మామూలు చిన్న చిన్న కేసులు హాస్పిటల్సులో admit చేసుకుంటూ serious cases వచ్చినప్పుడు ఒక్కొక్కసారి admit చేసుకోడానికి నిరాకరిస్తున్నారు. ఇలాంటివి యికముందైనా జరగకుండా చూస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— కేసు ఏది తీవ్రమైనదో, ఏది సామాన్యమైనదో డాక్టర్లకే తెలియాలి. ఏది సీరియస్ కేసో చూచి admit చేసుకుంటూ వుంటారు.

Sri M. VEERABHADRAM :— కట్టబోయే వార్డుతో కలిపి మొత్తం హాస్పిటల్‌లో వున్న beds సంఖ్య ఎంతండి ?

The Hon. Sri D. SANJIVAYYA :— కట్టబోయే వార్డుతో కలిపి మొత్తం beds సంఖ్య 142.

Elementary School Teachers in Anantapur District.

*271 Q—Sri T. LAKSHMINARAYANA REDDI :— Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) the reasons for not giving salaries to the Elementary School Teachers in Anantapur District;

(b) whether there were any representations to the Government by the Secretary of Teachers' Federation that salaries were not paid regularly; and

(c) if so, the action taken thereon ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—

(a), (b) and (c): A representation from the Secretary, Elementary Teachers' Union, was received. The non-payment of salaries was due to financial strin-

10th March 1954]

gency of the Anantapur District Board. The District Board have been given advances and grants to enable it to pay the salaries of its paid teachers besides meeting its other liabilities.

Sri T. LAKSHMINARAYANA REDDI:—ఇంకా సమయానికి టీచర్లకు జీతాలు యివ్వడం సరిగాలేదు. ఇలాగ చాలా నెలలనుంచి బకాయిలు వేసుకుంటూ వచ్చింది. ఈ ముందు బకాయిలు వేయకుండా జీతాలు యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—ఇంతవరకు యిచ్చిన గ్రాంట్లనుగురించి చెప్పాను. ఈ question వారే ఊహించుకోవాలి. నవంబరు 26 వ తేదీని గ్రాంట్లు పంపడం జరిగింది. Advance grants of 2 lakhs towards famine relief pending adjustments within the year.

Advance teaching grant of 50,000 rupees for 1952-53 to be disbursed by the Director of Public Instruction.

Advance grant of Rs. 1.3 lakhs towards payment of dearness allowance for 1953-54.

Advance of Rs. 7.5 lakhs repayable with an interest of 4 per cent per annum in four annual instalments.

Sri T. NAGI REDDI:— ఎన్ని నెలలు salary బకాయి పడ్డ తరువాత ప్రభుత్వం జిల్లాబోర్డులకు డబ్బుపంపింది ప్రభుత్వం ముందుముందుగా ఇంక బకాయిలుపడకుండా చర్యలు తీసుకుంటారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—అధ్యక్షా! ప్రతిపక్ష నాయకులకు 1953 వ సంవత్సరం, అక్టోబరు 1 వ తేదీనే మన నూతన ఆంధ్రరాష్ట్రం ఏర్పడినసంగతిని ముందుగా మనవి చేసి తరువాత సమాధానం చెప్తాను. సెప్టెంబరు, అక్టోబర్ నెలలలో జీతాలు కుంటుపడకుండా యివ్వాలని చెప్పి 14 వ తేదీ నవంబరులో మాదృష్టికి వచ్చింది, 26 వ తేదీ నవంబరులో చర్యతీసుకొనడం జరిగింది Special Officers కు గ్రాంట్లు యిచ్చేటందుకు డబ్బుపంపడంకూడా జరిగింది.

Sri C. SUBBARAYUDU:— ఇంతకు ముందుగా మిత్రులు లక్ష్మీనారాయణరెడ్డిగారు 2, 3 నెలలుగా teachers బాధ పడుతున్నారని చెప్పారు. వారికి వెంటనే జీతములు యిప్పించి దానిని నివారణ చేయడానికి మంత్రిగారు ప్రయత్నించేస్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— జిల్లాబోర్డుల Special Officers లు ముఖ్యంగా ఈ విషయంచూస్తున్నారు. వారి P. A. లు ప్రత్యేకంగా ఈ విషయం చూస్తున్నారు. ఈ విషయమై జీతములు సకాలంలో అందేలాగున గ్రాంట్లుయిచ్చేదానికి కావలసినంత డబ్బు వారి చేతులలో పెట్టాము. వారికిచ్చి వారినే ఈ విషయమై పరిశీలన చేయమని చెప్పాము. అందుచేత సరిగానే పని జరుగుతుందని గ్రహించాలని మనవిచేస్తున్నాను.

Sri S. NARAYANAPPA:—జిల్లాబోర్డు special officer గారికి ఉపాధ్యాయుల జీతాల విషయంలో తగినంత సహాయం యిచ్చినారని చెప్పారు. అయితే అనంతపురం జిల్లాబోర్డునుంచి ఆ స్పెషల్ ఆఫీసరుగారినుంచి ఏమైనా report డబ్బుసహాయానికివచ్చినదా? వచ్చియుండినచో ఏమైనా చర్య తీసుకొన్నారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఒకసారి ఇంతకుముందే మనవిచేశాను. 14 వ నవంబరున మాకు report వచ్చింది. 26 వ తారీకున నవంబరులో అన్ని బాపతులకు పదుకొండు లక్షల రూపాయలను అనంతపురం special officer కు పంపించాము.

అనంతపురం సభ్యులు ఇంకాఉంటే ప్రశ్నలు సమగ్రంగా పూర్తి చేసుకోవచ్చు.

Sri B. KRISHNAMURTHI RAO:-జిల్లాబోర్డుల ఉద్యోగుల పరిస్థితికూడా చాలాహీనంగా ఉన్నదని ప్రభుత్వమునకు తెలుసునా? వారికికూడా జీతములను బకాయివేయడం జరుగుతోంది. వారికి వెంటనే ఆ జీతములను యిప్పించే ఏర్పాటుచేసి, ఇకముందునుంచైనా వారికి సరిగా జీతములు ఇచ్చుటకు ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఈలాంటి విషయములగురించి ఆలోచించి తగు చర్యలు తీసుకుంటాము.

10th March 1954]

Sri T. NAGI REDDI:—ఇప్పుడు జిల్లాబోర్డులు లేకపోయినా వాటి ఖర్చు ఇంకా ఎక్కువవుతున్నదని ప్రభుత్వానికి తెలుసా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— జిల్లాబోర్డులు రద్దయిపోయాయండి.

An Hon. MEMBER:-జిల్లాబోర్డులు రద్దుకాలేదు. ఎన్నికలను మాత్రం ఇప్పుడు వాయిదా వేయడం జరిగింది.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— వాటిని రద్దుచేయాలనే అభిప్రాయంతోనే ఎన్నికలను వాయిదావేయడం జరిగింది.

Veterinary Hospital in Atmakur

* 272 Q:—Sri G. C. KONDAYYA—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether the Government have any proposal to start a Veterinary Hospital in Atmakur?

The Hon. Sri P. THIMMA REDDI:— No. Sir, ఆత్మకూరులో Veterinary Hospital పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదు.

Sri G. C. KONDDAYYA:—ఆత్మకూరుకు 40 మైళ్ళదూరంలో మాత్రం ఒక Veterinary Hospital ఉన్నది.

The Hon. Sri P. THIMMA REDDI:- 40, 50 మైళ్ళ దూరంలో hospitals లేనిచోట్లకూడా పెట్టే ఆలోచన ఇప్పుడు ప్రభుత్వానికి లేదు.

Sri G. C. KONDAYYA:—(interruption) ఆత్మకూరుకు 40 మైళ్ళ దూరంలో ఉన్నదండి.

The Hon. Sri P. THIMMA REDDI:— ఇంకొక 50, 60 మైళ్ళ దూరంలోకూడా veterinary hospital లేనిచోట్లకూడా hospitals పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వంయొక్క ఆర్థిక

వచ్చి ఏమీ బాగుండలేదు. ప్రతిదానికి డబ్బు అవసరమని మీకు తెలుసుగదా, అందువల్ల ఇష్టమైన పెట్టటానికి ఏమీ ఆలోచనలేదని నేను చెప్తున్నాను.

Books and Dramas Banned by Andhra Government.

*273 Q:—Sri T. LAKSHMINARAYANA REDDI:- Will the Hon. the Deputy Chief Minister be pleased to state the names of Books and Dramas banned by Andhra Government?

The Hon. Sri N. SANJEEVA REDDI:—No book has been forfeited and the performance of no drama has been prohibited by this Government.

ఆంధ్రరాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఒక డ్రామాయుగాని, ఒక పుస్తకమును గాని ban చేయలేదు.

Sri K. RAJAGOPALA RAO:— ఇదివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగురాని మంత్రులు ఉన్నందువల్ల వారికి తెలుగు తెలీక కొన్ని పుస్తకాలను, drama లను అనవసరంగా ban చేశారు. ఆ నిషేధపు ఉత్తర్వులను తిరిగి revise చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఇదివరలో తెలుగురాని మంత్రులున్న ఆ మంత్రివర్గంలో, కొంతమంది తెలుగువచ్చిన సభ్యులుకూడా ఉన్నారు. ఇలా జరిగినట్లయితే వారు యీ విషయాన్ని వారి దృష్టికి అప్పుడే తెచ్చివుంటారు. అయినా యిప్పుడు వాటినిగురించి ఆలోచించుతాము.

Sri T. LAKSHMINARAYANA REDDI:— ఇదివరలో కొందరు మంత్రులు ఆయా డ్రామాలను చూసి, బాగున్నాయని చెప్పి వారి ఆమోదాన్ని తెలియజేసికూడా వాటిని ban చేశారు. వాటి కొరకై ప్రజలు చాలా ఆందోళన చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ

ప్రామాణికమైన [illegible] తీసుకొనేవారికి, తీసుకునేందుకు తగిన permission యివ్వాలి. అందుకు ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI : — ప్రశ్న [illegible] ఆలోచన అవసరమవుతుంది.

Sri T. NAGI REDDI :— " [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆ మందులకై ప్రత్యేకం [illegible] [illegible] [illegible] [illegible] ?"

The Hon. Sri N. SANJEEVA REDDI :— Information లేదు. ఆనాటి మంత్రుల అభిప్రాయాలు యెప్పుడేందుకు ? ఇప్పుడు ఇక్కడ మంత్రుల అభిప్రాయాలకు [illegible]. ఆనాటి మంత్రుల అభిప్రాయములు యిప్పుడెందుకు.

Supply of costly medicines to patients admitted into Government Headquarters Hospitals.

* 274 Q.— Sri C. V. K. RAO :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state —

(a) whether the Government have passed an order that costly medicines should not be supplied to patients admitted into Government Headquarters Hospitals ; and

(b) whether it is a fact that the patient should pay for the cost of those medicines if supplied or purchased for themselves ?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) The answer is in the negative.

(b) Yes.

Sri T. NAGI REDDI :— అధ్యక్షా, ఈ ప్రశ్నలోని (b) భాగంలో " whether it is a fact that the patient should pay for the cost of those medicines if supplied or purchased for themselves."

అని వృచ్ఛది. ఇది చాలా ముఖ్యమైనది అగుటవలన దీనిపై supplementary questions వేయుటకు అవకాశం యివ్వాలని అడుగుతున్నాను.

The Hon. Sri D. SANJIVAYYA:— Please repeat the question.

Sri T. NAGI REDDI:—చాలా ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్న పేదవారికికూడా ఆస్పత్రులలో వారికిచ్చే మందులను ఆసుపత్రిలో ఉన్నవే యిచ్చినారు. వారికోసమై కొన్ని వారుడబ్బు యివ్వనిదే వారికి యివ్వడంలేదు. వారుకూడా ఆస్థితిలో మందుకు డబ్బు యివ్వాలా? అలాకాకుండా కనిసం బీదవారికైన ఆమందులను ఉచితంగా వారు తీవ్రంగా వ్యాధితో బాధపడుతున్నపుడు ఇవ్వవలయునను విషయమును ప్రభుత్వం వెంటనే గుర్తించి, అలాయివ్వటానికి చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

THE Hon. Sri D. SANJIVAYYA:—దీని గురించి మనవి చేస్తాను. ఆస్పత్రులలో ప్రభుత్వమునకు సంబంధించిన మందులను సాధ్యమైనంతవరకు ఆస్పత్రులలోనున్న ప్రతివారికి ఉచితంగాఈయబడతవి. According to the Madras Medical Attendance Rules, drugs which are not ordinarily and normally availabe in the Medical Store, Madras and which are not included in Lists I and II, if prescribed, have to be paid for by the patients. మీరు దీనిని నిజంగాపరిశీలించి ఉంటే మీకు తెలుస్తుంది. అయినా పేదవారికి ఆస్పత్రులలో మందులను ఉచితంగా యివ్వడం విషయమై ఆలోచిస్తాను.

Sri M. VEERABHADRAM:—ఉదాహరణకు టైఫాయిడ్ జ్వరానికి క్లోరామైసిన్ అనే డ్రగ్గువాడుతారు. ఆమందు కొనడానికి ప్రస్తుత ధరలను బట్టి రు. 90 లు అవుతుంది, బీదవాళ్ళు దానిని కొనుక్కోనడం అసాధ్యం. కాబట్టి ఆమందు వుచితముగా బీదవాళ్ళకిచ్చే ఏర్పాటు చేస్తారా?

10th March 1954]

The Hon. Sri D. SANJIVAYYA :—ఆలోచిస్తామని చెప్పాను. ప్రత్యేకమైనటువంటి పరిస్థితిలో ఉచితంగా మందులను వేరే వారికివ్వడానికి తప్పకుండా ఆలోచిస్తాను.

Sri B. SANKARAYYA:—పేదలకు ఉచితంగా మందులు supply చేయడం విషయం ఆలోచిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :—ఉచితమును గూర్చి ఆలోచినాము.

Sri C. SUBBARAYUDU :—అనేక Hospitals యందు ఈ rule బీదల విషయంలో అమలుపరచబడుట లేదు. ఆ rule ను సక్రమంగా అమలు చెయుటకు ఈ ప్రభుత్వానికి హక్కు ఉంది. అదేవిధంగా మంత్రిగారు చేయడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :—పెంచడానికి ఆలోచిస్తాము.

Sri V. CHIDANANDAM :—ధర్మాసుపత్రులలో అన్నివిధాల ఎవరికి సహాయం చేయాలా అనేది ద్రష్టిలో ఉంచాలిగాని ఎవరికి సహాయం చేయకూడదు అనేది ఆలోచించడం సబబు కాదు. ధర్మాసుపత్రులకు వచ్చినవారందరికి ఉచితంగా వైద్య సహాయం చేయవలసిందే. వచ్చిన వారిలో ఎవరైనా డబ్బున్నవాళ్లు ఇస్తే వసూలు చేయవచ్చును. దీనిని గురించి ఆలోచిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :—చిదానందంగారు చెప్పినది, డబ్బున్న వారిదగ్గరనుంచి తీసుకొన్ని ఇవ్వలేని వారిదగ్గర నుంచి వసూలు చేయకూడదు అని, దానివిషయమై ఆలోచిస్తానని నేను అన్నాను. నేను చెప్పినది ఆయన జాగ్రతగా వినలేదని నానమ్మకం.

Sri B. KRISHNAMURTHY RAO :—చాలా ఆసుపత్రులలో ఉద్యోగులు మందులు ఎవరికి వాడకుండానే కాళీచేస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా ! దానివిషయమై చర్య తీసుకుంటారా ?

[10th March 1954

The Hon. Sri D. SANJIVAYYA :—దీని ignorant generalisation అంటారు. ఎక్కడ జరుగుతాయి అంటే కాదు. ఫలానా చోట ఫలానా వాళ్ళు ఫలానా పనిచేస్తారు అని specific allegation చేస్తే దానిపైన విచారించి కఠినమైన చర్య త్వరలో తీసుకోడానికి సిద్ధంగా వున్నాము. ఎక్కడ జరుగుతున్నాయి అంటే మేము ఏమి చేస్తాము.

Total acreage under Sugarcane in Andhra State.

*275 Q.—Sri M. LAKSHMANASWAMI :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(a) the total acreage under sugarcane in Andhra State in the years 1951–52 and 1952–53 ;

(b) whether the trend is towards increase or otherwise ; and

(c) if the trend is towards decline the reasons and the steps to be taken by the Government ?

The Hon. Sri P. THIMMA REDDI:—

(a)	1951–52	....	1,16,090 acres.
	1952–53	....	1,29,900 acres.

(b) The trend is upward.

(c) The question does not arise.

Sri K. GOVINDA RAO :—మంత్రిగారు మొత్తం మీద లెక్కలు చెప్పారు కొన్ని ప్రాంతాల్లో చెరుకుపంట తప్పనిసరిగా తగ్గినట్లు కన్పిస్తోంది. సిస్మా ఫార్ములా ప్రకారం Sugar Factory Managers చెరుకుపంట పండించే వారికి సరియైన రేట్లు ఇవ్వక పోవడమే దీనికి కారణమని ప్రభుత్వానికి తెలుసు. రైతులలో వుండే అసంతృప్తిని తగ్గించడానికి సిస్మాఫార్ములా అమలు పరచడానికి ప్రయత్నం చేస్తారా ?

రాష్ట్రంలో నిరుద్యోగం ఎంత ఉధృతంగా పెరిగిపోయిందో కనబడుతుంది. ఈ నిరుద్యోగసమస్యను నివారించుటకు ఒక plan ను వేస్తున్నామని విశ్వనాథంగారన్నారు. ఆ ప్లాను తయారయి కాగితంమీద వచ్చేలోపల నిరుద్యోగము రాష్ట్రం అంతటా పాకిపోయి అందరూ బాధగా ఉండటం జరుగుతుంది. చివరికి ఆప్లాన్ కాగితం మీదే ఉండిపోతుంది. తరువాత గుంటూరులో ఆస్తుల హక్కుల భాగాలను పంచకుండా ఉంచే దానికి ఒక Bill ను ప్రవేశపెట్టారు; బాగానేఉంది. ఆ బిల్లును సరిగా implement చేయడం అవసరం. అక్రమం చాలావుంది ధనికులు ఎప్పుడైతే హైకోర్టు అనేది వస్తుందని తెలిసిందో అప్పటినుంచి పేరలు విపరీతంగా పెంచటానికి ప్రయత్నిస్తారు. అందుచేత ఆ బిల్లును సక్రమంగా ఆచరణలో పెట్టవలయునని మనవిచేస్తున్నాను. తరువాత జిల్లాబోర్డులను రద్దుచేశారు. ఇప్పుడు ఇంకా జిల్లాబోర్డుల ఖర్చు ఇదివరకటికంటే ఎక్కువ అవుతున్నది. అటువంటప్పుడు జిల్లాబోర్డులను రద్దుచేసి ఏమి ప్రయోజనం అని నేను అడుగుతున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో నందికొండ ప్రాజెక్టును చేర్చడం విషయమై నిన్నామొన్నగూడా ప్రశ్నలు సమాధానముల కాలంలో అడిగారు. ఈ నందికొండ ప్రాజెక్టు విషయంలో మన ప్రభుత్వం ఇంకా report పంపడం ఆలస్యం అవుతున్నది. అందువల్ల Planning Commission వారు దానిని ఆలస్యం చెయ్యడం జరుగుతోంది. ఆ రిపోర్టు కనుక 1వ తారీకుకు రాకపోతే delay కాక తప్పదు అన్నారు. Delay చేయకుండా వెంటనే నందికొండ ప్రాజెక్టును 590 అడుగుల ఎత్తుతో కట్టవలెనని report ను పంపించవలసిన అవసరం ఉంది. ఈ నందికొండ ప్రాజెక్టును ప్రారంభించి అందరూ ఉత్సాహవంతులై కలిసివచ్చేటట్లుచూడాలి. ఆఖరుగా అట్టున్న ప్రజలంతా ఉత్సాహంగా ఉండేటట్లు చేయాలి. ప్రజలలో ద్విగుణీకృతమైన ఉత్సాహంకలిగించి, వారందరూకలిసివచ్చేటట్లు చేయాలి. ఈ నందికొండ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం సరైనటువంటి యత్నంచేసి పంచవర్ష ప్రణాళికలో చేర్పించి, దానిని వెంటనే ప్రారంభించుటకు ప్రయత్నములు చేయాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri B. KRISHNAMURTHI RAO:— అధ్యక్షా, శ్రీ తగా వాలుదార్ల ఆర్థికశాఖా మంత్రిగారు ఆంధ్రరాష్ట్రపు బడ్జెటును ప్రవేశపెట్టారు. ఈ బడ్జెటును సమర్థిస్తూ రాజకీయమైనటువంటి విషయములను

Sri B. Krishnamurthi Rao] [10th March 1954

అందులో తీసుకురాకుండా ఉన్నందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఇదే సమయంలో మద్రాసురాష్ట్రంలో బడ్జెటు సమావేశ ప్రారంభంలో గవర్నరుగారి ప్రసంగంలో, చిత్తూరు జిల్లాలోని కొన్ని తాలూకాలు, కొన్ని గ్రామాలు వారికి రావలసివున్నవని గవర్నరుగారిద్వారా వారి ప్రసంగంలో చెప్పించారు. వారు ఆ సరిహద్దు ప్రాంతములను వారి రాష్ట్రంలో కలుపుకొనడానికి చాలా ప్రయత్నములు, కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. ఈ కార్యక్రమం గురించి గవర్నరుగారి ద్వారా ఒక ప్రసంగాన్ని ఇప్పించారు. రాజగోపాలాచార్యులుగారు ప్రతిదినము వారికి రావలసిన ప్రాంతములు ఇవి అని ప్రత్యేకంగా చెప్తూ వుంటారుగాని, తాను యివ్వవలసిన పొన్నేరి, గుడియాతం, సేలం జిల్లాలలోని హొసూరు, చెంగల్పట్టు జిల్లాలో కొన్ని ప్రాంతములు గురించి మాత్రం ఏమీ చెప్పరు. వారు ఆ విషయాలను గురించి ఏదో కార్యక్రమమును తయారుచేసి అనుసరించుటకు సిద్ధముగానున్నట్లు పరోక్షంగాకాక ప్రత్యక్షంగానే గవర్నరుగారి ద్వారా తెలియజేశారు. వారివ్వవలసిన ప్రాంతములను గురించి ఏమీ చెప్పలేదే? మనం మనకు రావలసిన ప్రాంతముల విషయమై పరోక్షంలో అనుకుంటున్నామే గాని ఈ విషయమై మనం ఏమీ శ్రద్ధతీసుకొనడం లేదు. మామూలుగా మనం మనకు రావలసిన ప్రాంతముల గురించి పరోక్షంగా మాత్రమే అనుకుంటున్నాము. వారు గవర్నర్ గారి ద్వారా ప్రసంగంలో చెప్పించినపుడు మనం కనీసం ఆ విషయమై బడ్జెటు ప్రసంగంలోనైనా సూచించి ఉంటే బాగా వుండేదని నేను మనవిచేస్తున్నాను. మనకు రావలసిన ఈ సరిహద్దు ప్రాంతముల విషయమై ఒక కార్యక్రమమును ఆచరిస్తామని ఈ బడ్జెటు ప్రసంగంలో ప్రభుత్వం చెప్పివుంటే ఆయా ప్రాంతములలోని ఆంధ్రులకు కాస్త ఆనందం, ధైర్యం కలిగిఉండేది. ఆ ధైర్య సాహసములను వారికి కల్గించుటకైనా ఈ విషయముగురించి ఈ బడ్జెటు ప్రసంగంలో చెప్పనందుకు నాకు విచారమేకాదు తీవ్రంగా నిరశిస్తున్నాను కూడా. ఇంతక్రితం మాట్లాడిన ప్రతిపక్షసభ్యులంతా, "ప్రభుత్వపక్ష సభ్యులంటే ప్రత్యేకాభిమానమును ప్రభుత్వమువారు చూపుతున్నారు. అట్లాగేమీ ఈ ప్రభుత్వమువారు చూపుట లేదు. ఇటు నేను ప్రభుత్వ పక్షంలో వుండి, ప్రభుత్వాన్ని ప్రతివిషయంలోనూ బలపరుస్తున్నాకాని నా నియోజకవర్గంలో ఏమి పనులు చేయుటకు ఈప్రభుత్వం తలపెట్టలేదు. నా నియోజకవర్గం జమీందారీ ప్రాంతంలోనిది. నేను జమీందారీ

ప్రాంతంనుంచి వచ్చారు. ఆ జమీందారీ ప్రాంతంలో చెరువులయొక్క మరమ్మత్తులు minor irrigation వారు చేస్తూవుంటారు. ఆ ప్రాంతంలో 20 వందల చెరువులు వున్నాయి. ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో 15 వందల చెరువులున్నాయి. వాటికి చాలా కాలంనుంచి మరమ్మత్తులు లేవు. తుప్పెపట్టిపోయి ఉన్నాయి. నా నియోజకవర్గంలోకూడా అంతగా ఏమీ పనిచేయించలేదు. ప్రభుత్వంవారు ప్రభుత్వపక్షం వారికి ప్రత్యేకాభిమానం చూపిస్తున్నప్పుడు నా నియోజకవర్గంలో నున్న పనులన్నీ ఎందుకు చేయలేదు. ఈ ప్రభుత్వం పక్షపాతమైనది కాదని నేను చెప్తున్నాను. నా నియోజకవర్గంలోను ఏమీ పనులు చేయలేదు. మన ప్రభుత్వమునకు ఈ irrigation పథకములకుగాను 5 కోట్ల రూపాయలు loan వస్తుందని చెప్పారు. ఈ 5 కోట్లు రూపాయలను, major irrigation పనులకు గాక, minor irrigation పనులకు మాత్రమే ఖర్చుపెట్టాలి. ఈ major irrigation కంటె minor irrigation పనుల కెక్కువ ప్రాధాన్యమివ్వవలసి వుంటుంది. ఈ major irrigation పనులను చాలామటుకు Public Works Department వారు deal చేస్తున్నారు. ఈ 5 కోట్ల రూపాయలను ప్రత్యేకంగా ఒక minor irrigation పనుల కొరకే వినియోగించాలి. minor irrigation పనులను Revenue Board వారు deal చేస్తూంటారు. ఈ 5 కోట్ల రూపాయలు minor irrigation schemes కొరకే వినియోగించక major irrigation కు మాత్రం ఈ మొత్తం డబ్బును P. W. D. కు ఇవ్వడం జరుగుతున్నది. చెరువుల మరమ్మత్తు మొదలైన చిన్నచిన్న పనులు మాత్రమే minor irrigation పనులక్రిందకు వస్తాయి. మొత్తంమీద minor irrigation కు ఈ మొత్తంలో ఏమాత్రం ఖర్చుపెట్టుటలేదు. minor irrigation పనులు చాలా నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. మా నియోజకవర్గంలో మాత్రం ప్రభుత్వం ఎలాంటి minor irrigation పనులు చేయించడం లేదు. అచ్చట చెరువులు మొదలైన minor irrigation పనులేమీ చేయించడంలేదు. కేంద్రప్రభుత్వం యిచ్చినటువంటి నిధిక్రింద, పంచవర్ష ప్రణాళికక్రింద పెద్దపెద్ద ప్రాజెక్టులను మాత్రమే మన ప్రభుత్వం తలపెడుతున్నారు. 10 వేలు, 20 వేలు, 30 వేల రూపాయల లోపుగాయుండే minor irrigation పనులను అసలు మన ప్రభుత్వంవారు నిర్లక్ష్యం చేస్తున్నారు. పెద్దపెద్ద ప్రణాళికలను

Sri B. Krishnamurthi Rao] [10th March 1954

మాత్రమే తయారుచేసి వాటిపైననే మన ప్రభుత్వం ఎక్కువడబ్బు ఖర్చు పెడుతున్నారు. ఈనాడు కృష్ణారోడ్ రెగ్యులేటర్ బ్రిడ్జిని మనప్రభుత్వం Planing Commision యొక్క అనుమతిని పొందకుండానే మొదలు పెట్టారు. అది అత్యవసరమని చెప్పి ముందుగానే మొదలుపెట్టి తరువాత Planning Commission వారికి పంపిస్తాము అన్నారు. Revenue మంత్రి కోటిరెడ్డిగారు చాలా మంచివారు. ఆయన ఇప్పుడిక్కడ లేరు. ఆయన Department వాళ్లూ అలాగే చాలా మంచివాళ్ళే. ఆయన మంచితనాన్ని అవకాశంగా తీసుకొని ఏ కార్యక్రమాన్ని జరగకుండా చేస్తున్నారు. కోటిరెడ్డిగారుకూడా రైతువర్గంలోంచి వచ్చినవారే. రైతులకు ఉపయోగమైన పనిచేస్తారు. జమీందారీ ప్రాంతములలోని రైతుల యొక్క పరిస్థితి విషయమై ఆలోచించమని ఒకసారి అడిగియున్నాము. ఆ G. O. ను ఆయన అడిగితే ఆయన Department దగ్గరనుంచి యింకా అది ఆయనదగ్గరకు రానేలేదు. అంత మంచి Department ఆయనది. ఈ విషయంగురించి ఏదో ఒక విధంగా చేస్తే మంచిది ఆ G. O. ను relax చేయించాలి. ఆ పని ఈ 2, 3 సంవత్సరములలో చేయవలెను. ఈ ప్రభుత్వం 2, 3 సంవత్సరముల కాలంపాటు ఉంటుంది. యీలోపలనే ఆ పనిచేస్తే బాగుంటుంది. ఈ G. O. ను relax చేయించాలని ఎన్నో తంటాలు పడ్డాముకాని, ఆ G. O. ఇంతవరకు department నుంచి రానేలేదు. ఇక కాళహస్తినుంచి ఎన్నికలలో ఉపముఖ్య మంత్రిగారైన సంజీవరెడ్డిగారు వచ్చినందువల్ల అక్కడ స్వర్ణముఖనదికి ఆనకట్ట నిర్మాణానికి పాటుపడ్డారని ప్రతిపక్ష సభ్యులు చాలామంది అన్నారు. ఈ స్వర్ణముఖి scheme ను మనమందరం ఉమ్మడి మద్రాస్‌రాష్ట్రంలో వుండగా రాజగోపాలాచార్యులు గారి ప్రభుత్వమే ఆమోదించినది. అంతే కాని దానికి సంజీవరెడ్డిగారేమీ ప్రత్యేకంగా మంత్రిత్వము ప్రసాదించలేదని చెప్తున్నాను.

ఇందులో ఏమిభయంలేదు. వారు చెప్పినదే నేను చెబుతున్నాను. వారిని యోజక వర్గం కాబట్టి వెడతారు. అనవసరంగా మంత్రులు అందరూ వెడుతుంటారు అని అంటున్నారు ఒక సిద్ధాంతం కలిగింది మంత్రివర్గం మీకువ్యతిరేకంగా మేము మాత్రం ప్రచారం చేసుకుంటాము; మీరు మాత్రం కదలకుండా వుండాలంటే ఎలాగ ? మీరు మేము తిరుగుతూ వుంటేనే నడుస్తుంది వ్యవహారము. Development schemes ఎక్కడ

పెట్టారు దానికి ఎక్కువ మొత్తాలు కేటాయించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యవున్న శాసనసభ్యులకు మాత్రం ఈస్కీముల విషయమై ఏమీ తెలియదు. ఈకార్య క్రమాలు సక్రమంగా అసలు జరగాలంటే ప్రజల చేత ఎన్నుకో బడిన శాసనసభ్యులు, ప్రభుత్వ ఉత్తర్వులు అమలుజరిపే ఉద్యోగస్థుల మధ్య పరస్పరంగా అవినాభావసంబంధం వున్నప్పుడే అది సాధ్యమవుతుంది, లేకపోతే జరుగదు. ఇవి ఎవరు నిర్మించినా శాసన సభ్యులకు మాత్రం సంబంధంలేదు. మా తాలూకాలో ఏ స్కీము పోయి ఇదివస్తోంది అని చెప్పడానికి వీలులేకుండా వున్నది. Development స్కీములు తయారు చేసేటప్పుడు జిల్లాలో వున్న శాసన సభ్యులను సంప్రదించి తయారు చేసినట్లైతే బాగా అమలు జరుగుతాయని సూచిస్తున్నాను.

[At this stage Sri T. Lakshminarayana Reddi occupied the Chair.]

Sri C. PULLA REDDI:—అధ్యక్షా, ప్రతిపక్షం వైపునుంచి ఈబడ్జెటు నిరాశాజనకంగా వున్నదని మేము విమర్శ చేసినప్పుడు కేంద్రప్రభుత్వంనుంచి వచ్చిన సెస్సులను బట్టిగాని అప్పులుగా వచ్చిన గ్రాంట్లను బట్టిగాని చెప్పుటంలేదు. మేము ఎందుకు నిరాశాజనకంగా వున్నది అని అంటున్నాము? ఇందులో మొత్తం ఆంధ్రదేశంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రిందగాని, పరిశ్రమల క్రిందగాని పాతవాటికే కేటాయించారుగాని క్రొత్త వాటికి ఏమీ కేటాయించలేదు. క్రొత్తస్కీములు ఈబడ్జెటులో ఏమాత్రం చేర్చలేదన్నదే మాముఖ్య విమర్శ. ఏక్రొత్తస్కీములు లేకపోవడానే రైతాంగం మీద కోటి రూపాయలవరకు క్రొత్తపన్నులను విధిస్తోంది ఈబడ్జెటు. ఈపన్నులు ప్రజలమీద ఏసమయంలో వేయదలచుకొన్నది ప్రభుత్వం? గత సంవత్సరం గోదావరి వరదలతోను గత మూడు సంవత్సరాలుగా రాయలసీమలో కరువువల్లను బాధలుపడి, అప్పులపాలైన అమెరికాలో ప్రారంభమై మనకు ప్రాకిన ఆర్థికమాంద్యం వల్ల అనేకమైన కోట్ల కొలది రూపాయిలు విలువగల పొగాకు, వేరుశెనగ మార్కెట్లలో నిలువవుండి పోయినసందర్భంలో ఈ క్రొత్త పన్నులు విధించబడుతున్నాయి. కోటిరూపాయిల వరకు పన్నులు విధించిన రైతాంగానికిముఖ్యమైన ఈనాందారీ జమీందారీ సమస్యలను పరిష్కరించడానికి మరియే ఇతర భూసమస్యల పరిష్కారానికి ఈ బడ్జెటులో ఏప్రయత్నము చేయ

లేదు. అందువల్లనే ఈబడ్జెటు ఏమీ ఆశకలిగించడంలేదని ప్రతిపక్షంవారి విమర్శ. బడ్జెటులో మూడు కోట్లు రూపాయిలు లోటు వున్నది కాబట్టి పన్నులు వేయవలసి వచ్చింది అని విశ్వనాథంగారు చెప్పినారు. గత శాసన సభలో విశ్వనాథంగారే ఇది కృత్రిమమైన లోటుఅన్నారు. బడ్జెటులో అనేక పనులకు కేటాయించినా కొన్నిపనులు ప్రారంభమే కావని విశ్వనాథంగారు ఇదివరకు చెప్పడమేకాదు, నిన్న ఇచ్చిన ఉపన్యాసములో కూడా చెప్పినారు. అందువల్లడబ్బు ఖర్చుచేయని పనులకుడబ్బు కేటాయించకుండా P.W.D. కంట్రాక్టుల ఎస్టిమేట్లులో జరిగేమోసాలకు అరికట్టు కలిగితే అమ్మకంపన్నును ఖచ్చితంగా అమలు జరుపగలిగితే ఈ లోటు నిజమైన లోటుగావుండదని విశ్వనాథంగారు గతంలో అనేక ఉపన్యాసాల ఇచ్చారు. వాంఛూగారు వచ్చినపుడు వ్రాసిన వ్యాసంలో ఇదేహెచ్చరించారు. ఈలోటును భర్తీచేయడానికి క్రొత్తపన్నులు వేయకుండానే Prohibition చట్టాన్ని రద్దుచేసి ఆ 5 కోట్లు రూపాయిలతో లోటు భర్తీ చేసుకోడమేకాకుండా అభివృద్ధి ప్రణాళికలకు ఖర్చుపెట్టాలి అని దేశం నలుమూలలా వచ్చే ఆందోళనను పాటించి ఉన్నట్లయితే బాగుండేది. కాని ప్రభుత్వం అది గమనించకుండా రామమూర్తి కమిటీ సూచనలను ప్రక్కకు నెట్టి ప్రొహిబిషను ఖచ్చితంగా అమలు జరపడానికి excise క్రింద 30 లక్షలు కేటాయించింది. ఇందువల్లనే ప్రజలమీద ముఖ్యంగా రైతాంగంమీద క్రొత్తపన్నులు విధించవలసి వచ్చింది. ఈ క్రొత్తపన్నుల పద్ధతి మానుకోవాలి అని చెబుతున్నాను. ఈ పన్నుల విషయంలో బిల్లులు మాత్రం బైటకురాలేదు. నీటితీరువఎంత? ఎకరానికి ఎంత? వాణిజ్య పంటలుఏవి? పన్ను వేసేది ఎకరానికా, లేక పండే పంట మీద వేస్తారా—ఇవి ఏమీ తెలియజేయకుండా మూడు నామకరణాలు మాత్రంపెట్టి ఈ బడ్జెటు ఆమోదించాలనడం చాలా అక్రమం, అన్యాయంఅని, ఇటువంటి బడ్జెటు ప్రతిపాదించడం నాకు తెలిసినంతవరకు ఇదే మొట్టమొదటిసారి అని మనవి చేయుచున్నాను. దాదాపు 6 నెలలు కష్టపడి తయారుచేసిన బడ్జెటులో ఏపంటమీద ఎంతపన్ను వేస్తారో చెప్పకుండానే ఆమోదించమనడం అన్యాయం. యంత్రాంగం పెరిగింది. అది భర్తీచేయడానికి నరబలి కావలసి వచ్చింది.

ఈనాడు వేస్తున్న కొత్తపన్నులన్నీ రైతాంగంపైన పడుతున్నవి. 21 కోటి రూపాయల ఆదాయములో యీ రైతాంగం 4 కోట్లు, 75

లక్షల భూమిపన్ను కడుతున్నారు. మరం వసూలుచేసే Sales tax అనండి ప్రధానంగా registration fees అనండి, కోర్టు ఆదాయము అనండి, stamp fees అనండి యివన్నీకూడా ప్రధానంగా గ్రామములనుండి వస్తున్నది అన్నవిషయం ప్రభుత్వానికి తెలుసు. Forest ఆదాయం కూడా గ్రామీణప్రజలనుండి వస్తున్నది. వీటన్నిటిని తీసుకున్నప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో మూడింట రెండువంతులు గ్రామీణ ప్రజానీకంనుండి వస్తున్నది. ఇవన్నీ కాకుండా లోకలు బోర్డు సెస్సు, క్రొత్తగా ఏర్పడిన పంచాయతీ బోర్డులు క్రొత్తపన్నులు రైతాంగంనుండి వసూలుచేస్తున్నారు. రైతాంగం దాదాపు 21 కోట్ల రూపాయలలో 13, 14 కోట్ల రూపాయలు రైతాంగంనుంచి వస్తున్నది. రెండు వంతులుపైగా రైతాంగం పన్నులు భరిస్తున్నసమయంలో రైతాంగ సమస్యలు పరిష్కరించకుండా క్రొత్తపన్నుల భారం వారిపై వేయడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నదనేది చాల విచారించవలసిన విషయం. ఈనాడు వేసే పన్నులను ఒకదాని తరువాత మరొకటి తీసుకొని చూద్దాము. నీటితీరువ విషయం చూడండి. కృష్ణా జిల్లా, గోదావరి డెల్టా నాకు తెలిసినంతవరకు పెన్నా డెల్టా వీటిపైన ప్రభుత్వం పెట్టిన investment మొత్తం పూర్తిగా యేనాడో గిట్టుబాటుయింది. కృష్ణా డెల్టాపై పెట్టిన పెట్టుబడికంటె అదనపు ఆదాయం వచ్చింది. అయినప్పటికీ రైతాంగం పేదా, ధనిక భేదాభిప్రాయం లేకుండా మూకుమ్మడిగా రైతాంగంపైన నీటితీరువను పెంచడం చాల అక్రమమైన విషయం.

పొగాకు రైతులమీద పన్ను చాల ఎక్కువగా వుంది. దాదాపు 20 కోట్ల రూపాయలు ఆంధ్ర దేశంనుంచి కేంద్రప్రభుత్వం తీసుకుపోతున్నది. ఒకవైపున పొగాకు రైతాంగం మార్కెట్టు లేకుండా 15 కోట్ల వరకు పొగాకు నిల్వవుందని గుంటూరుజిల్లా పొగాకు రైతాంగం క్రిష్ణమాచారి గారికి విజ్ఞప్తిచేశారు. మార్కెటింగు సౌకర్యాలు లేకుండానే పొగాకుపై తిరిగి పన్ను వేయడం ఏమి న్యాయంఅని అడుగుతున్నాను. అదేరకంగా వేరుశనగ, ప్రత్తి మొదలగు వాణిజ్యపంటలను రాయలసీమ రైతాంగం వేస్తున్నది. రాయలసీమ శాసనసభ్యులు యీ విషయంపై తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరంవున్నది. కరువుకాటకాలకు గురియై అప్పులపాలై ప్రభుత్వం శిస్తు బకాయిలు వసూలుకాకుండావున్న రాయలసీమ రైతాంగంపై వేరుశనగ, ప్రత్తి మొదలగు వాణిజ్య పంటలమీద

పన్ను వేయడం ఏమి న్యాయంఅని అడుగుతున్నాను. తరువాత అభివృద్ధి పన్ను. ఇదివరకు యీ అభివృద్ధిపన్నుకు వ్యతిరేకంగా ఆందోళన నడిపించిన విశ్వనాథంగారి చేతులోనుండే యీఅభివృద్ధిపన్ను వేయబడిందంటే నాకు చాల జాలికలుగుతున్నది. ఈవైపునుంచి ఆ వైపుకు మారడంలో వస్తుందికాబోలు యీ వైపరీత్యం. ఇంతకాలం రాయలసీమ, శ్రీకాకుళం విశాఖపట్నంలాంటి వెనుకబడిన ప్రాంతాలకు ఎలాంటి సౌకర్యాలు కలిగించకుండా యీ అభివృద్ధిపన్ను వసూలుచేయమన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ప్రజలు dem.nd చేశారు. వాళ్ళ నోరు మూయించడానికి ఈ అభివృద్ధిపన్ను వేస్తున్నాం. దానిలో ఖర్చులుపోగా యేమున్నా మిగిలితే మా పరిస్థితి బాగుచేస్తాం అనడం ఏమి సబబుగా వుందని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రజల కొనుగోలుశక్తి వృద్ధి పరగడానికి ఆర్థికసమస్యను పరిష్కరించకుండా కొత్తపన్నులు వేస్తే వ్యాపారం స్తంభించిపోతుంది. దానిఅర్థం పరిశ్రమ దెబ్బతింటుంది. దాని అర్థం నిరుద్యోగ సమస్య తీవ్రమై లక్షలాది కార్మికులు ఆకలిమంటలకు ఆహుతి అయిపోతారు. ఈ కష్టాలగురించి ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. రైతుల సమస్యలు పరిష్కరించకుండా కొత్త పన్నులు వేయడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం అని మనవిచేస్తున్నాను కాంగ్రెసు అధికారంలోవు ప్రజాస్వామికాన్ని గ్రామాల్లో ఏవిధంగా అమలుపరుస్తున్నారో ఒకటి రెండు వుదాహరణలు చెప్పాల్సి వుంటుంది. నందికొట్కూరు గ్రామంలో కాంగ్రెసువాది ముద్దూరి సుబ్బారెడ్డిగారు ప్రతిపక్షులపైన దాడిచేశారు. కర్రలతో కాదు. తుపాకులతో వచ్చారు. తీవ్రమైన గాయాలు చాలామందికి తగిలాయి. కండ్లుపోతాయనికూడా భయపడ్డారు. లూటీచేశారు. పోలీసుకి రిపోర్టుయిస్తే వారిపై కేసుపెట్టించారు. వారిని arrest చేశారు. వారిని arrest చేసినసర్కిలు యినస్పెక్టరును మంత్రులు జోక్యం కల్పించుకుని ట్రాన్స్ఫరు చేయించారు. ఈవిధంగా చేయడంవల్ల గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడ్డానికి ప్రభుత్వోద్యోగులు సరిగా పనిచేయగలరా అని అడుగుతున్నాను. సర్కిలు యినస్పెక్టరును, సబిన్స్పెక్టరును telegraphic order పై ఒదిలీచేయవలసిన అవసరం యేమి వచ్చింది. ఈవిధంగా మంత్రులు జోక్యం కలుగచేసుకుంటే ఉద్యోగస్థులు తమధర్మాన్ని యేవిధంగా నిర్వహించగలరని అడుగుతున్నాను. దీన్నిబట్టి వీరు స్థాపించేది శాంతికాదు— శ్మశాన శాంతి. దీనిగురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరంవున్నది.

తరువాత మన కంటిఎదురుగా అసెంబ్లీహాల్ ఎదురుగా జరిగిన సంగతి చెబుతాను. ఒక రెడ్డిగారు కోటిరెడ్డిగారి దగ్గరకువచ్చి ఒక నమస్కార బాణం వదిలారు. మరునాడు అక్కడ హోటలు కట్టడానికి శాంక్షను చేశారు. మునిసిపల్ కౌన్సిలు దీనికి వ్యతిరేకంగా యీ హోటలు యిక్కడ వుండడానికి వీలులేదని తీర్మానించారు. ఏ ప్లానులు లేకుండా పర్మిషను యివ్వడానికి సూల్చు విరుద్ధంగా అంగీకరించాయి అని అనుకుంటున్నాను. ఈ హోటలుయజమానిపై కేసుపెట్టాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. ఈవిషయాన్ని బాధ్యతగల మంత్రులు జాగ్రత్తగా ఆలోచించాలని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

[At this stage. the Speaker resumed the Chair]

Sri K. V. S. PADMANABHA RAJU:— అధ్యక్షా, ప్రస్తుతం మన ముందున్నటువంటి యీ బడ్జెటు, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత క్రొత్తగా ప్రవేశపెట్టిన యీ బడ్జెటుమీద నా అభిప్రాయాలు మనవిచేస్తున్నాను. దీనిలో బంజరు భూముల విషయముగాని, భూసమస్య విషయముగాని, యినాం సమస్యల విషయంలో ప్రభుత్వానికి ఒక పాలసీ వున్నదా అని యీ బడ్జెటు చూసినతరువాత అనుమానం వేస్తుంది. నామట్టుకు నేను ముఖ్యంగా యినాంల సమస్యగురించి మనవిచేస్తున్నాను. మొట్టమొదట ఆర్థికశాఖమంత్రిగారు పాతఆంధ్రరాష్ట్రంలో ఈనాముల గురించి ordinance పెడతాం అని statement యిచ్చారు. ప్రజలంతా చాల సంతోషించారు. కాని యింతవరకు ఏమి చర్యతీసుకున్నట్టు కనపడలేదు. విశాఖపట్టం జిల్లాకు సంబంధించినంతవరకు అక్కడ చాలా యినాం భూములున్నాయి. విశ్వనాథంగారి statement వల్ల చాల రైతులు సంతోషించారు. ఆర్డినెన్సుకోసం ఎదురు చూస్తున్నారు. Chief Minister ప్రకాశం పంతులుగారిని ఎన్నుకొన్న శృంగవరపు కోటలో వారితో నేను కారులో వెళ్ళినప్పుడు రాజపేట గ్రామంరైతులు ఒక మెమోరాండం తీసుకవచ్చి దాఖలుచేశారు.

నాయనా మమ్ములను భూములనుంచి బయటికి వెళ్ళగొట్టుతున్నారు. అని వారు తీసుకొచ్చిన ఒక memorandum ను ప్రకాశంగారికి submit చేశారు. దానిని ఆ తాలూకాలో వున్న R. D. O. కు వ్రాసి పంపిచ్చి దానినిగురించి వెంటనే enquire చేయుమని ప్రకాశం పంతులు

గారు చెప్పారు. ప్రకాశం పంతులుగారు అట్లా చెప్పినందుకు నేను చాలా సంతోషిస్తాను. కాని ఆ report ప్రభుత్వానికి చేరిందా? R. D. O. enquire చేశారా? దానిమీద ప్రకాశం పంతులుగారు ఏమైన తెలుసుకున్నారా? ఏమి తెలియదు. ఈ రోజు కూడ యధాపరిస్థితులు జరుగుతూనే ఉన్నాయి. ఇటువంటివి కొన్ని వందల examples ఉన్నవి. ఇటువంటి సంస్థలనుంచి భూమిపై హక్కు వస్తుందని 100-కి 80మంది వ్యవసాయదారులు అనుకుంటూ ఉన్నప్పుడు దానిపైన ప్రభుత్వము ఏమి policy అవలంబిస్తారా? ప్రతిదానికి కమిటీలు వేస్తామంటారు. కమిటీ reports తో కాలయాపనము చేయడము తప్ప మరేమి జరుగడములేదు. ఇక రెండవ ముఖ్యమైన విషయము irrigation. వంశధార గండికోట project ల విషయములో తప్పకుండ సహకరించుతాము. కాని ఆంధ్రలో minor irrigation పనులు ఏవి తృప్తికరముగా లేవు. వాటి repairs కు గాను ప్రభుత్వము ఆలోచిస్తారా అంటే 8 లక్షల రూపాయలు చెరువుల మరమ్మతుకు budget లో కేటాయించబడింది. కాని విశాఖలో ఒక చెరువుకైనా మరమ్మతు చేయడము కనబడడము లేదు. అటువంటప్పుడు రైతులు ఏలాగు బాగుపడాలి. యీ irrigation విషయములో చాలా రాజకీయ ప్రాధాన్యాలువున్నాయి. 5 కోట్ల రూపాయిలు కేంద్రప్రభుత్వమునుంచి తీసుకొచ్చాము అంటారు. దానినిఎక్కడ allot చేశారంటే 3 కోట్ల, 50 లక్షలు రాయలసీమలో చేశారు. ఒక కోటి 50 లక్షలు యితర జిల్లాలకు ఖర్చుపెట్టవలసియున్నది. అందులో విశాఖ సంబంధించినంతవరకు 5 proposals తెలియపరుస్తూ ఒక కోటి రూపాయలు విశాఖకు ఖర్చుపెట్టుతామన్నారు. మేము చాల సంతోషించాము. ఆఖరికి 2 లక్షల రూపాయలు మాత్రమే sanction చేయడము జరిగింది. అందుచేత ఇటువంటి irrigation విషయములో ఏవి ముందు తీసుకోవాలో ఏవి వెనుక తీసుకోవాలో రాజకీయ ప్రాధాన్యము లేకుండ ఆలోచించాలి. శృంగవరపు కోటలో ఒక మహాసభ జరిగింది. ఆ సభకు ప్రకాశము, సంజీవరెడ్డిగార్లు వచ్చారు. గండికోట ప్రాజెక్టు 3 తాలూకాలకు ఉపయోగపడుతుందని ఆ స్థలాలను ప్రకాశం పంతులుగారు స్వయంగావచ్చి చూచి దానిని తీసికుంటామని మనవి చేశారు. అయితే నేను చెప్పిందేమంటే గండికోటకు 80 లక్షలు ఖర్చు పోతుంది. దానికిముందు 4 లక్షల ఖర్చుతో minor irrigation పనులు తప్పనిసరిగా ప్రభుత్వము తీసికోవాలని మనవిచేశాను. ఆ

[illegible]

10th March 1954] [Sri K. V. S. Padmanabha Raju

మూడు తాలూకాలకు ఉపయోగపడే ప్రాజెక్టు లేకుండా పోయింది కమ్యూనిటీ ప్రాజెక్టుల విషయములో చూడండి. ఒక దా[illegible] పురంలోను ఇంకొక దానిని చిత్తూరుజిల్లాలోను పెట్టినారు. యీ రెండు నియోజకవర్గ సభ్యులు ఎక్కడ కూర్చున్నారో చూస్తే బోధపడుతుంది. ఇటువంటి రాజకీయ ప్రాధాన్యత తీసికొని యిటువంటి నిర్ణయాలు తీసు కుంటే మీరు ఎంతో కాలము నిలువలేరని సూచిస్తున్నాను. వెనుక బడిన ప్రాంతాలలో యిచ్ఛాపురం కంటే వెనుకబడిన ప్రాంతాలున్నా యని చెప్పదలచుకున్నాను. ఇటువంటి పరిస్థితులలో ఆలోచించి నిర్ణయం తీసు కోవాలి. Budget లో మద్యపాన నిషేధమువల్ల ఆర్థిక లోటు వచ్చిందని అంటున్నారు అందువల్ల రైతులమీద water tax వేసి [illegible] కోట్ల రూపాయలు వసూలు చేయదలచుకున్నారు. 100-150 రూపా యలపైన పన్ను చెల్లించేవాండ్లపైన వేయండి. యీ కోటి రూపాయలు వసూలౌతుంది. రైతులు యిప్పుడే పన్నులు కట్టలేకుండ బాధపడు తుంటే యీ water tax వేస్తే ప్రజలకు చాల తీవ్ర కష్టము కలుగుతుంది. 100-150 రూపాయల పన్ను చెల్లించే పెద్ద రైతులమీద పన్ను వేయుటా నికి ప్రభుత్వము పూనుకోవచ్చును. Land reforms కు కమిటీ వేసి మంత్రిగారు కమిటీ సభ్యులను ఎవరిని తీసుకొంటారో తెలియదు. మద్య పాన నిషేధకమిటీలో సొంటి రామమూర్తిగారిని యింతకుముందు వేశారు. విద్యను గూర్చి కమిటీ సభ్యునిగా వుండమని ఒక ఆయనను అడుగగా ఆయన నిరాకరించారట. కనుక రాజకీయ దృక్పథములో తీసికోకుండ దేశముయొక్క భవిష్యత్తు పరంగా తీసికొని, అటువంటి విషయాలను గమనించాలని కోరుతున్నాను.

Sri K. SANTHAPPA:- అధ్యక్షా, గౌరవసభ్యులారా మీరు యీ అవకాశమిచ్చినందుకు నా కృతజ్ఞతా వందనములు. అనంతపురము జిల్లాలో కల్యాణదుర్గము చాలా వెనుకబడిన తాలూకా. ఎప్పుడు అది తూముదేవతను పసుపు కుంకుమతో నిలగట్టుకుంటుంది. జీవనదులు లేవు. ఆ తాలూకాకు ఆనుకొని మైసూరు యిలాఖా, నాదాపురమువద్ద వేదా వతినది పారుతున్నది. పంచవర్ష ప్రణాళిక క్రింద చేర్చి దానికి ఆనకట్టకట్టిన 10 చెరువులకు నీళ్ళు తెప్పించవచ్చును. ఆ గ్రామాలు (1) నిడువళ్ళి (2) కుందుర్పి (3) కంబదూరు (4) రాళ్ళబక్కన (5) ములకలేడు (6) [illegible]మూరు (7) హొసందరము (8) ఎదురుకొర చెరువుక్రింద మొత్తముగ 1500 [illegible]

విషయాలు చెప్పాలి. నాకు యిచ్చిన time కొద్దిగా యిచ్చినారు. హరిజనుల ఆస్తుల విషయమే వున్నది. జేబుల్ కూడా ఖాళీగా వున్నాయి. మా జిల్లాలో 11 హరిజన్ హాస్టల్సువున్నవి, ... వున్నాయి 80 ... వున్నాయి, కాబట్టి ప్రభుత్వమువారు, వాటికైనా కావలసిన ... చున్నాను. ప్రభుత్వం చెప్పినంతవరకు. మాటలతో ... చేతులతో సరిగా చేయరు. మా ... జిల్లాలో చాలాకాలం ... చెప్పాను. ఇందును గురించి, హరిజన్ వెల్ఫేరుమంత్రి శ్రీ సంజీవయ్యగారికి, ఎన్నోదరఖాస్తులు పెట్టుకున్నాము. ఎన్నోసంవత్సరాలు జరుగుతున్నవి. కొంతమంది డబ్బునుకూడా దిగమింగి వేశారు. ప్రభుత్వం, అర్హులైనవారికి యిచ్చేవి లేనిదీ, చెప్పారు. ... శీఘ్రంగా పరిష్కారము చేయవలెనని, ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. హరిజనుల డిమాండ్లపై నాకు మరొక్కవ అవకాశములు యివ్వాలని కోరుతూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri B. LAKSHMINARASARAJU:—1954-55 సంవత్సరములో Budget ను ప్రవేశపెడుతూ, ఆర్థికమంత్రిగారు యిచ్చినటువంటి ఉపన్యాసములో,ఏహోకొన్ని మార్పులు చేయటానికి సిద్ధంగా వున్నామని ఆవి సాధ్యమైనంతవరకు సభ్యులసలహాతో ముందు తీసుకొని వెళ్లుటకు సిద్ధంగా వున్నామని వుటంకిచేస్తూ యీ సంవత్సరం ప్రకృతి సవ్యముగా వుండటముచేత ఎక్కువ సుభిక్షంగా రాష్ట్రం వుందని చెప్పారు. నిజమే. కొన్ని ప్రాంతాలలో అతివృష్టివల్ల కొన్ని యిబ్బందులు కలిగినా, మొత్తం మీద సుభిక్షముగానే వున్నది. ఇది ప్రకృతిచల్లదనముతప్ప, మరొకటి గాదని అందరు ఒప్పుకున్నారు. ప్రభుత్వం చేయవలసిన కొన్నికార్యములు చేయకలిగినంతగా చేయలేక పోవుచున్నది. కారణము ఆర్థికలోపముతప్ప, మరొకటికాదంటున్నారు. నిజమేకావచ్చును. దానికి కావలసిన ధన సహాయం, సర్వవిధాల ప్రభుత్వానికి యిచ్చి తోడ్పడుతామని, అనేక చోట్ల రైతులు చెప్పారు. పశ్చిమ గోదావరిజిల్లాలోని డెల్టా, రైతులు, శబరీనదికి రిజర్వాయరు కట్టించి, పుష్కలంగా, water supply చేయుమని ప్రభుత్వాన్ని కోరుతూ, వడ్డీలేని పద్ధతులమీద అప్పులుగూడా యిస్తామని చెప్పారు. దానిని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో తెలియదు. ఈనాడు పశ్చిమగోదావరి డెల్టాప్రాంతములో గోదావరిలో మూడు ఫర్లాంగుల పొడుగున ఒక ఫర్లాంగు వెడల్పున, యిసుక వేసుకు పోయింది. దీనివల్ల 2 లక్షల యకరాలు, 2½ లక్షల ధాన్యం ఉత్పత్తి

Sri B. Lakshminarasaraju [10th March 1954

అయ్యేదాళు పాపంట, పాడై పోవటానికి సిద్ధంగా వుందని నిన్నటిదినం శ్రీ మూర్తిరాజుగారు adjournment motion లో అన్నారు. దాని విషయమై వెంటనే శ్రద్ధతీసుకోనవలసినదిగా, ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మైనరు ప్రాజక్టులకు, చాలాచాలా డబ్బు పెట్టుచున్నమాట నిజమే. ఇవి తప్పకుండ చూడాలి. అలాచేయటానికి ముందు పరిస్థితులను బాగా ఆలోచించాలి. "కొండనాలుకకు మందువేస్తే, వున్న నాలుక, ఊడిపోయినట్లుగా" వుండకూడదు. నా అనుభవపూర్వకముగా చాలా కష్టాలు వస్తున్నవి. ప్రభుత్వమునకు ఋజువుపరిచేటందుకుగాను యీ విషయం చెబుతున్నాను. చాలా ముఖ్యమైన విషయములున్నవి. హరిజనుల ఇండ్లస్థలాల గురించి, బంజరుభూములగురించి, మాకు తోచిన సలహాలు యివ్వాలని అనుకున్నాము. ప్రొద్దున, శ్రీ నాగిరెడ్డిగారు తెచ్చిన adjournment motion లో, 144 సెక్షన్ గురించి చెప్పాలని అనుకున్నాము. అవకాశము చిక్కలేదు. ఇప్పుడు ఓపికగా వింటారని చెబుతున్నాను.

దరిమిలా అక్కడవున్న మోటారువర్కర్సు అంతా యూనియన్‌గా ఏర్పడి, యూనియన్‌లో మోటారులు నడుపుతున్నారు. అక్కడ యజమానులకు యిష్టములేక పోయినది. లేనిపోని కొన్ని కేసులు బనాయించి, యీ యూనియన్‌ను విచ్ఛిన్నము చేయటానికి ప్రయత్నించారు. ఇదివర్కర్సు మధ్యవచ్చిన తగాదాలని, ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ వర్కర్సును, బస్ యజమానులు చాలా అభ్యంతరాలు పెట్టుతున్నారు, ప్రత్యేకశ్రద్ధ తీసుకొని విచారించాలని, అధికారులకు చెప్పుకున్నారు. కాని ప్రభుత్వ అధికారులు, ఎట్టి చర్యతీసుకోలేదు. ఆలోచించిచేస్తామన్నారు. తరువాత అక్కడవున్న బస్ వర్కర్సు వారిలో వారికివున్న తగాదాలను పురస్కరించుకొని చివరకు గలాటాలోకి దిగారు.

దీనిమీద లేనిపోని కథలుకట్టి నర్సాపురం, తణుకు తాలూకాలలో రోడ్లమీద నడిచే bus workers కే కాకుండా ఆ ప్రాంతాలలోని వర్కర్సు అందరి మీద కూడా 144 సెక్షన్‌పెట్టి యిప్పుడు చాలా యిబ్బందులు కలుగజేస్తున్నారు. మొన్నను బంజరు భూముల పరిష్కారము కోసము ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నదని చెప్పగా అక్కడివారు, ఒక సభను ఏర్పాటుచేసి నన్ను అధ్యక్షత వహించమని చెప్పారు.

అప్పుడు అక్కడ అమలులోవున్న 144 సెక్షన్ ప్రకారము నన్ను మాట్లాడడానికి వీలులేదని చెప్పారు.

అంతేకాకుండా, తణుకు తాలూకాలో ఒక జమీందారుగారికి కొంత భూమివున్నది. దాని విషయమై అక్కడి రైతులకు, జమీందారులకు కొన్ని తగాదాలు ఏర్పడినందువల్ల, ఆ భూమి రక్షణకోసమై, అక్కడ ప్రత్యేకంగా ఒక పోలీసుస్టేషను పెట్టారు. ఆ పోలీసుస్టేషనులో, కొంతమంది constables అనేక రకాల దుశ్చర్యలు, అవినీతిపనులు చేస్తున్నారు. అక్కడికి నీళ్ళకు వెళ్ళే స్త్రీలను పట్టుకొని చాలా అవమానపరుస్తున్నారు. దీనికంతా ఆ జమీందారుని Agent అయిన ఒక అసామి కారకుడుగా ఉన్నాడు. ఈ విధంగా చేస్తూయుంటే, ఒకటి, రెండు దఫాలు ఆ గ్రామప్రజలు వీరిని తగినటువంటి విధముగా, అంటే కొట్టారనుకోండి. దానిమీదట ఆ పోలీసువాళ్ళు ఆ వూరిమీద దాడి చేసి స్త్రీలను నానారకాలుగా అవమానంచేశారు. ఒక అమ్మాయిని వెంబడించి, ఆమె కోకను లాగుకొనగా, అది ఊడిపోగా, ఆమె తన మానాన్ని రక్షించుకొనుటకు బోర్లు పండుకొనిందని తెలిసింది. ఈ విధంగా జరిగింది. ఈలాంటి శాంతికరమైన రోజులలో గూడ యిటువంటి అన్యాయాలు, అవినీతిపనులు నరసాపురము, తణుకు తాలూకాలలో జరగడానికి కారణమేమిటో గోచరం కావడంలేదు. స్థానికంగా ఉండేటటువంటి ప్రభుత్వోద్యోగులతో చెప్పినప్పటికీ, నిజమే, మేము ఏమి చేస్తాము అని అంటారు. ఏదో పెద్దమనుష్యులని చెప్పి, ఈ విషయాలు చెప్పినప్పుడు, మాదగ్గర తలవూపుతారు. ప్రత్యక్షంగా ఇక్కడ సంజీవరెడ్డిగారు అటువంటి విషయాలు మేము అనేకసార్లు వారి దృష్టికి తెచ్చినప్పుడు, చూస్తామని తలవూచడం జరుగుచుండడం, ఏమి జరగకపోవడం మన అనుభవములో చూస్తూనేవున్నాము. కనుక ఈ విషయములో ప్రభుత్వము సరియైన శ్రద్ధవహించవలెనని మనవి చేస్తున్నాను.

ఇక ఆరోగ్యవిషయమై రెండుమాటలు చెప్పదలచుకొన్నాను. అనేకచోట్ల hospitals కట్టాలని చెప్పుతున్నారు. కాని ప్రభుత్వము ఈ విషయంలో శ్రద్ధవహించడంలేదు. మాది జన్నూరు. అక్కడ ఒక rural dispensary పెట్టారు. అక్కడ డాక్టరు బ్రాహ్మణుడు. ఆయనకు యిల్లు, ఆస్పత్రి ఒక్కటే బిల్డింగులోనే వున్నది. అందుచేత వారి

Sri B. Lakshminarasaraju] [10th March 1954

జనులు యింటికి రావడానికి వీలులేదు. వారికి మందులు కావలసివస్తే, ఎవరైతేనా వారి వూరునుండి తెప్పించుకోవలసి యుంటుంది. ఆ విధంగా వారికి యిబ్బందిగా వున్నందువల్ల, ఆ గ్రామం బయట ప్రత్యేకంగా hospital కు కావలసిన building ఏర్పాటుచేసి, అక్కడ ఆస్పత్రిని పెట్టవలసినదని చెప్పితే, ఆ విధంగా చేయకుండా కాలయాపన చేశారు. ఈ చిన్న విషయాన్ని కూడా ప్రభుత్వం ఎందుకు తీసుకురావలెనని యిదివరకు తీసుకురాలేదు. ఈ విధంగా అక్కడ వారి జనులకు మందులు యివ్వక పోవడంవల్ల అక్కడున్న వంటి మంత్రసానిని తొందరచేశారు. దాని మీదట ఆమె అక్కడనుంచి వెళ్ళిపోయింది. ఈవిధంగావున్న ఆస్పత్రుల లోనే, ప్రజలకు సరిగా మందులు అందకపోయే పరిస్థితులున్నప్పుడు, ఉన్నవాటిని ప్రజలకు ఉపయోగకరంగా పెట్టలేని స్థితిలో, ఇక క్రొత్త hospitals ను పెడతామని అంటున్నారు. ఈ hospitals విషయములో, ప్రభుత్వము శ్రద్ధ తీసుకొని, ప్రజలందరికి నిజముగా ఉపయోగకరముగా వుండేటట్లు, అందరికి అందుబాటులో ఉండేటట్లు చేస్తేనేగాని లేకపోయిన వీటివలన ప్రయోజనమేమి వుండదని మనవిచేస్తున్నాను. ఈ hospital విషయాన్ని గురించి చెప్పుతూ యున్నప్పటికి, జిల్లా కలెక్టరు కట్టడము తీసుకొనివచ్చినప్పటికిని, ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోక పోవడంవల్ల యీ స్థితిలో వున్నది. ఉన్నతాధికారులు ఈ విధంగా శ్రద్ధ తీసుకోకపోతే, కిందివాళ్ళ విధానం ఏవిధంగా ఉంటుందో ఊహించుకొనవచ్చు. కనుక ప్రభుత్వము ఈ hospitals విషయములో సరియైన శ్రద్ధవహిస్తూ, ఇవి ప్రజలందరికి నిజంగా ఉపయోగపడేటట్లు సరియైన సౌకర్యాలు కల్పించాలని మనవిచేస్తున్నాను.

ఇక రహదార్ల గురించి చెప్పవలసివస్తే, మా నర్సాపురము తాలూకాలో, నర్సాపురమునకు 15 మైళ్ళ దూరమునవున్న సముద్రపు వొడ్డుకు చేపలు పట్టడానికి పల్లెవాళ్ళు పోతూయుంటారు. వాళ్ళు అక్కడవున్న చేపలు పట్టుకొని బ్రతుకుతారు. వారు పోయేందుకు అక్కడ ఒక మట్టి రోడ్డయినా వేయమని చెప్పి, అక్కడి district board కున్నూ, Highways అధికార్లతోను చెప్పాము. కాని అటువంటి సౌకర్యము ఏమి చేయలేదు. అక్కడ ఒక రోడ్డు వేసినట్లయితే, అక్కడికి పోయేవారందరికి చాలా ఉపయోగకరంగా వుంటుంది. తరువాత నర్సాపురమునుంచి భీమవరమునకు వెళ్ళేటటువంటి రోడ్డు యిదివరలో కంకరరోడ్డుగావుండేది.

ఇప్పుడు దానికి మరమ్మత్తులు చేయకపోవడంవల్ల అది నష్టంగా అయిపోయింది. దీనిని ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు చేస్తామని చెప్పారు. కాని ఏమి జరగలేదు. కనుక ఇటువంటి విషయాలలో ప్రభుత్వము తగినంత శ్రద్ధవహించవలెనని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri K. V. VEMA REDDI :—అధ్యక్షా, ఆర్థిక మంత్రి శ్రీ టి. విశ్వనాథంగారు ప్రవేశపెట్టిన బడ్జెటు అంచనాలను ఆమోదిస్తూ కొన్ని సూచనలుచేయదలచాను. ఆంధ్రరాష్ట్రము ఏర్పడి కొద్దిరోజులే అయింది. ప్రతిరాష్ట్రము లోటు బడ్జెటుతో ప్రారంభించడం చూస్తున్నాము. అదేమాదిరిగా మన ఆంధ్రరాష్ట్రముకూడా లోటు బడ్జెటుతో ప్రారంభిస్తున్నాము. ఈలోటు ఎక్కడనుంచి వచ్చింది దీనిని భర్తీ చేయడం ఏలాగు అనేవిషయాన్ని ముఖ్యంగా మనము ఆలోచించవలసి యున్నది. ఈ లోటును కొంతవరకు భర్తీ చేయడానికి కొత్త పన్నులు ప్రభుత్వము వేయదలచింది. దానినికూడ మనము పరిశీలించాలి. దేశములో అనేక సమస్యలను ప్రభుత్వము ఎదుర్కొంటున్నది. ఒక బ్రహ్మాండమైన ప్రణాళికకూడా తయారుచేసింది, దానిని ఆచరణలో పెట్టడానికి ఎంతో ఉత్సాహముతో పనిచేస్తున్నది. ప్రభుత్వము ఏదైనా మంచి పని చేసేటప్పుడు ప్రతిపక్ష సభ్యులుకూడ హర్షించాలి. పొరబాట్లు చేసినప్పుడు విమర్శించవచ్చును. ఈనాడు బడ్జెటు లోటు ఉన్నప్పటికి ప్రభుత్వం ఏమిచేసిందో మీరు గమనించాలి. ప్రభుత్వము ఈ నిరుద్యోగ సమస్యను, ఇంకా ఇతర విపరీతమైన సమస్యలను పరిష్కారం చేయడానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నది. నూతన పన్నులు వేసేవిషయములో, నేనుకూడ ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. ఈ దినం రైతాంగం ఇదివరకు impose చేసినటువంటి పన్నులు భరించలేక చాలాక్లిష్ట పరిస్థితులలో ఉన్నారు. దానికి తోడుగా ఈ కొత్తపన్నులు గూడ వేయడం సబబుగాదు. ముఖ్యంగా betterment tax అనేది ప్రాజెక్టులు నిర్మించినచోట వేయవచ్చును. అయితే దీనికి కొన్ని మినహాయింపులు ఉండాలి. రాయలసీమ, అదేవిధంగా వెనుకబడి నటువంటి ఇతర ప్రాంతాలను మినహాయించి, మిగిలినచోట్ల ఎక్కడైతే ప్రాజెక్టుల వల్లలాభము పొందినారో అక్కడ ఈ betterment tax ప్రవేశ పెడితే బాగుంటుంది. అయితే 15 రూపాయలలోపుగా పన్నులు చెల్లించే రైతులను మాత్రము మినహాయించ

Sri K. V. Vema Reddi] [10th March 1954

వలెనని కోరుతున్నాను. తరువాత వాణిజ్య పంటలపైన పన్ను విధించు డానికి ప్రభుత్వం సంకల్పించింది. ముఖ్యంగా రాయలసీమలో రైతాంగం వాణిజ్య పంటలపైనే ఆధారపడి యున్నది. అటువంటప్పుడు దీనిపైన ఈ పన్ను వేసినట్లయితే, రైతులకుచాలా కష్టముగా యుంటుంది. కనుక ఈ commercial crops పైన పన్ను విధించుట మాత్రము మానుకోవలెనని విజ్ఞప్తి చేస్తునాను.

ఇంకొక విషయం. Water rates పన్ను విధించాలని ప్రభుత్వ ఆలోచిస్తున్నది. ఈ water rates పన్ను యిప్పటికే హెచ్చుగా వున్నది కాబట్టి, యికమీదట యేమాత్రం పెంచవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పన్నుల విషయం యిట్లా వుండనివ్వండి. కొత్తపన్నులు వేయకుండా బడ్జెటు లోటును ప్రభుత్వం భర్తీ చేయటానికి అవకాశం వుంటుందా లేదా అని ఆలోచించాలి. పన్ను వేయకుండా భర్తీ చేయటా నికి వీలుంది అంటున్నాను. ప్రభుత్వం చేసేటటువంటి ఖర్చులు కొంత తగ్గిస్తేలోటు ఎందుకుభర్తీకాదు? Superfluous departments అంటే Labour Department, Rural Welfare Department Revenue Board వగైరా departments కొన్ని రద్దుచేస్తే, ఖర్చు చాలా మటుకు తగ్గించటానికి అవకాశము వుంటుంది. తరువాత Commercial taxes యిదివరకటికన్న యింకను కొద్ది కట్టు దిట్టములతో వసూలు చేయాలి. ఈ డిపార్టుమెంటునుంచి చాలా మటుకు ఆదా యము పెరుగుతుంది Commercial taxes తోబాటు Sales taxes నుంచికూడా ఆదాయం పెంచటానికి చట్టము మార్పుచేయాలి.

ఈ యాక్టు కమీషను ఏజంట్లకు కూడా వర్తిస్తుంది కాబట్టి, యిది వరకటి కన్న ఎక్కువ ఆదాయము రాబట్టటానికి అవకాశం వుంటుంది కాబట్టి ప్రభుత్వం యీవిషయంలో కృషి చేయాలి. ఈవిషయము యిదివరకు చర్చకు వచ్చినప్పుడు నా అభిప్రాయమును నేను యిచ్చి నప్పుడు చాలామంది సభ్యులకు దానిలో విశ్వాసం కలుగలేదు. ప్రజలకు విశ్వాసములేదు. మా మిత్రులకు కూడావిశ్వాసములేదు. ఇంతేకాకుండా, ఈ మధ్య ప్రభుత్వం శొంఠి రామమూర్తి గారితో ఒక కమిటీని Prohibition రద్దు చేయుట అవస రమా కాదా అనేదాన్ని పరిశీలించి నివేదికను పంపమని కోరి

యున్నది. వారు సమగ్రంగా విచారించి నివేదిక ప్రభుత్వానికి పంపారు. వారి నివేదికను జాగ్రతగా పరిశీలించి, దానితోబాటు ప్రజల యొక్క అభిప్రాయంకూడా తీసుకొని, ప్రభుత్వం ఒకనిశ్చితాభిప్రాయంతో యీ Prohibition ను రద్దు చేసినట్లయితే, ప్రభుత్వానికి యీ ఇబ్బంది అనే చింత వుండదని నాదృఢ నమ్మకము. అప్పుడు ప్రభుత్వం ఎవరిపైనా గాని, కేంద్రప్రభుత్వం మీదగాని ఆధారపడి వుండవలసిన అవసరం వుండదు. ఈ విధంగా ప్రభుత్వం ఖర్చులు తగ్గించకుండా, వీలుగా ఆదాయమును పెంచగల మార్గాలు ప్రభుత్వానికి వుండగా అవి విడిచిపెట్టి ప్రజలమీద అధనంగా కొత్తపన్నులు వేయడం న్యాయంకాదని నా అభిప్రాయము. ప్రజలవద్దనుంచి ఋణమును సేకరించాలని ప్రభుత్వం నానావిధమార్గాలు కల పెట్టుచున్నది. ప్రజలు ఋణములు యిచ్చేశక్తితో వున్నారా లేదా అనే సంగతి ప్రభుత్వం గమనించినట్లులేదు. ప్రభుత్వం స్వయంపోషకమై తన స్వశక్తిమీద ఆధారపడాలి. Prohibition సిద్ధాంతం అమలులో పెట్టాలని మన ప్రభుత్వానికి వుంటే వుండవచ్చు. ఈ సిద్ధాంతంవుంచవలసినదే కాని, ప్రభుత్వం దాన్ని సరిగా అమలులో పెట్టలేకపోయినప్పుడు ప్రజలు దాన్ని పాటించనప్పుడు, యీ Prohibition యొక్క ప్రయోజనమేమి? ఈ Prohibition వల్ల ప్రయోజనం కలదా లేదా అని ప్రభుత్వం ఆలోచించి శ్రీరామమూర్తిగారి నివేదికను పరిశీలించి ప్రభుత్వ ఆదాయమును మార్గము చూడవలసిన అవసరం ఎంతైనా వున్నది.

మరొకవిషయం చెబుతున్నాను. ఈ బడ్జెట్లో Capital expenditure క్రింద పదికోట్ల రూపాయలవరకు కేటాయించారు. పెద్ద ప్రాజెక్టులు పూర్తిచేయటానికి ప్రభుత్వం పూనుకున్నది. అయితే minor irrigation ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాముఖ్యత యివ్వలేదు. రాయలసీమలో minor ప్రాజెక్టులు, ముఖ్యంగా కరువుకాటకాలు తాండవించే వెనుకబడ్డ ప్రాంతాలలో, అభివృద్ధికి తీసుకొని రాతగిన ప్రాంతాలు అనేకము లున్నవి. ప్రభుత్వం యీ చిన్న ప్రాజెక్టులకు ప్రాముఖ్యతనిచ్చి ప్రజలను యీ కరువునుండి తప్పించవలసిన అవసరము వచ్చింది. ప్రభుత్వం యీ విషయములో అశ్రద్ధచేయదని నేను ఆశిస్తున్నాను. ఉదాహరణకు అనంతపురంజిల్లా కదిరి తాలూకాలో చెన్నరాయస్వామి రిజర్వాయరును పంచవర్ష ప్రణాళికలో చేర్పించినందుకు ప్రభుత్వాన్ని అభినందించు చున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గంలో జీవనదులు యేమియు లేవు.

Sri K. V. Vema Reddi] [10th March 1954

బావులక్రిందనే వ్యవసాయము జరుగుచున్నది. వ్యవసాయపు ఖర్చులు సాధారణంగానే ఉంటున్నవి. ఆప్రాంతంలో యిప్పటి పరిస్థితులనుబట్టి వ్యవసాయము రైతుకు లాభకరంగా వుండదు. విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించినట్లయితే, మా ప్రాంతంలో వ్యవసాయమునకు ఎంతో వుపయోగకరముగా వుంటుంది. ఇందుకుగాను కదిరి తాలూకాలో ఒక thermal station పెట్టించవలసినది ప్రభుత్వం తలపెట్టుతున్నందుకు నేను అభినందిస్తున్నాను. Minor irrigation projects విషయములో ఎక్కువ సొమ్ము కేటాయించాలి. తరువాత రాయలసీమలో సాధారణముగా చెరువులు జాస్తిగా వున్నవి. అందులో ముఖ్యంగా మా తాలూకాలో సుమారు ఆయిరువందల చెరువులున్నవి. ఈ చెరువులు చాలామటుకు మరమ్మతులు లేక పాడైపోయియున్నవి. కృష్ణమూర్తిరావుగారు చెప్పినట్లు మా తాలూకా చిత్తూరుజిల్లాలోని పుంగనూరు తాలూకామాదిరిగా వున్నది ఈ తాలూకాలలో చెరువులక్రింద పంటలు పండించడమనేది ఎక్కువగా వున్నది. ఈ చెరువుల మరమ్మతులు ప్రతిసంవత్సరము చేయించవలసివున్నది. అటువంటిది జరగడంలేదు. కాని ఇందుకుగాను ప్రభుత్వం ఎక్కువమొత్తం సొమ్ము కేటాయించాలి.

తరువాత విద్యాశాఖ పద్దుక్రింద, ఆరోగ్యశాఖ పద్దుక్రింద చాలినంతసొమ్ము కేటాయించబడలేదు. విద్యావిధానములో ప్రభుత్వము ప్రాథమిక విద్యావిధానము ముందుకు తీసుకురావాలని అంటున్నది. ఇందుకుగాను కేటాయించిన సొమ్ము సరిపోదు. ఈ రోజులలో ప్రజలు తమయొక్క పిల్లలకు విద్యరావాలని ఎంతో అభిలషించుచూ వుండే సమయములో, యీపద్దుక్రింద తగినంతసొమ్ము కేటాయించాలని హెచ్చరిక చేస్తున్నాను.

రాయలసీమలో రహదారి సౌకర్యాలు బొత్తిగా సున్న. ఈ రహదార్లు గ్రామాలకుగూడా పోయేటట్లు Planning Commission వారిద్వారా, గ్రామగ్రామాలకు మధ్య ఎంతో దూరము వుంటున్నది గనుక రహదార్లు మెండుగా వేసేటందుకు పంచవర్ష ప్రణాళికలో చేర్పించటానికి ప్రభుత్వము కృషిచేయాలి. National Highways, Provincial Highways కొరకు సొమ్ము కేటాయించాలి. పల్లెలకు బొత్తిగా రోడ్లు సౌకర్యాలు లేనందున, ప్రజలు ముఖ్యంగా వైద్యసాహా

యముకొరకు అమితముగా కష్టపడుచున్నారన్న సంగతి ప్రభుత్వము మరచిపోకూడదు. ఈ వైద్య సౌకర్యాల విషయములో గ్రామాలలో వుండే వాళ్ళకు బొత్తిగా హాస్పిటల్ దగ్గరలో చేరలేరు. Mobile units అయినను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము పూనుకోవాలి. ఏలాగా మారుమూలగావున్న గ్రామస్థులకు అర్జంటుగా వైద్య సహాయము కావలసివస్తే, వాళ్ళు సకాలంగా ఆ సహాయమును తెచ్చుకోగలరు? దాపులో నయినా హాస్పిటల్ వున్నదా అంటే, వుండదు. ఒక వేళవుంటే, ఆ హాస్పిటల్ దూరాన. రోగులను హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళుటకు, సరియైన conveyance వుండదు. గ్రామాలలో వున్న ప్రజలు వైద్యసౌకర్యాలు లేక ఏ విధంగా బాధపడుచున్నారో ప్రభుత్వం గుర్తించాలని అంటున్నాను. ఈ విషయములో ప్రభుత్వం అశ్రద్ధ చేయరని ఆశిస్తున్నాను. ఈ mobile units ఒక్కొక్క తాలూకాకు ఒకటైన, రెండైనా, అంతకుమించి అయినా, కావలసినంత అంబులెన్సులో వుంటే బాగుంటుంది. ప్రజలు యీనాడు గ్రామాలు విడిచి పట్టణాలకు వచ్చివేసే కారణము ఏమిటో ప్రభుత్వమే గుర్తించాలి. ముఖ్యంగా ప్రజలకు వైద్య విద్య సౌకర్యాలు యీ బడ్జెటు అంశాలలో ప్రసంశనీయము. యిప్పుడువున్న hospitals కూడా మరిన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి చెబుతూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri CHANDRA RAMALINGAYYA :— అధ్యక్షా, ఈ budget ప్రవేశపెట్టడంలో, ప్రభుత్వ ధోరణిలో, లోగడకూ యిప్పటికీ మార్పు లేదు. ముఖ్యంగా రెండు విషయములనుబట్టి దీనిని గూర్చి అర్థము చేసుకోవచ్చు. ఎందుకంటె, యీమధ్య ఒక ప్రశ్న వేసిన సందర్భంలో, శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానము చెపుతూ, పనులు వారికి సహకారము యిచ్చేవారికే చేస్తున్నాము, సహాయం చేస్తూవుంటాము, అనే ధోరణిలో సమాధానము చెప్పారు. (Interruption)

The Hon. Sri T. VISWANATHAM :— వారావిధంగా చెప్పలేదండి.

Sri CHANDRA RAMALINGAYYA :— ఇక్కడ చెప్పారులెండి.

ఇంతేకాకుండా, ప్రధానమంత్రిగారు యింకొక విషయము చెప్పారు.

బంజరు భూముల సమస్య చర్చకు వచ్చినప్పుడు, చర్చఅంతా పూర్తి అయిన తరువాత "మేము చేశాము. మేము చేశాము" అని శ్రీ గంజి నాగేశ్వరరావు గారు అన్నారు. మీరు చేసినట్లు మీ పత్రికలలో ప్రకటించు కొన్నారని చెప్పారు. దానికి నేను సమాధానము చెప్తున్నాను. ఇన్నాళ్ళు మీరు ప్రభుత్వములోకి వచ్చిన తరువాత, ప్రజలందరికి దానికి కావలసిన పనులు యేమీ మీరు చక్కబెట్టకపోతే, మేము అడుగవలసిన అవసరము వుంటుందని, మా పత్రికలలో వ్రాయవలసిన అవసరం వుందని చెప్తున్నారు. దానినిబట్టి యీ ప్రభుత్వముయొక్క ధోరణి యే మార్గంలో నడుస్తున్నదీ ఈ budget యే పద్ధతుల్లో ప్రవేశపెట్టబడినదీ మనం అర్థంచేసుకోవచ్చు.

ముఖ్యంగా యీ హరిజనులకు యిళ్ళస్థలములు యివ్వాలి అనే G.O. వున్నది. అది బాగానేవుంది అది అక్కడకు వెళ్ళిన తరువాత వారు పిటిషనులు పెట్టినతరువాత ఎన్ని సంవత్సరములకు యిళ్ళు వస్తున్నాయో అనే విషయము మనం చూస్తే, అదంతా అర్థము అవుతుంది. హరిజనుల యిళ్ళకు యెంత కేటాయించారో చూస్తే అర్థముఅవుతుంది. కృష్ణాజిల్లా విషయం చూస్తే, notification అయిన తరువాత 40 యిళ్ళస్థలాలు వున్నవి. వాటికి 2 లక్షల రూపాయలు కావలసి వుంటుంది. కాని వారి చేతుల్లో యెంతడబ్బు వుంటుందంటే, 20 వేల రూపాయలు మాత్రమే వున్నాయి. కనుక వారందరికీ యిళ్ళస్థలాలు రావాలంటే యెన్ని సంవత్సరాలు పట్టేది తెలుసుకోవచ్చు. అయితే రెండవవైపున యేమి చేస్తున్నారు. ఇదివరకు ఉపన్యాసాలలో చెప్పాము. ఇప్పుడు కర్నూలులో Queen's Gardenలో పశాబుల మార్కెట్టు కట్టడానికి బిల్డింగు నిమిత్తము, గవర్నమెంటు 3 లక్షల రూపాయలు అప్పుయిస్తోంది. ఇంకా అనేకచోట్ల house building societies కు ప్రభుత్వము డబ్బుయిస్తున్నది. ఇవన్నీ చూస్తే ధనవంతులకే వుపయోగపడుతున్నది కాని, బీదవారికి యెట్టి అవకాశము యివ్వడము లేదని తెలుస్తున్నది. ఇందులో మార్పు రావడంలేదు.

ఇక చేనేత పరిశ్రమ విషయం చూస్తే, చేనేత సమస్యను గురించి ప్రచారము చేయుటకు పత్రికలలో ప్రకటించినట్లు, ప్రభుత్వమువారు ఒక సప్తాహము చేయవలసినదిగా కొంత డబ్బు పుష్కలంగా యిచ్చారు.

అసలు చేనేతగుడ్డ అమ్ముడుపోవటం లేదు. అందుకేనా కుండా వారు చాలా నష్టపడుతున్నారు. వారు చాలా హీనస్థితిలో వున్నారు. ఈనాడు నేత నాయకులుగాని, ప్రభుత్వముగాని దీనికి ముఖ్యకారణం యేమిటో చెప్పడం లేదు. బట్టలమిల్లులు పోటీవచ్చినందువల్లనే, గుడ్డ అమ్ముడుపోవటం లేదు అని చెప్పుతున్నారు. అందువల్ల దీని ముఖ్యకారణం ఏమిటో ఆలోచించవలసివుంది. ఒక విషయం చెప్తున్నాను. దీని కారణం పొర పాటుగా అర్థము చేసుకోవద్దు. చేనేతవారికి కావాల్సిన నూలు అందచేయు డానికి, చీరలను, దోవతులను కేటాయించటంలో కొంత డబ్బు సహాయంగా ప్రభుత్వం యివ్వడం తప్పు అని నేను చెప్పటంలేదు. అసలు మిల్లుబట్ట పోటీవల్ల యీ సమస్య వుద్భవించ కాలేదు. గ్రామాలకుపోయి వారు కట్టే బట్ట చూస్తే, యిదివరకు యెప్పుడు వారు కట్టింది చేనేత బట్టే. వాళ్ళకు యిప్పుడు వచ్చిన సమస్య యేమిటి? గ్రామాల్లో వారి కొనుగోలుశక్తి పడిపోయింది. అందువల్ల చేనేతబట్ట కొనలేకపోతు న్నారు. ఎందువల్ల వారి కొనుగోలుశక్తి పడిపోయిందో, ఎందువల్ల వారు చేనేతగుడ్డ కొనలేకపోతున్నారో అర్థం చేసుకోవలసియున్నది. అది చెప్ప కుండా చేనేత పరిశ్రమకు, మిల్లుపరిశ్రమకు కొంతపోటీపెట్టి చూపి స్తున్నారంటే వర్గాలమధ్య తగాదాలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ మిల్లువారికి, చేనేత పారిశ్రామికులకు ఒకరిమీద ఒకరికి ద్వేషాలు పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. రైతాంగం కూడా చేనేత గుడ్డ కొనడంలేదని రైతాంగంమధ్య, చేనేతవారిమధ్య నేదో విధంగా మనస్పర్థలు రగుల్కొల్పడానికి యివన్నీ ప్రచారం చేస్తూవున్నారు. ఇప్పుడు వున్న ముఖ్యమైన సమస్య కొనుగోలుశక్తి. ఇది పెరగడం భూసం స్కరణల వెంటనే అవుతుంది. కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడు దేశములో పరిశ్రమాభివృద్ధి కావాలి, ఆర్థికాభివృద్ధి కూడ అవుతుంది. ప్రాజెక్టుల అభివృద్ధికావాలి. ఈ పరిష్కారమార్గం దృష్టిలో పెట్టుకో కుండా, యీరకంగా వర్గాలమధ్య తగవులు రగుల్కొల్పడానికి పనిగట్టు కుని ప్రచారం చేస్తున్నారన్నమాట. ఈ చేనేత విషయంలో కొన్ని రక్షణ సౌకర్యాలు కల్పించినా అవి తాత్కాలికమే. యిది యే కొద్ది మంది సొసయిటీలలోవున్న మెంబర్లకో వుపయోగపడుతున్నాయి. మరొక ముఖ్య విషయం యేమిటంటే, దాదాపు మూడులక్షల మందికి మన రాష్ట్రంలో మగ్గాలు వున్నాయి. ఇందులో * సగమునకు తక్కువగా

మాత్రమే చేనేత సహకారసంఘాలలో చేరివున్నవి. అయితే, వీరు యీ యిచ్చిన 20 లక్షల రూపాయల అప్పును యీనాడు యెవ్వరిదగ్గర గుడ్డ కొనడానికి వీలవుతుందంటే, ఏ చేనేత పారిశ్రామికులకు వుపయోగపడుతుందంటే ఈ చేనేత సహకార సంఘాలలో చేరినవారి గుడ్డనుమాత్రమే కొనడానికి వీలవుతున్నది. తతిమ్మావారి దగ్గర గుడ్డకొనడానికి లేదు. వీరంతా Co-operative సంఘాలలో చేరమంటే, ఆ సంగములలో చేరకపోవడము వల్లకాదు. వీరిని సంఘములలో చేర్చుకోవడం లేదు. అందుచేత తతిమ్మావారిని కూడా చేర్చుకోపోవడమువల్ల, వారు చేరలేకపోతున్నారు. అందువలన తక్కిన అందరు weavers దగ్గరకూడ గుడ్డ కొనటట్లు యేర్పాట్లు చెయించాలని, వారిని కూడా చేనేత సహకార సంఘాలలో తప్పక చేర్చుకొనేటట్లుగా చేయాలనీ నా వుద్దేశ్యము.

అయితే యింకొక విషయము. ఈ చేనేత సహకార సంఘాలు Cess fund నుండి యిచ్చిన అప్పు యెట్లా దుర్వినియోగ పడుతోంది? అని. అక్కడ ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘాల డైరెక్టరుగారు ఒకరు వున్నారు. (ఆయన పేరు మరచిపోయాను లేండి) ఆయన గుడివాడ చేనేత ఎంపోరియంలోకి వెళ్ళి, 8 రూపాయల ఖరీదుచేసే వస్తువులను, 4 రూపాయలకు ఖరీదుచేసి, భీమవరం సంతలో యెక్కువకు అనగా 8-8-0 లకు అమ్ముకున్నారు. అప్పుడు అది తెలిసి చేనేతవారు యిక్కడ చవుకగా వున్నాయని తెలుసుకొని, మాకుగూడ గుడ్డయివ్వండి అని అడిగితే, ఆ ధరకు మీకు యివ్వము అనిచెప్పారు. ఈ విషయంలో అన్ని విషయాలు పూర్తిగా విచారించి, వివరములు పంపించమని వ్రాశాను. ఆ వివరాలు అందిన తరువాత వాటిని మీకు పంపిస్తాను. ఈ విధంగా అది యేకొద్దిమంది స్వార్థపరుల చేతులలోకి వెళ్ళి, వాళ్ళ చేతుల్లో దుర్వినియోగ పడకుండా వుండేటట్లుగా, అమలుపరుచుటకు గట్టి పద్ధతులు చూడవలసిన అవసరం వుందని నావుద్దేశ్యము.

ఇక, పోలీసు శాఖవిషయముగూడ నాముందు మాట్లాడిన మిత్రులు చెప్పారు. నేనుకూడ ఒకవిషయం చెప్పవలసిన అవసరము వుంది. వడ్లమన్నాడునుంచి, కవుతవరం పోలీసులు యెక్కడో దొంగతనం జరిగిందని చెప్పి, యిద్దరిని తీసుకువెళ్ళి, బందరుతాలూకాకు తీసుకువెళ్ళి, దెబ్బలుకొట్టి, 4 రోజులు తరువాత వదలిపెట్టారు. ఆ గ్రామమునసబువాళ్ళు వచ్చిన

[illegible] report [illegible] దీనివల్ల [illegible] తెలుస్తున్నది. [illegible] Police Demand మీద [illegible] train లో సగముండి [illegible] మాత్రమే [illegible] travel చేస్తువుంటారు. మరి, మేము [illegible] అక్కడ C. I. D. వారే. శాసనసభా భవనములో పలకు, [illegible] యెక్కడ చూచినా వారే, పైగా వారు కొంతమంది [illegible] టికెట్లుకొరకు సంతకాలుపెట్టమంటున్నారు. అందువల్ల, [illegible] డబ్బుఖర్చుపెట్టడము చాలా అనవసరము.

ప్రొహిబిషను రద్దుచేసేంతవరకు కూడ యీ అదనపు taxation విధించరాదనీ, యేరకంగాను యిది మేము అంగీకరించమని చెప్తున్నాను. ఈమధ్యనిషేధచట్టాన్ని రద్దుచేసేవరకు, మేము యీ budget ను ప్రతిఘటిస్తాము. అసలు యీ budget లోనే యేదో మోసమున్నట్లుగా నాకు అర్థమౌతోంది.

The Hon. Sri T. VISWANATHAM:—"మోసం" అనే మాట parlimentary పరిభాష కాదు.

Sri CHANDRA RAMALINGAYYA:—తెలుగులో ఆ మాట పార్లమెంటరీ పరిభాషకు విరుద్ధంకాదు.

ఎందుకంటే, యిందులో లోటు యెంతో వుండదని చెప్పారు. చివరకు, యీ capital expenditure పద్దుక్రింద యిదంతా ఖర్చు చేయరు. అందుచేత యిదంతా లోటు చూపడమేకాని, వాస్తవమైన లోటుకాదు. ఈ budget speech లోని ఒక వాక్యాన్ని చదివి వినిపి

[illegible]. "There [illegible] some lapses in the provision for [illegible] expenditure [illegible]" అని [illegible]. [illegible] [illegible] పల్లెలకు [illegible] [illegible] [illegible]. ప్రధానంగా ఒక [illegible] [illegible] బడ్జెటులో 80 లక్షల [illegible] [illegible]. [illegible] యింతవరకు అక్కడ [illegible] [illegible] [illegible] [illegible] ప్రారం [illegible] [illegible] [illegible]. ఈ విధంగా మిగిలిన డబ్బులో [illegible] [illegible] budget [illegible]. ఇది, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నేను యింతవరకు విరమిస్తున్నాను.

Sri M. VENKATASUBBA REDDI :—అధ్యక్షా, మనం [illegible] [illegible], [illegible], యితర రాష్ట్రములలో వలె, మన ఆంధ్ర రాష్ట్రము [illegible], [illegible]గారు లోటు బడ్జెటును ప్రవేశ[illegible]. ఆంధ్ర రాష్ట్రము [illegible] తోటే, దాదాపు రెండున్నర కోట్ల [illegible] లోటు, [illegible] యిక్కడ మూడు కోట్ల రూపాయల [illegible] ఈబడ్జెటు [illegible] ప్రత్యేకమైనది. దీనికి సంబంధించి చాలా సంతృప్తికరమైన [illegible] [illegible] ధోరణిలోనే నాయు [illegible]. అదేమిటంటే, [illegible]రాజ్యము రావడంతోటే, పునర్నిర్మాణ [illegible] [illegible] [illegible] కంటె సత్వరంగా తమదేశం [illegible] రావలెనని ప్రజ [illegible] చటం వల్లనూ, ఆదేవిధంగా నూతన [illegible] ఆంధ్ర రాష్ట్రంలో కూడా ప్రాజెక్టులు, పరిశ్రమలు [illegible] [illegible] [illegible] సాధించాలనే ప్రజలకోర్కెను సఫలీ[illegible] [illegible] [illegible] [illegible] అభివృద్ధి ప్రణాళికలు తలపెట్ట [illegible] [illegible] [illegible] [illegible] నెలవిచ్చారు. ఆబడ్జెటులో కూడ [illegible] [illegible] [illegible] కొన్ని అభివృద్ధికరమైన నీటిపారుదలకు సంబంధి[illegible] ప్ర[illegible]కలతో, మరికొన్ని యితర విషయములతోను వెలువ[illegible] రు. మొత్తం రెవెన్యూ 21 కోట్ల 2 లక్షల 81 వేలు అయితే అందు

లో ప్రాజెక్టుల క్రింద 10 కోట్ల 18 లక్షల 83 వేలు. [illegible] ఈ ప్రాజెక్టుల ఖర్చుక్రింద [illegible] దల క్రింద [illegible] ఖర్చులో [illegible] ప్రా[illegible] [illegible] పోషణం చేయుటానికి ఉప[illegible] [illegible] న్నారు. స్వల్పవ్యయంతో కొనసాగ[illegible] [illegible] ఉన్నాయి. బాగా పల్లి [illegible] ఏడవ [illegible] ప్రా[illegible] వల్ల ఆరువేల ఎకరాలు [illegible] 14 లక్షల [illegible] తుంది. estimates [illegible] పూర్తిచేయ [illegible]. అది పూర్తిచేయాలనే [illegible] Budget కావడం జరిగింది. దానివల్ల [illegible] ఉన్నటువంటి 14 లక్షల రూపాయలు ఇండియన్ యూనియన్ [illegible] స్వాధీనం చేసుకున్నది. అప్పుడు ఉద్యోగంలో ఉన్న [illegible] ఈ ప్లాను తయారుచేసినవారు ఇప్పుడు చాలా విచారిస్తున్నారు. ఈ 14 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి శాశ్వతంగా కరువు నివారణ [illegible] వుంటే, ఆ పేరు మనకే దక్కేదని వారు [illegible] విచారిస్తున్నారు. అంటే ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితి చాలా [illegible] ఆ నవాబుల పరిపాలన [illegible] బాగుండేదని [illegible] కున్నది. ముఖ్యంగా సిద్ధేశ్వరం అనే ప్రాజెక్టువుంది. కృష్ణా [illegible] బ్రిడ్జి, నందికొండ, సిద్ధేశ్వరం, [illegible] మొదలైన ప్రాజెక్టులు [illegible] ప్రారంభించకపోయినా, [illegible] అయినా ప్రారంభించివుంటే ఈ రాయలసీమ ప్రాంతంలో [illegible] కొంతవరకు అయినా, [illegible] ఉండేది. అందుచేత ఇటువంటి వాటిని ఈ బడ్జెట్‌లో వేయకపోడం చాలా విచారకరమైన విషయం. రాయలసీమ భవిష్యత్తు ఈ ప్రాజెక్టుల కంటె పరిశ్రమలమీద ఎక్కువగాఆధారపడివుంది ఈ బడ్జెట్‌లో పరిశ్రమలకుగాను 8 లక్షల రూపాయలకంటె ఎక్కువగా కేటాయించబడలేదు. ఆంధ్రా పేపరుమిల్స్ క్రింద, సిరామిక్ యిండస్ట్రీస్ క్రింద యితర టూల్స్ అండ్ ప్లాంట్స్‌క్రింద 2 లక్షలు ఉపయోగించారు. అందుచేత ఈపద్దుక్రింద 8 లక్షలుకంటె ఎక్కువ ఉపయోగపడలేదు. ఇది చాలా విచారించతగ్గ విషయం. యంత్రములతో నిండియున్న ఈ యుగంలో ఈ సువిశాలమైన ఆంధ్రదేశంలో 8 లక్షలు మాత్రమే ఉపయోగించడం చాలా విచారకర మైన విషయం. ఎర్రమల, నల్లమల అనే కొండప్రాంతంలో సిమ్మెంటు

[illegible] చేయవచ్చు, అది ఆ ప్రాంత్యంయొక్క [illegible] [illegible] ఆర్థిక ప్రతిపత్తిని అభివృద్ధిచేయ [illegible] ఈ విధంగా అది చేయకపోవడం చాలా విచారించదగ్గ విషయం. [illegible] నల్లమల కొండప్రాంతంలో [illegible] అయితే అది రాజమండ్రిలో వృక్ష పేపరు [illegible] కలుగుతుంది. దేశంయొక్క ఆర్థిక [illegible] ప్రయత్నించకపోవడం చాలా దురదృష్ట [illegible].

Sri. G. SIVASANKARA REDDI :—అధ్యక్షా, మద్రాసు [illegible] ఉపన్యాసంలో చిత్తూరుజిల్లాలోని [illegible] మొదలైన ప్రాంతాలను తిరిగిసంపాదించేటట్లు ప్రయత్నంచేస్తామని చెప్పారు. బహుశా [illegible] ఆంధ్రప్రభుత్వం మద్రాసులో ఒక్కరోజుకూడా ఉండకుండా [illegible] ప్రయత్నాలలో succeed అయినందున, తెలవని [illegible] అక్రమంగా, సిగ్గుమాలి బళ్ళారిజిల్లాలోని ఎక్కువ ఆంధ్ర జనాభాగలట్టి [illegible] మోకఫిర్కాలతోపాటు బళ్ళారిజిల్లాలోని [illegible] అన్యాయంగా మైసూరులో కలుపుకున్నారు [illegible]. ఇలా అందరూ ఆంధ్రభూభాగాలను తమప్రాంతాలలో కలుపుకోవడానికి ప్రయత్నిస్తుండగా మనప్రభుత్వం ఈ బడ్జెటు ఉపన్యాసంలో ఆ విషయం ఏమీ ప్రస్తావించలేదు. కుక్కకాటుకు చెప్పు దెబ్బ అన్న రీతిగా దీనికి దగిన జవాబు చెప్పాలంటే శేలంజిల్లాలో ఉన్నటువంటి హోసూరు మొదలైన తెలుగుప్రాంతాలను, గుడియాత్తం మొదలైన ప్రాంతాలను మైసూరుస్టేటులో ఉన్నటువంటి తుమ్కూరు, చితాల్ దుర్గు, బెంగుళూరు, బళ్ళారిజిల్లాలో గల ఆంధ్రప్రాంతాలతోపాటు, కేంద్రమంత్రి శ్రీ K. C. Reddy గారి స్వస్థానము, కోలారు బంగారు గనులతోపాటు, కోలారుజిల్లా పూర్తిగా మన రాష్ట్రములో చేరేవరకూ ఆంధ్రుడన్నవాడు విశ్రమించకూడదని మనవిచేస్తున్నాను. ఆంధ్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రసంగంలో ఈవిషయం పేర్కొంటుందని ఆశించితిని. కాని అలాంటిది ఏమీ చేయలేదు. కనీసం మంత్రులు రిప్లయి యిచ్చేప్పుడైనా కాని ఈ విషయం గురించి గట్టిగా ప్రస్తావించెదరని ఆశిస్తున్నాను. ఇంతేకాక మైసూరు ప్రదేశ్ కు బార్డరులో ఉన్నటువంటి హిందూపురం, కదిరి, మడకశిర తాలూకాలలో ఉన్నటువంటి ప్రాంతాలవారికి

electricity ఇచ్చి, మన ప్రాంతంలో ఉన్న గ్రామాలకు మైసూరు మాతో కలిస్తే మేము electricity యిస్తాం అని ప్రచారం చేయడం జరుగుతున్నది. కాబట్టి మన ప్రభుత్వంకూడ వారికి electricity సప్లై చేస్తేనే కాని వారు మనలో కలిసేమార్గం లేదు. కాబట్టి ఇలా సప్లై చేస్తాం అని చెప్పి మన ప్రభుత్వంకూడ ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది. ఆ విధంగా ఒక statement యివ్వడమే కాకుండా వెంటనే చర్యతీసుకోవాలని చెపుతున్నాను. హిందూపురానికి మైసూరు కరెంటు కొన్ని సంవత్సరాల క్రిందనే వచ్చియుండిన్ని కనిసం 3 మైళ్ళ దూరంలో ఉన్న ఇటువంటి ప్రాంతాలకుకూడా electricity extension ఇవ్వలేదు. ఇది ప్రభుత్వము మిక్కిలి సిగ్గుపడవలసిన విషయం. కొన్ని చోట్లనైనా కనిసం హిందూపురం ఫిర్కా అంతకూ అయినా electricity extension యివ్వడానికి పూనుకోవాలని కోరుతున్నాను. హిందూపురం తాలూకా తాడికొండకు 3 మైళ్ళలోగల బాగేపల్లి వరకు electricity వచ్చివున్నది. కాన మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి బాగేపల్లినుండి electricity తాడికొండమీదుగా తెచ్చి, గోరంట్లలో ఒక power station నెలకొల్పితే, గోరంట్ల, చిలమత్తూరు, మహమ్మదాబాద్, బుక్కపట్టణం, కొత్తచెరువు ఫిర్కాలకు సులభముగా electricity సరఫరా చేయడానికి మిక్కిలి సులువుగా యుండును. కావున మన ప్రభుత్వం వారు మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి ఆయా ప్రాంతాలకు electricity extension యివ్వడానికి చర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. హిందూపురం తాలూకాలో సంజీవరాయపల్లె రైతులు పెన్నానదినుండి వాళ్ల చెరువుకు నీరు తెచ్చుకొంటున్నట్టి కట్టుకాలువకు ఆ గ్రామకరణం, అప్పుడున్న హిందూపురం తహసీలుదారు, అచ్చటిమైనర్ ఇర్రిగేషన్ ఓవర్‌సీయరు మరికయి, ఒక తప్పు సర్వేనంబరులో, రైతులకు చెడుపుచేయు దురుద్దేశ్యంతో, ఒక అడ్డుకట్టనుకట్టించి నీరురాకుండచేశారు. దానిమీద ఆ రైతులు గవర్నరుగారి దగ్గరనుంచి, సబ్ కలెక్టరుగారివరకు ఆ కట్ట సరియైన సర్వేనంబరులో కట్టాలని అర్జీలిచ్చుకొన్నారు. అప్పటి మద్రాసు రెవిన్యూ మంత్రిగా ఉన్నటువంటి మాణిక్యవేలు నాయకరు గారితో చెప్పినమీదట వారు కలెక్టరుకు ఉత్తరువుచేశారు. షుమారు ఒక సంవత్సరం క్రిందట కలెక్టరుగారు స్వయంగావెళ్ళి ఎన్‌క్వైరీచేసి ఈ అడ్డు తీసేస్తేకాని చెరువునీరు రావడానికి ఎంతమాత్రం దారిలేదని ఒక రిపోర్టు

పంపించారు. వానిమీద ప్రభుత్వంనుంచి ఎలాంటి ఉత్తరువులు ఇంతవరకు రాలేదు. దానిని రెవిన్యూబోర్డు ఆఫీసులో retired Minor Irrigation Supervisor శ్రీ ఆపతిరావు అనే ఆయన తన పలుకుబడి ఉపయోగించి ఆ అర్జీన్ని రాకుండా చేశారు. అని ఒక ఉత్తరముకూడా వచ్చినది. ఇలాంటి red tapism పెరగకుండా చూడమని కోరుతున్నాను.

ప్రతి విషయంలోను ఈ విధంగా అనవసరమైన కాలయాపన జరుగుతూ వుండగా ప్రజలు ప్రభుత్వంతో సహకరించడం కష్టం. దీనిని గురించి తక్షణమే ప్రభుత్వం చర్యతీసుకోవాలి.

కదిరి తాలూకాలో చౌడేపల్లెలో ఒక చెరువువుంది. 50, 60 సంవత్సరాలుగా దానిగట్లు తెగిపోయినందువల్ల చెరువు ఎండిపోయి ఎందుకూ పనికిరాకుండా పోయింది. కావున ఆ గ్రామం పూర్తిగా dry village గా నున్నది. దానిని restore చేయించమని ప్రజలు అధికార్లకు ఎన్ని అర్జీలు పంపుకున్నా తగిన చర్య తీసుకోలేదు

హిందూపురం తాలూకా కలగేరిలో ఒక చెరువువుంది. కట్టుకాలువ సరిగా లేనందున చెరువు సరిగా నిండక పంటదార్లకు దేమీ ఉపయోగ పడడం లేదు. దీనిని గురించి 2 సంవత్సరాలనుంచి ప్రజలు అర్జీలు పంపించినప్పటికి ప్రభుత్వం ఏమీ చర్యతీసుకోడం లేదు. మైనర్ యిరిగేషన్ పనులు మారుమూలల్లోవున్న గ్రామాలలో చెయ్యనంతవరకు ప్రభుత్వాన్ని వారు నమ్మజాలరని నాకు భయంగావుంది. దీనిని ప్రభుత్వం గమనించి Minor Irrigation sources ను తప్పకుండా వెంట వెంటనే అనగా వారి అర్జీలు వచ్చిన తర్వాత కొన్ని నెలలలో రిపేరు చేయించాలని మనవిచేస్తున్నాను.

హిందూపురం తాలూకా సూరప్పగుంటవద్ద షుమారు 80 బీద కుటుంబాలు 4 సంవత్సరాలక్రితం యిళ్ళు, గుడిసెలు కట్టుకుని వుంటున్నారు. 1 సం॥రం క్రిందట ఈ కరువుప్రాంతంలో వున్న యీ గుడిసెలను పడగొట్టి మల్బరీచెట్లు పెంచడానికిగాను కలెక్టరుగారు eviction ఉత్తర్వులు యిచ్చారు. ఇండియా గవర్నమెంటు నిర్వాసితులకుకూడా కష్టపడి గృహవసతి కల్పిస్తూ వుండగా, మన ప్రభుత్వం భూమిగాని, యిళ్ళుగాని లేక కూలినాలి చేసుకుని జీవించేవాళ్ళకు భూవసతి, యిళ్ళవసతి కల్పించకపోవడం అటుంచి వాళ్లు అంతకుముందు కట్టుకున్న యిళ్లనుండి వెళ్ల

గొట్టడం మంచిదికాదని నేను ఉమ్మడిరాష్ట్ర రెవెన్యూ మంత్రిగారైన శ్రీ మాణిక్యవేలు నాయకర్ గారికి చెప్పగా ఆయన stay orders యిచ్చారు. కాని సంవత్సరం దాటినా ఆ నిరుపేదలకు సదరు స్థలాలు పట్టాలమీద యిమ్మని రెవిన్యూ మంత్రిగారికి స్వయంగా చెప్పినా యింతవరకు దిక్కూ-మొక్కూ లేకుండాపోయింది. ఇటువంటి అవకతవకలు జరుగుతూవుంటే ప్రజలు ప్రభుత్వంతో సహకరించడం చాలాకష్టం. కాబట్టి ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri M. PENTANNAIDU:— అధ్యక్షా, నేను కొండ ప్రాంతంలో పుట్టినవాణ్ణి. నాకు మాట్లాడ్డం సరిగా తెలియదు. అందుచేత తప్పులుంటే క్షమించండి. ఆదిఆంధ్రులకు ఆంధ్ర రాష్ట్రానికి మీరు కృష్ణునివలె వున్నారు. అంటే ధర్మం ఎక్కడవుంటే అక్కడ న్యాయాన్ని చేస్తారని నా వుద్దేశ్యము. నేను ఆదిఆంధ్రులనుండి ఎన్నికయి వచ్చాను. కాబట్టి వాళ్ల కష్టసుఖాలు నాకు బాగా తెలుసు. వాటిని తెలియపరుస్తాను. కొండలమీద వుండేవాళ్ళందరూ ఆదిఆంధ్రులే. వాళ్ళకు కట్ట బట్ట, తిన తిండి లేకుండా పస్తులుపడివుంటున్నారు. వాళ్ళను ఉద్ధరించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. వాళ్ళను కొండలమీదనుంచి క్రిందికి దింపి, భూములు, ఋణాలుయిచ్చి, చదువులు చెప్పించి, అన్ని సౌకర్యాలు కలుగజెయ్యాలి.

శ్రీకాకుళంజిల్లా పాలకొండ తాలూకాలో సరిశీపట్నం ఏజెన్సీలో కొన్ని సౌకర్యాలు ఏర్పరిచామని చెపుతున్నారు. సంతోషమే. కాని గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో ప్రభుత్వం యేమీ పనులు చేయించలేదు. నూతులుమాత్రం కొన్ని త్రవ్వించారు. అన్నం లేకపోయినా నీళ్ళయినా త్రాగి బ్రతుకుతారని కాబోలు. స్కూళ్లుకూడా కొన్ని యేర్పాటు చేశారుగాని వాటిలోవి ధనికవర్గంవారి పిల్లలకు చదువులు చెప్తూ. కొండజాతులవారి పిల్లలకు యేమీ చదువులు చెప్పడంలేదు. కారణం ఏమంటే వాళ్ళకు చదువులుచెపితే వాళ్ళు విజ్ఞానవంతులై మనమీద ఎక్కుతారని కాబోలు. స్వతంత్ర భారతదేశంలో వాళ్ళకికూడా తగినవిధంగా విద్యాసౌకర్యాలు కల్గించి వాళ్ళుకూడా అందరితో బాటు బ్రతకడానికి వీలు కల్గించమని కోరుతున్నాను.

మాకు భూములు యిప్పించాలని, జమీందార్లనుండి ఫారెస్టు

Sri M. Pentannaidu] [10th March 1954

గారులనుండి రక్షించండని, చదువుసంధ్యలు చెప్పించండని, కొండవాళ్లు నాకు అర్జీలిచ్చుకున్నారు. వాటిని నేను ప్రకాశంపంతులుగారికి అందచేశాను. నేను వాళ్ళమధ్యనించి వచ్చిన వాణ్ణికాబట్టి మీరుకూడా వెళ్లి మా కష్టసుఖాలు అసెంబ్లీలోచెప్పి మమ్మల్ని ఉద్ధరించండని నన్ను అడిగారు. ప్రభుత్వానికికూడా పిటిషన్లు పెట్టుకున్నారు.

రిజర్వుఫారెస్టు భూములు సామాన్యంగా 3 సంవత్సరాలకు ఒకసారి కౌలుకు యిస్తూవుంటారు. వాటిని తీసుకున్నవాళ్లు వాటిని బాగు చేసి గంటె, జొన్న, వగైరా పంటలు పండిస్తూ వుంటారు. కాని వాళ్లని జమీందార్లు, ఫారెస్టుగార్డులు బాధపెట్టకుండా ప్రభుత్వం జాగ్రత్తతీసుకోవాలి. వ్యవసాయం చేసుకునేందుకు తగిన నీటి సౌకర్యాలు అక్కడలేవు. మున్నింకులగ్రామం, వలసగ్రామము దగ్గర ఒక ఆనకట్టకడితే ఎన్నో ఎకరాలభూమి సాగవుతుంది. ఆ విధంగా కట్టినందువల్ల అక్కడభూములు అభివృద్ధి పొందడమేకాకుండా కొండజాతులవాళ్లకు సహాయంచేసిన వారవుతారు. ఏలువాలుపేటనుంచి నీలకంఠపురంవరకు ఏజెన్సీప్రాంతాల మీదుగా ఒకరోడ్డువేస్తే అక్కడిప్రజలు పట్టణానికివచ్చి వాళ్లుకూడా నాగరికత తెలుసుకుని పైకివస్తారు. ఇప్పుడు మనమంటే వాళ్లకు చాలా భయం. మీవంటివారువస్తే వాళ్లు కొండమీదికి పారిపోతారు. కాబట్టి వాళ్లుకూడా మనుష్యులే అని మనకువలెనే వాళ్ళూ బ్రతకడానికి సౌకర్యాలు కలుగజెయ్యాలని నా మనవి.

మా ప్రాంతంలో కోఆపరేటివ్ సొసైటీలను స్థాపించాలి. అచ్చట ఏమీ తెలియని కొండజాతి వారివద్ద ఒక కుంచంధాన్యం 1 రూపాయి వుంటే 4 రూపాయిలకు అమ్మే సాహు కార్లు ఉన్నారు. వారు అలాగే 5 సార్లు అప్పు ఇచ్చి ఆ సావుకార్లు అడబ్బు యిమ్మని వారిని అడగడం. వాళ్లదగ్గర డబ్బులేకపోతే, వాళ్ల దగ్గరవున్న బండో తెప్పాలో, పశువునో అన్యాయంగా తీసుకుని పోతున్నారు. ఇలాగ అన్యాయం జరగకుండా ఆ ప్రాంతములలో కోఆపరేటివ్ సొసైటీలను స్థాపించి వారికి అన్ని వస్తువులను కంట్రోలు ధరలకు సరఫరాచేసి వారికి తోడ్పడాలని ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

Sri D. RAMABRAHMAM:— అధ్యక్షా, ప్రస్తుతం నూతన ఆంధ్రరాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులైన విశ్వనాథంగారు మనయెదుట

ప్రవేశపెట్టియున్న ఆయవ్యయ పట్టికను బలపరుస్తున్నాను. 1954-55 సంవత్సరమునకు ఈ బడ్జెట్ను [illegible] ఉద్దేశ్యం, [illegible] ఈ బడ్జెటు ప్రవేశపెట్టిన [illegible] పూర్వస్థానికి [illegible] సామాన్యులకు పన్నులభారము పడకుండా [illegible] పుష్కలంగా [illegible] పెద్దపెద్ద [illegible] చాలావరకు అదనపు పన్నులు విధించుటకు. [illegible] పంటలపైన కూడా అదనపు పన్నులను వేయుటకు [illegible]. వాణిజ్యపు పంటలపై పన్నులు వేస్తున్నందుకు [illegible] విమర్శిస్తున్నారు. ప్రజాసామాన్యంపై పన్నులభారం [illegible] ములపైన, యింకా డబ్బున్నవారిపైన పన్నులు [illegible] ప్రకటించి [illegible] దానికి వ్యతిరేకించడం చాలా శోచనీయం. [illegible] ప్రజలకు వైద్య విద్యా సౌకర్యములు, యితర సౌకర్యములు [illegible] పన్నులభారం ప్రజలపైన పడకతప్పదు. ఆ పన్నులభారం [illegible] ప్రజలపైన పడకుండా డబ్బువున్నవారిపైననే [illegible] వారు సూచనలు చేశారు. వారుకూడా చాల అనుభవము [illegible] మాత్యులు. వారికికూడా తెలుసును. పేద ప్రజానీకంపైన పన్నులు పడకుండా చూస్తున్నందుకు వారిని తప్పక అభినందించవలసియున్నది. ప్రభుత్వంవారు ఇరిగేషన్ స్కీములకు, విద్యుచ్ఛక్తి స్కీములకు మొత్తం 1018.85 లక్షల రూపాయలను కేటాయించినట్లు, ఈ బడ్జెట్ లో సూచింపబడినది. ఇందులో Irrigation పనులకు 336.26 లక్షలు, విద్యుచ్ఛక్తికి 524.08 లక్షల రూపాయలు కేటాయించారు. ఇంతవరకు సామాన్యంగా పెద్దపెద్ద Irrigation schemeలు గాని, విద్యుచ్ఛక్తి స్కీములుగాని మా చిత్తూరు జిల్లాలో చేయుటకు సూచింపబడలేదు. అసలు చిత్తూరు జిల్లాలో పెద్దపెద్ద ప్రణాళికలను యింతవరకు అమలు జరపలేదు. ఈ బడ్జెటులోకూడా సూచించలేదు. కాళహస్తిలో స్వర్ణముఖనదిమీద ఆనకట్టకట్టే ప్రణాళికను ఈ బడ్జెటులో మా ప్రభుత్వం వారు సూచించినదిలేదు. అవిభక్త మద్రాస్ రాష్ట్రంలో [illegible]తో కూడా కలిసి sanction చేయించినదే. అంతేగాని ఆంధ్రప్రభుత్వం వారు క్రొత్తగా మొదలుపెట్టినదిమాత్రం కాదు. ప్రతిపక్ష సభ్యులంతా ప్రభుత్వం, ప్రభుత్వపక్షంలోనున్న సభ్యులకే ఎక్కువగా పనులు చేస్తోంది అన్నారు. కాని అలాగ జరగడంలేదు. నా నియోజకవర్గంలో minor

Sri D. Ramabrahmam] [10th March 1954

irrigation పనులు సరిగా జరుగుటలేదు. చెరువుల మరమ్మత్తులు, minor irrigation పనులు చాలా ఎక్కువగా చేయవలసియున్నది. ప్రభుత్వంవారు minor irrigation పనులకు కాక, పెద్దపెద్ద ప్రణాళికలకొరకే ఎక్కువడబ్బు ఖర్చుచేస్తూ వాటిపైననే ఎక్కువ శ్రద్ధ చూపుచున్నారు. ప్రస్తుత బడ్జెటులో పెద్దపెద్ద ప్రణాళికలకుగాను 336.26 లక్షల రూపాయలు కేటాయించినది. ఈ minor irrigation projects విషయమై ప్రత్యేకంగా ఒక supplementary Budget లో ఏర్పాట్లు చేయాలని నేను ప్రభుత్వంవారిని కోరుతున్నాను. 1937 వ సంవత్సరంలో మద్రాసురాష్ట్ర Public Works మంత్రిగారైన యాకూబ్ హుస్సేన్, Palar Basin rules ను రద్దుచేయాలని, దానిని రద్దు చేస్తేనేగాని ఆ పాలారునది మా చిత్తూరు జిల్లాలో సద్వినియోగపడదని చెప్పారు. ఇన్నాళ్ళు మద్రాసు రాష్ట్రంలో ఉన్నందువల్ల దీనిని రద్దుచేయు అవకాశం మాకు దొరకలేదు. ఆంధ్రప్రభుత్వం వచ్చిన తరువాతనైనా Palar Basin rules ను రద్దుచేయుటకు వీలుండునని అనుకున్నాము. కాని ఆంధ్రప్రభుత్వం వచ్చి 6 మాసములైనా, మన ప్రభుత్వం Palar Basin rules ను రద్దుచేసి, పాలారు నదీజలాలను మేము ఉపయోగించుకొనే అవకాశం కల్పించుటకు ఏమీ చర్యలు తీసుకొనలేదు. దానిని రద్దుచేయాలని చెప్పి క్రిందటి బడ్జెటు సమావేశంలోకూడా చెప్పియున్నాను. దీనివిషయమై యింతవరకు చర్యలేసుకొని ఉత్తర్వులు జారీచేయనందుకు నేను చాలా వ్యసనపడుతున్నాను. శ్రీనివాసయ్య ఒడ్డుదగ్గర ఆనకట్టను repair చేసి ఆ నీటిని చెరువులకు మళ్ళించినట్లయితే అక్కడి ప్రదేశమంతా సస్యశ్యామలంగా పంటలు పండుతాయి. ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుంది. 1937 వ సంవత్సరంనుంచి దీనికి agitation జరుగుతున్ననూ, యింతవరకు దీనిని రద్దుచేయటం జరగలేదు. ఈ బడ్జెటులో కూడా Palar Basin rules ను రద్దుచేసే విషయమై ప్రస్తావించనందుకు చాలా విచారిస్తున్నాను. దీనిని రద్దుచేసినట్లయితే మా చిత్తూరు జిల్లాలో చాలా భూములు సాగులోకి వస్తాయి. దానిని రద్దుచేసే విషయమై పునరాలోచించి వెంటనే దానిని రద్దుచేయుటకు తగు చర్యలను తీసుకోవలయునని ప్రభుత్వంవారిని కోరుతున్నాను. ప్రతిపక్ష సభ్యులు ఊరికే ప్రభుత్వం ప్రభుత్వపక్ష సభ్యులకే పనులు చేసేస్తున్నారని అపోహపడుతున్నారు. అది నిజముకాదు. నా నియోజకవర్గంలో కూడా ప్రభుత్వం ఏమీ పనులుచేయలేదు అని నేను మనవిచేసుకొంటున్నాను.

ఈ పాలార్ నదిలోని నీరు, వర్షపు నీరు సాగుభూములకు ఉపయోగించకుండా ఎక్కువగా సముద్రంలో కలుస్తున్నది, కాబట్టి ఆ నీరు నిల్వయుంటే కొన్నివేల ఎకరాలు సాగుక్రిందకు వస్తాయి. supply channel ను త్రవ్వి ఏర్పాటు చేసి, పాలారుకు ఆనకట్ట కడితే, అక్కడ 2 వేల ఎకరములకు సాగునీరు లభించడానికి అవకాశం వుంది. అందుచేత ఆ ప్రదేశంలో ఒక ఆనకట్ట కట్టవలయునని ప్రభుత్వమును కోరుచున్నాను. Palar Basin rules ను రద్దుచేయడానికి ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకోవలయునని మనవి చేస్తున్నాను. ఇక విద్యుచ్ఛక్తి విషయంలో విద్యుచ్ఛక్తిని ప్రస్తుతం 63 వేల చదరపుమైళ్ళ విస్తీర్ణముగల ప్రదేశమునకు సరఫరాచేస్తున్నారు. ఇపుడు ప్రస్తుతం 39,100 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిమాత్రమే ఉత్పత్తి అగుచున్నది. 1955 వ సంవత్సరంనాటికి 46,600 ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి అవగలదని, 1967 వ సంవత్సరంనాటికి 101,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తుందని చెప్పి బడ్జెటులో సూచింపబడియున్నది. పల్మనేరు లోను, చిత్తూరునుండి, దండిపుత్తూరువరకు చేరు కున్న విద్యుచ్ఛక్తిని పొడిగించడానికి ఆ స్కీములు 1952-53 సంవత్సరం లోనే sanction అయినవి. ఇంతవరకు sanction అయి తరువాత కూడా పని ప్రారంభంచేయలేదు. వెంటనే పనులు సాగించుటకు ప్రయత్నించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri S. VENKATA RAO:—అధ్యక్షా. ఇప్పుడు ఆర్థిక మంత్రి గారు దాదాపు 3 కోట్ల రూపాయిల లోటు బడ్జెటును మనముందు పెట్టారు. ఈ ఆర్థిక మంత్రిగారే మనం ఉమ్మడి రాష్ట్రంనుంచి విడిపోవాలి అని వాదోపవాదాలు జరిగినసందర్భంలో వారిచ్చిన స్టేటుమెంటును చూస్తే ఆంధ్రరాష్ట్రం లోటు రాష్ట్రం కాదని, దాని ఆదాయం సరిపోవడమే కాకుండా ఇంకా ఎక్కువగా వుంటుందని చెప్పినట్లు జ్ఞాపకం. అదే ఆర్థిక మంత్రిగారు ఈరోజున ఆంధ్రరాష్ట్రం లోటు బడ్జెటు అని, మూడుకోట్లు రూపాయిలు లోటు చూపించారంటే మనం ఆశ్చర్య పడవలసిన విషయమే. కాని మనం ఈ ప్రభుత్వవిధానాలను తెలుసుకుంటే మనం అంతగా ఆశ్చర్య పడవలసిన పనేమీలేదు. ఈ ప్రభుత్వం జమీందారులను కోటీశ్వరులను రక్షించేటువంటి ప్రభుత్వమేకనుక అది చేసేటువంటి పనులు, ఉపకారాలు ఆ వర్గాలకు సంబంధించేవుంటాయి కాని పేదవర్గానికి

సంఘ ధించిన్నుండిన అనే విషయాన్ని తెలుసుకుంటే ఆశ్చర్య పడవలసింది ఏమీలేదని నేను అభిప్రాయపడుతున్నాను ఈ ప్రభుత్వం ఎట్లా జమీందారులను రక్షిస్తుందో, ఏరకంగా కాపాడుతుందో ఒక ఉదాహరణ చెబుతాను. ఈ బడ్జెట్‌లో జమీందారులకు రు. 20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి అని సూచించడం జరిగింది, అయితే ఇప్పుడు అసలు లోటు బడ్జెటుగావుండి మన కార్యక్రమాలను సాగించడానికి అవరోధాలువున్నప్పుడు ఈజమీందారులకు, 20 లక్షల రూపాయిలు నష్టపరిహారం ఇవ్వకపోతే ప్రమాదం ఏమి? అని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ నష్టపరిహారం ఇవ్వకపోతే జమీందారులు నష్టలుపడి చచ్చిపోతారా అని అడుగుతున్నాను. దీనికి రెవెన్యూ మినిస్టరుగారు మొన్న ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 15 సంవత్సరాలలో ఎలాగా కమ్యూనిస్టులు పరిపాలనలోకి వస్తారు, వారువచ్చినాక నష్టపరిహారంమాకు ఇవ్వరు కనుక ఇప్పుడే ఇవ్వాలి అని ఆయన చెప్పినారు. ఈ విషయాన్ని బట్టిచూస్తే ఏపద్ధతుల్లో ప్రభుత్వ విధానాలు నడుస్తున్నాయో అర్థం వుతుంది. మనం ఏరకంగా ఈ లోటును పూడ్చాలి అంటే రాష్ట్రంలో మద్యపాననిషేధాన్ని రద్దుచేసి ఈ లోటును పూడ్చుకోడానికి అవకాశంవున్నది. దీనివల్ల లోటుపూడడమే కాకుండా మన బడ్జెట్టుకు సరిపోయి యింకా మిగులుతుంది. రాష్ట్రంలో పూర్వం దీని మీద ఆదాయం 5 కోట్ల రూపాయిలు వస్తుంటే 19 లక్షలు మాత్రమే ఖర్చువుండేది. ఇప్పుడుచూస్తే దీనివల్ల 11 లక్షల రూపాయిలు ఆదాయంవస్తూంటే 31 లక్షల రూపాయిలు ఖర్చు అవుతోంది. దీనినిబట్టి చూస్తే ఈ దండుగమారి పద్ధతులను అనుసరించి లోటు బడ్జెటును తెచ్చి అదనపు పన్నులువేసి రైతాంగాన్ని క్రుంగతీసే పద్ధతులవల్ల ఆంధ్రరాష్ట్రానికి ఏమాత్రం శ్రేయస్కరంకాదని విజ్ఞప్తిచేస్తున్నాను, ఇంకొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రిగారు మద్రాసులో మనకు వుండే ఆఫీసులకు నెలకు రు 11,609 లు అద్దెగా ఇస్తున్నాం అని చెప్పారు. అందుచేత నావిజ్ఞప్తి ఏమిటంటే ఈ ఆఫీసులను సాధ్యమైనంత త్వరలో ఇక్కడకు తీసుకువస్తే ఆంధ్రదేశంలో వుండే భవనాలను స్వాధీనంచేసుకుంటే కొంతడబ్బు మిగిలి మనకు సరిపోతుందని నా అభిప్రాయం. కాని ఈవిషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అనిమాత్రమే చెబుతున్నారు ఈ ఆఫీసులను తరలించడానికి ఎన్ని సంవత్సరాలుకావాలో, ఎంతకాలం ఆలోచిస్తూ వుండాలో నాకు బోధపడడంలేదు. రంగారెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆలోచిస్తోంది,

ఆలోచిస్తోంది అని మాత్రమే చెప్పారు. ఇంతేకాంటే ప్రభుత్వం తరఫున మాట్లాడేవారు concrete గా చెప్పేది ఏమీ కనిపించడంలేదు.

ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అంటున్నారే, మన దేశానికి స్వతంత్రం వచ్చి ఎన్నాళ్లైయినది ? మనదేశం స్వాతంత్ర్యం సంపాదించి ఎన్నాళ్లైయినది ? ఈనాటికి ఎన్నివిషయాలలో వారు ఉద్ధరించారు ? మనభారతదేశంమంచి పెద్ద పాలేపేట ప్రభుత్వంచిందిమనవాళ్లలో మనం చూస్తూవున్నాం. దీనినిబట్టి చూస్తే అసలు ప్రభుత్వానికి పాలించే శక్తిలో లోపం వున్నదని స్పష్టమవుతుంది. ఈ ప్రభుత్వానికి మూల గాదాలం ఈలోటు బడ్జెటు తప్పక వస్తునేవుంటుందని, ప్రజానీకానికి ఏమీ సహాయాలు చేయలేము అనే విషయం అర్థం అవుతుంది. హరిజనాభ్యుదయానికి ప్రభుత్వం 56 లక్షల 20 వేలు కేటాయించింది. ఇందులో, నాకు కనిపించేది ఏమిటంటే, మూడవ వంతు ఆఫీసర్ల జీతాలకే పోతుంది. ఇంక అందులో రెండవంతులు మాత్రమే మిగులుతుంది. ఇంక దీనితో హరిజనులకు ఏమి చేస్తారనేదానికి ఒక ఉదాహరణ చెబుతాను. 1945వ సంవత్సరంలో కాకినాడ తాలూకాలో గొల్లపూడి గ్రామంలో హరిజనులు ఇండ్లస్థలాల గురించి ఒక పిటీషను పెట్టుకున్నారు. మేము డబ్బుపెట్టుకుంటాం అనిచెప్పారు. సొమ్ము రెండు దఫాలుగా చెల్లించినా ఈ నాటికికూడా హరిజనులకు ఆ ఇండ్లస్థలాలు రాలేదు. అంటే ఈ ప్రభుత్వం హరిజనులకు చేసిన సహాయం ఏరకంగావున్నదో అర్థమవుతుంది. గొట్టిముక్కల రామారావుగారు మాట్లాడుతూ, హరిజనులకు కేటాయించిన సొమ్ములోని అర్థ సం॥లో మొత్తం 20 లక్షలు రూపాయిలు surrender చేశారు అని చెప్పారు. దీనినిబట్టిచూస్తే హరిజనుల విషయంలో యెంత అశ్రద్ధచూపుతున్నారో బోధపడుతుంది. ఇండ్లస్థలాలగురించి హాస్టల్సుగురించి ప్రభుత్వం అవలంభించే విధానంవల్ల హరిజనులకు ఏలాగు నష్టం కలుగుతుందో యీ దిగువ ఉదాహరణమువల్ల అర్థం అవుతుంది. కాకినాడతాలూకా శీల గ్రామంలో హరిజనులు బైటకు పోడానికి బాట ఏర్పాటుచేయడానికి కొన్ని సంవత్సరాలుగా యెన్నోసార్లు పిటిషన్లు పెట్టుకుంటే అదికూడా యింతవరకూ శాంక్షను కాలేదు. హాస్టల్సు విషయంచూస్తే ఇందులో జరిగే అన్యాయాలు అన్నీ మా side నుంచి సభ్యులు అనేకసార్లు చూపించారు. వాటిని ఈ ప్రభుత్వంగుర్తుకు తీసుకోకుండా వున్నది. మరొక విషయం చెబుతాను. కోరంగి ప్రాజెక్టుక్రింద 18 లక్షలు ఖర్చుపెట్టి

కాలువలు త్రవ్వించారు. వరదసమయంలో కాలువగట్లు అన్నీ కొట్టుకు పోయాయి. ఈ బడ్జెటుచూస్తే ఒకచోటమాత్రం దానికై 3 వేల రూపాయిలు కేటాయించబడింది. 18 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అన్ని యేర్పాట్లు చేసినతర్వాత వరదవచ్చి కొట్టుకుపోయినవాటిని రిపేరు చేయుటకు 3 వేలు మాత్రమే కేటాయించడంవల్ల కొన్ని సంవత్సరాల వరకు అచ్చటిభూమి సాగులోకి రాకుండా పోతుంది. ఈ కోరంగి ప్రాజెక్టు పూర్తిచేస్తే రాబోయే సంవత్సరంనుంచి పంటలు బాగాపండి ఆదాయం కూడా ఎక్కువ రావడానికి వీలువుంటుంది. ఏలేరు రిజర్వాయరు గురించి అక్కడ రైతాంగం ప్రభుత్వానికి మెమొరాండం పంపించారు. ఒక సందర్భంలో సంజీవరెడ్డిగారికి కూడా రిప్రెజెంటుచేయగా ఏలేరు రిజర్వాయరు ఎస్టిమేట్లువగైరా తయారుచేయుటకు కొంతధనాన్ని కేటాయించామని చెప్పారు. కాని బడ్జెటులోచూస్తే దానికిమాత్రం ఏమీ కేటాయించినట్లు కనిపించడం లేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని శాని చేయాలి అని విన్నవిస్తున్నాను.

Sri S. NARAYANAPPA:—అధ్యక్షా, ఇప్పుడు మనఆర్థిక మంత్రిగారు 1954-55 బడ్జెటును ప్రతిపాదించినారు. ఇటు ప్రభుత్వపక్షం నుంచి కొందరు అటు ప్రతిపక్ష సభ్యులు బడ్జెటును కొంతవరకు విమర్శించినారు. మరికొంతమంది సభ్యులు సూచించినటువంటి సూచనలు నేటిదీ ప్రభుత్వం పాటించనందుకు కొంతవరకు యీ పద్ధతిని గర్హించినారు. అటు ప్రతిపక్షంవారు బడ్జెటు సందర్భములో తమతమ వుపన్యాసములలో సూచించిన విధానములు అమలుజరగనందుకు తీవ్రంగా విమర్శించినారు. మద్యపాన నిషేధం తొలగించి తద్వారావచ్చే ఆదాయం ప్రాజెక్టులకు విద్యాభివృద్ధికి వుపయోగించమని సూచించారు. ఈ సలహా సమంజసమైనదికాదు. అయితే యిది లోటుబడ్జెటు. నిజము. అంటే వచ్చే ఆదాయంకంటె ఖర్చుపద్దులు ఎక్కువగా వున్నాయి అన్నమాట. దాని అర్థమేమిటంటే రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలువేసి, వాటి నిర్వహణకు తగిన చర్యలు తీసికొని ముందుకు పోతున్నారని భావించవలసివుంది. ఎందుకంటే సాహసించి వచ్చే ఆదాయంకంటె, హెచ్చుగా ప్రాజెక్టులకు యితర అభివృద్ధి పథకములకు ఖర్చులుపెట్టి మన ప్రభుత్వం చాల వుత్సాహంగా ముందుకువచ్చి ప్రజలలో ఒక నూతన వుత్సాహాన్ని, వికాసాన్ని

కలిగిస్తున్నమాట నిజము. ఇక ప్రభుత్వానికి కొన్ని సలహాలు యివ్వ దలచినాను. వెనుకబడిన జాతుల అభివృద్ధికి స్కాలరషిప్పులకుగాను, ఇతర సహాయములని చెప్పండి, దాదాపు బడ్జెటులో 2 లక్షల 91 వేలు కేటాయించినట్లు కనిపిస్తుంది. ఈ డబ్బు చాలా స్వల్పము. ఇదివరలో ఆరు మాసముల బడ్జెటు సందర్భములో వీరి అభివృద్ధికి ప్రభుత్వం చాలినంత శ్రద్ధచూపడంలేదని సూచించాము. ఈ వెనుకబడిన జాతులవారు రాష్ట్రం మొత్తంమీద నూటికి 60 మంది వున్నారని ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా శోచనీయంగా వున్నది. వెనుకబడిన జాతులవారి అభివృద్ధికి యింత స్వల్పమొత్తం కేటాయించడం భావ్యంకాదు. ఎందరో వెనుకబడినజాతుల విద్యార్థులకు వేతనాలు మంజూరుకాక నానాబాధలు పడుతున్నసంగతి ప్రభుత్వపు దృష్టికి తీసికొనివచ్చినాము. తగిన చర్యలు యింతవరకు జరగ లేదు. గడచిన ఆరుమాసముల బడ్జెటు సమావేశ సందర్భములో వెనుక బడిన జాతులక్రింద రాయలసీమ సెట్టిబలిజీలను చేర్పించి వారికి విద్యా వేతనముల సహాయం లభింపచేయాలని మనవిచేసితిని. ఆర్థికమంత్రిగారు వారి వుపన్యాసంలో దీనిగురించి ఆలోచిస్తాం, తప్పక చేరుస్తామని చెప్పారు. కాని యింతవరకు రాయలసీమ సెట్టిబలిజీలు కష్టాలుపడుతూ వున్నారు. హైస్కూలు విద్యార్థులకు కూడా విద్యార్థివేతనాలు యిచ్చే సౌకర్యం ఏర్పాటు చేయవలయును. ఈ శెట్టిబలిజి విద్యార్థులు పరీక్షఫీజులు కట్ట లేక హైస్కూలు, కాలేజి చదువులు చాలమంది మానుకున్నారు. ఇప్పటి కైన యీ బాధను గమనించి రాయలసీమ సెట్టిబలిజీలను వెనుకబడిన జాతులలోచేర్చి వారికి ప్రభుత్వం వచ్చే జూన్ నెలనుండి అయినా సహా యం చేయాలని కోరుతున్నాను. తరువాత చేనేత కార్మికుల సంగతి చూద్దాము. 20 లక్షల రూపాయలు కో-ఆపరేటివ్ సొసయిటీలలో నిలువవున్న గుడ్డలను కొనుటకు కేంద్రప్రభుత్వంనుండి వచ్చిన సెస్సునిధి నుండి కేటాయించారు. దీనివల్ల సొసయిటీలకు మాత్రం కొంత సౌక ర్యము కలుగుతుంది. ఈ పని అయిన యింతవరకు ఆచరణలోనికి రాలేదు. ఆంధ్రదేశంలో దాదాపు 20 లక్షలమందిజనాభా చేనేతవా రున్నారు. సుమారు 660 సొసయిటీలు వున్నాయి. దాదాపు 3 లక్షలు మగ్గాలుపని చేస్తున్నాయి. 1/3 భాగము మగ్గాలవారు సొసయిటీలలోచేరి నారు. మిగతవారు 2/3 భాగము మగ్గములుగల సంఖ్యబయటవున్నారు. బయటవున్న చేనేతవారి గుడ్డలు అమ్ముడుపోవడంలేదు. మార్కెట్లులేక

మిక్కిలి బాధపడుచున్నారు. కారణమేమిటంటే కేంద్రప్రభుత్వంవారు ఎక్కువధరకు నూలు సప్లయిచేస్తున్నారు. అందువల్ల మిల్లుబట్టల పోటీకి చేనేతగుడ్డలు నిలబడలేకపోతున్నాయి. గృహపరిశ్రమగా పని లేక మద్రాసు కర్నూలుగల నూలు తయారుచేయు యంత్రములు బొంబాయి రాష్ట్రములో అనుకూలపరచినవిధముగా నూలుతయారుచేసే యంత్రాలు యీ రాష్ట్రములో అమలుజరిపితే సరసమైన ధరలకు నూలులభించి గుడ్డల ధరలుతగ్గి మార్కెట్లో మిల్లుగుడ్డల పోటీకి నిలువగలవు. సొసయిటీల దగ్గరనుంచి నిలువగుడ్డలు కొనివేసినంతమాత్రాన యీవృత్తికి రక్షణ కలుగదు. Collective weaving centres పెట్టండి. గంజికేంద్రములు పెట్టడంతో యిప్పుడు ప్రభుత్వంవారే నేరుగ నూలుసరఫరాచేసి, తయారైన గుడ్డను ప్రభుత్వంవారే కొనుపద్ధతి అమలుపరచిన, పనిలేనివారందరికి పనికలుగును. ఈ విధానము అమలుజరపవలయునని విజ్ఞప్తి చేస్తున్నాను. గంజికేంద్రాలకు లక్షలకొలది డబ్బువెచ్చించేబదులు collective weaving centres పెట్టి యీ చేనేతవృత్తిదారులను ప్రస్తుతపు చిక్కులు, యిబ్బందులనుండి తొలగించాలని మనవిచేస్తున్నాను. ఈ చేనేత పరిశ్రామికుల పిల్లలకు హైస్కూల్సు, కాలేజీలలో వుచిత విద్యాసౌకర్యములు కల్పించవలయును. వారి పిల్లలకు, పుస్తకాలు గుడ్డలు కొనుక్కొనుటకు స్కాలర్‌షిప్పులు యిప్పించి యిబ్బందులు తొలగించాలని కోరుతున్నాను. ఈ చేనేత పారిశ్రామికులను కనికరించి వారికొరకు రాష్ట్రప్రభుత్వం కొన్ని ప్రణాళికలువేసినారు. కాని ఇవి వారి భుక్తిసంపాదనకోసరం నేరుగ వుపయోగపడడంలేదు. చేనేతగుడ్డలపై అమ్మకం పన్ను తొలగించినందుకు ప్రభుత్వంవారి చర్య అభినందించుచున్నాను. తరువాత వైద్యసౌకర్యం విషయంలో, మాగ్రామం ఉరవకొండలో L. F. Dispensary ఒకటివున్నది. అయితే యిప్పుడు అక్కడ పని చేయు గవర్నమెంటు డాక్టరును తీసివేసి ఆ స్థానములో L. M. P. డాక్టరును వేయుటకు ప్రభుత్వంవారు Special Officer గారు వ్రాసిన రిపోర్టును ఆమోదించినారని వాధిగ తెలియుచున్నది. జిల్లాబోర్డు పరిపాలన స్పెషల్ ఆఫీసరుగారి పరిపాలనక్రిందకి రాగానే ఈ విషయమై గవర్నమెంటు డాక్టరును తీసివేసి L. M. P. డాక్టరును వేయడానికి గవర్నమెంటుకు సిఫారసుచేశారని తెలియుచున్నది. అందుకు Director of Medical Services ఆమోదించి ప్రభుత్వం ఆమోదానికి పంపగా

ప్రభుత్వంవారు ఏవిధమైన ఆలోచన చేయకనే ఉత్తరువ్రులు పంపినారు. ఈచర్య సరికాదు. వెంటనే ప్రభుత్వంవారు పునరాలోచనచేసి యీచర్య మాన్పించి ప్రజలకు వైద్య సౌకర్యములు యథావిధిగా జరుగునట్లు చూడవలయును.

ఈ విషయంలో లెక్కలేనన్ని విజ్ఞప్తులు అప్లికేషన్లు ప్రభుత్వానికి పంపించినాము. విచారిస్తాం అన్నారు. తరువాత యీ L. M. P. డాక్టరును వేయడానికి ఉత్తరువులిచ్చారు. నేమిచ్చిన సలహాలు బుట్టలోకి పోతున్నాయి. ఇట్టిచర్యలు తీవ్రముగ నిరసించవలసివస్తుంది. ఉరవకొండ అనంతపురంజిల్లాలో ముఖ్యమైనపట్టణం ఉరవకొండ, గుత్తి, కళ్యాణదుర్గం తాలూకాల రైతుల స్థితిని అభివృద్ధి చేయించాలని కోరుతున్నాను. తక్కావిరుణాల కంతులు, జీవనభృతి ఋణములు వసూళ్ళు నిలుపుదల చేయించాలని మనవిచేస్తున్నాను. వెనుకబడినజాతుల విద్యార్థులకు సౌకర్యాలు చాలస్వల్పము. కనీసం 5 లక్షలయినా 54-55 బడ్జెట్లో కేటాయించవలయునని మనవిచేస్తున్నాను. రాయదుర్గంనుండి కళ్యాణదుర్గం, కంబదూరు, యితర గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా వెంటనే జరిపించవలయును. ఈతాలూకాలో ఎర్ర నేలభూములు ఎక్కువ. బావుల ఆసరాక్రింద వ్యవసాయము చాలహెచ్చు. అందువల్ల విద్యుచ్ఛక్తి సరఫరా అత్యవసరం. ప్రభుత్వవారు గమనించి తగినచర్యలు వెంటనే జరపవలయును. భైరవానితిప్ప ప్రాజెక్టును, మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి, వారి అనుమతిపొంది, యీసంవత్సరం పని ప్రారంభమగునట్లు శ్రద్ధవహించవలయునని విజ్ఞప్తి చేయుచున్నాను.

Sri K. PATTABHI RAMAIAH :— అధ్యక్షా, ఆనాడు ఒక సందర్భములో ప్రకాశంపంతులుగారు రాజ్యాంగచట్టము తయారు చేసినపుడు అంబేద్కర్ నుద్దేశించి, యిది బహు త్యాగాలుచేసిన భారతీయులకుపయోగిస్తుందాఅనిఅన్నానున్నారు. ఈనాడట్టినున ప్రకాశంపంతులు గారు యీ బడ్జెటును చూచినపుడు అట్టిప్రశ్న వేసుకున్నారా? అయినట్టయితే ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకోడానికి ఆంధ్రప్రజలు కారకులు మనమేమి చేస్తావనిపించింది. ఇదివరకున్న ధోరణిలో మార్పేమీలేదు. రాష్ట్రానికని ఏదో కొంతడబ్బు కేటాయించారు. అది ప్రజలకు పోతుందా లేక కొంతమంది మధ్యవర్తుల చేతులలో పడుతుందా? ఏ ప్రాజెక్టు విషయములో తీసుకున్న ప్రతిదానికి డబ్బు మధ్యనుండే కొద్దిమంది

Sri K. Pattabhi Ramaiah] [10th March 1954

కంట్రాక్టర్లపరము, దలాలీలపరము, లంచగొండి ఉద్యోగులపరమైపోతున్నది. ప్రజలకు యీ డబ్బు అందుటలేదు. Budget లో ఖర్చుపెట్టేది ప్రజలకు వెళ్ళినట్లయిన బాగుండేది. ప్రజల సహకారము పొందడానికి యీ బడ్జెటు ఏమాత్రము కృషిచేయడము లేదు. పన్నులువేసి ప్రజలను సంతృప్తిపరచడంకల్ల. కొద్దిమందిస్వార్థపరులు లాభాలు దండిగ పొందవచ్చు కాని, అక్కడి ప్రజలయొక్క అవసరాలను పరిష్కరించలేరు. ప్రజల తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలంటే ప్రజల సహకారము కావాలి. యీరోజున Department ల ద్వారా సాగించే development scheme లు Community Projects పెట్టుతున్నారు. ప్రాంతీయ విభేదాలతో యీ projects ను పెట్టుతున్నారని కొందరు సభ్యులు చెప్పారు. రామచంద్రాపురంలో పెట్టిన ప్రాజెక్టు 242 గ్రామాలకు ఉపయోగపడాలని ఉద్దేశింపబడినది. దీనివల్ల అక్కడ యేకొద్ది గ్రామాలకుతప్ప మిగిలిన గ్రామములకు ఉపయోగములేదని మనవిచేస్తున్నాను. పార్టీ పక్షపాతదృష్టితో యీపనులు సాగుతున్నవంటే చాల విచారింపవలసియున్నది. విశాలాంధ్రరాష్ట్రాన్ని సాధించదలచిన ప్రజలను యీవిధముగా తృప్తిపరుస్తామా? Budget అంటే పట్టి అంకెలుకాదు. ప్రతిదానికి డబ్బు కావాలంటారు. డబ్బు అక్కరలేని పనులకైన్నీ ప్రభుత్వ మన సత్వమేమిటి? డబ్బుతో నిమిత్తము లేకుండనే శాసనము చేయవలసినవి అనేకమున్నాయి. ప్రధానమైన భూసమస్యపట్ల ఏమిచేశారు? ఈరోజున వీరు సరిగా ప్రజల సమస్యా పరిష్కారానికి సిద్ధంగా వుండేటట్లు అయితే సర్వదా ప్రతిపక్షమువారు సహకరించడానికి తయారుగావున్నారు. మేము మీ చెడ్డను మాత్రమే ప్రచారముచేయక మీరు మంచిచేసినట్లయితే దానినికూడ ప్రచారము చేయడానికి సర్వసిద్ధముగా వున్నాము. శాసన సభను కొంతకాలము వ్యవధిలో రద్దుచేయించాలనే కుట్ర ఎవరిదగ్గరనుంచివస్తుంది? అది బయటనున్న మాజీ మంత్రులు చేస్తున్న కుట్ర అని మీరుగమనించడములేదా? ప్రభుత్వము పోతే మళ్ళీ elections వస్తే ఏవోకొన్ని seats సంపాదించుకోవచ్చునని ఆశ వాండ్లకు వుంది. మళ్ళీ elections వస్తే ప్రజల ద్రవ్యము, కోట్లకొలది ద్రవ్యము పాడైపోతుందని ఆలోచించడములేదు. ప్రభుత్వం పోవాలని మేము కాదుఅనేది. మీయొక్క సహచరులుగా చెప్పబడేవారే మీగొంతుల కోస్తున్నారు. వీరి నాయకుడైన గాంధీ

మహాత్ముడు చెప్పినట్లు నడచుకుంటే తప్పకుండ ముందుకుసాగి వెళ్ళ గలుగుతారు. ధైర్యంగా మంచిపనులు చేయడానికి పూనుకుంటె మిమ్ములను బలపరుస్తాము. తెల్లవారుగుల పెంపకం మనకు ఎందుకు. ఎందుకు Governors కు యింతఖర్చు. Governor మరి బాగా ఖర్చుల చెప్పాలంటే ఈ 10 నిమిషములు చాలవు. మంత్రులవిషయంలో శాసన సభ్యులవిషయములో ఎందుకింత పెద్దపెద్ద భవనాలు. Cement Roads ఎవరికి కావాలి. ముఖ్యంగా ముందు ప్రజల తిండివిషయమై ఆలోచిం చాలి. చైనాలో పెద్ద Officers, High Court Judjes కూడ బస్సులలో పోవడములేదా? కాబట్టి మనలో విలువవుంటే దానికి మెరుగులు అక్కరలేదు. భూషణాలు అక్కరలేదు. ప్రజల సహకారము తోనే ఏపనులైన జరుగుతాయి. ఇప్పుడు శబరిప్రాజెక్టు కట్టితే ఆ ప్రాంతాలవారు సహకరించడానికి సిద్ధంగావున్నారు. కావలసిన డబ్బు కూడ యిస్తామని చెప్పుతున్నారు. ఏనాడో భువనేశ్వరం అనకట్టక యితరదేశాలలోని Capital తో కట్టినారుకదా? ఇది పరాయి ప్రభుత్వము కాదు. ప్రజలు సహకరించడానికి సిద్ధంగావున్నారు ప్రజల దగ్గరనుంచి డబ్బుసేకరించి అన్ని ప్రాజెక్టులు తీసుకోవచ్చును. ఒక్క డబ్బుతోనే కాదు. ప్రజల సహకారముకూడ అవసరము. ప్రజలను కూడగట్టుకోవాలంటే మీయొక్క విధానములోనే పెద్ద మార్పురావాలి. మీయొక్క Department లవారు యిచ్చిన అంకెలనుబట్టి మామూలు పద్ధతిలో చేస్తున్నారు మొన్నటిది మద్రాసు Budget లోని ఒక భాగము కావచ్చును. కాని యిది Finance Minister గారు స్వంతముగా పెట్టిన Budget. మీరు సరియైన విధానాలు అమలుపరచి నట్లయితే మీకు బలంవుంటుంది. మీపక్షంవారిని కూడగట్టుకోడానికి వారిని సంతృప్తిపరచడానికి కాదు. మీరు నిజముగ ఆంధ్రప్రజల యొక్క అభివృద్ధిమార్గాన్ని తీసుకున్నట్లయితే వీలుపుంటారు, శాసన సభ సక్రమముగా సాగుతుంది.

Sri R. SIDDHANNA GOWD:— అధ్యక్షా, నేను మొట్ట మొదట రిఫారమ్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్‌ను గురించి మాట్లాడుతాను. ప్రభుత్వము నుండి గ్రామ ఉద్యోగస్థులవరకు అవినీతి చాలా పెరిగిపోయింది. ప్రాజెక్టుల ప్రణాళికలు ఏర్పాటు చేయటములో నేషనల్ స్కీమ్సు అమలు పర్చటములో చాలా పక్షపాతమున్నది. ప్రతిపనిలోను

కాంగ్రెసు వారినే ఉద్యోగస్తులుగా ఏర్పాటుచేస్తున్నారు. వీరు సామర్థ్యంతో పనులను చేస్తున్నారనిగానీ, ప్రాజెక్టుల విషయంలో సరిగా చూస్తున్నారనిగాని, చెప్పటానికి వీలులేదు. ఇది చాలా విచారకరము. తాలూకా ఆఫీసు వుద్యోగస్తులు, కలెక్టరాఫీసు ఉద్యోగస్థులు, తక్కావి ధరఖాస్తుల విషయములోనూ, ఇండ్లదరఖాస్తుల సందర్భములోను, చాలా ఆలస్యం చేస్తూ వుంటారు. ఎవరైనా డబ్బు యిస్తే ఆ కాగితములు ముందుకు వస్తవి. లేకపోతే రావు. మనకు వుండే ప్రభుత్వం స్వాంతమైనది. ప్రజాప్రభుత్వం వచ్చిందని అనుకుంటున్నాము. కాని, ప్రభుత్వ యంత్రాంగములో చాలా సంస్కరణలు జరగవలసి యున్నది. అవినీతి పెరిగిపోయింది. ప్రభుత్వం సామర్థ్యంతో నిర్వహించటములేదు. ఇందువల్ల ప్రజలకు నమ్మకం, వుండజాలదు. మన ఇండియా ప్రభుత్వ ఆర్థికమంత్రిగారు మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యమువచ్చి 7 సంవత్సరములైనప్పటికీ ప్రజాజీవితములో యీ 7 సంవత్సరములు ఎక్కువకాదని చెప్పుతూ మన జీవిత చరిత్రలో ఎక్కువేనని చెప్పారు. మన ప్రభుత్వము వారు నదీలోయ ప్రాజెక్టులను నిర్మించలేక పోయినప్పటికీ. విద్యా, వైద్యము, మొదలైన విషయములలో తగిన సౌకర్యాలు చేయలేకపోయినప్పటికీ చింతలేదు. ఇప్పటికైనా ప్రజలకు తగిన సౌకర్యాలు ఏర్పాటుచేయటములో ప్రభుత్వం చర్యతీసుకోవలెను. నీటితీరువను ఎక్కువచేయటముగురించి (వేరుశనగ, ప్రత్తి, పొగాకు మొదలైన వాటిమీద) చెప్పారు. ఇప్పటికే రైతులు, భరించలేనిపన్నులను మోస్తున్నారు. ఏ దేశాలలోగూడా ఇంత పన్నుల భారంలేదు. ఈ దేశములో రైతులు, చాలా అప్పులతో బాధపడుచున్నారు. మన నారాయణస్వామి నాయుడుగారు ఈ విషయాలను గురించి చెప్పారు. ఇప్పుడు పన్నులభారము చాలా వున్నది. వెనుక చిన్న చిన్న పట్టాదారులకుగూడ, పన్నులు తీసివేస్తామని చెప్పారు. సేల్సు టాక్సు 10 వేలు వచ్చేవారికి మినహాయింపు చేశారు. రైతులకు మాత్రం, ఒక రూపాయి యిచ్చేవారుకూడా భూమిపన్ను యివ్వవలసి వస్తున్నది. ఇట్లా ఎక్కువ పన్ను విధించడం చాలా అన్యాయం. నీటి తీరువ ఒక పన్ను అవుతుంది. యీ భూములలో అదవపు పంటవేస్తే రెండవ పంటకు మరల పన్ను చెల్లించాలా అని నేను ముఖ్యమంత్రిగారిని అడుగుచున్నాను. ప్రభుత్వం అంతా

చాలా అవకతవకలతో నిండియున్నది. క్రాప్ ఎస్టిమేషన్ చేయు విషయంలో 0-4-0 పంటఅయితే, 0-6-0 వేస్తారు. 0-6-0 పంట అయితే, 0-8-0 పంటని, యీ విధంగా వుద్యోగస్తులు, ఎక్కువ వ్రాస్తూ వున్నారు. మామూలుగా తహశీలుదార్లు, గ్రామ ఉద్యోగస్తులకు హెచ్చరించి ఎక్కువ అణాలు పంటపండినట్లు వ్రాయమని నిర్బంధము చేస్తారు. మా తాలూకాలో పంట లేదు. సెప్టెంబరువరకు 20 సెంట్లుగూడ వర్షము లేక పంటలు ఎండిపోయినవి. నవంబరులోగూడ వర్షములేదు. సెప్టెంబరు, అక్టోబరు నెలలలో అతివృష్టి అవటంవల్ల పంటలు చెడిపోయినవి. పరిస్థితులు యిల్లా వుంటే పంటలు జాస్తిగా పండినవని ఉద్యోగస్తులు వ్రాసినారు. యీ విధంగా వ్రాయమని, కలెక్టర్లు ఆజ్ఞాపించవలసిందేనా? ప్రజా ప్రభుత్వం వున్నప్పుడు మన నాయకులు ఇటువంటి విషయాలలో చాలా ఆలోచన చేస్తూ వుండేవారు. ఇప్పటి వుద్యోగస్థులుగూడ పంటలు నష్టమైనప్పుడు ఎక్కువ పంటలు పండినవని వ్రాయటం, చాలా అసత్యమైనదిగా వున్నదని చెప్పుచున్నాను. ఇంత దొంగతనము దేనికి? అతివృష్టివల్ల పంటలు నష్టమైనప్పుడు ఎక్కువపంట పండిందని వ్రాస్తున్నారు. ఇది నమ్మదగినదేనా? దీనినిగురించి ఒక సవరణ చేయకపోతే season క్రాప్ ఎస్టిమేషన్ విషయంలో సరిగా వుండదని చెప్పుచున్నాను. seasonal crop ఎస్టిమేషన్ విషయంలో తయారుచేసిన లెక్కలు నమ్మగూడదు. ఈ లెక్కలు ప్రభుత్వానికి ఆధారముగా వుంటవి. దీనిపై రెవిన్యూ accounts గవర్నమెంటు వారు తయారుచేసుకుంటారు. ఇది క్రమంగా లేకపోతే రైతులకు చాలా యిబ్బంది వుంటుంది. ఈ గ్రామ ఉద్యోగస్థులకు చాలా మామూళ్లు వుంటాయి. తుపాకిలైసెన్సు యిస్తే మామూళ్లు, అర్జీలు వ్రాసిపెట్టితే, మామూళ్లు ఇవన్నీ indirect గా ప్రజలు యిచ్చుకునే టాక్సులుకావా? ఇదేనా సత్ పరిపాలన, ఇదంతా ఒక "ఫార్సు" అని, నేను అంటాను. కాబట్టి తహశీల్ దార్లను, గ్రామ వుద్యోగస్తులను అందరిని సమావేశపరచి పంటల విషయములో, సరియైన లెక్కలను వేసి పంపునట్లుగా, ఏర్పాటుచేయించాలని కోరుచున్నాను.

మడకశిర తాలూకాలో కన్నడిగలు చాలా మంది వున్నారు. తాము ఏ వుద్దేశ్యంతో, అరవలనుండి విడిపోయినారో, అదే వుద్దేశ్యంలో మేమూ, మైసూరు రాష్ట్రములో చేరవలెనని కోరుతున్నాము.

Sri R. Siddhanna Gowd] [10h March 1954

అంతేకాకుండా 1905 లో తయారు చేసిన DistrictGazetteer చూచినట్లయితే, అందులో కూడా మడకశిరా తాలూకాలో నూటికి 70 మంది కన్నడం మాట్లాడే వారేనని యున్నది. అంతే కాకుండా ఈ మడకశిరా పట్టణాన్ని ఎవరు కట్టించిందని District Gezetteer చూచి నప్పటికిని, మైసూరు స్టేటులో శిరా అనే పెద్ద పట్టణమున్నది. ఆ శిరా వాళ్ళు కట్టించినది ఈ మడకశిరా. కనుక దానిని ఈ స్టేటులో చేర్చడం సమంజసమైనట్టుంది. మడకశిరా చుట్టు contiguous గా 4, 5 మైళ్ళలో మైసూరు స్టేటు వుంటున్నది. 70 వంతులు మడకశిరా తాలుకాలో కన్నడం మాట్లాడే వారే ఉన్నారు. నూరు నూటయాభై సంవత్సరముల నుండి ఉద్యోగస్తులు అక్కడ స్కూళ్ళలో పిల్లల నెత్తిమీద తెలుగు రుద్ది నప్పటికీ ప్రజలలో కన్నడం మాట్లాడేది పోలేదు. కన్నడ భాష ఇప్పటికిని ఎక్కువగానే యున్నది. కనుక భాషారీత్యా చూచినప్పటికీ లేక geographicalగా చూచినప్పటికి. నైసర్గికంగా చూచినప్పటికీ, మడకశిరా తాలూకా మైసూరు స్టేటుకు చేరుట సమంజసంగా ఉంటుందని ముఖ్య మంత్రి గారికిని, ఉప ముఖ్య మంత్రిగారికిని, ఆర్థిక శాఖా మంత్రి గారికిని, ఇతరసభ్యులందరికిని మనవి చేస్తున్నాను.

ఇక రాష్ట్ర administration విషయంలో మన రైతాంగానికి మన ప్రభుత్వోద్యోగులు సరియైన మర్యాద ఇచ్చి వారిని గౌరవించడం లేదు. Administration అంతా vernacularisation అయితే రైతాంగానికి ప్రజలకు చాలా అనుకూలంగా ఉంటుంది. అప్పుడు ఈ distinction between class and mass అనేది పోతుంది లేక పోతే ఇప్పుడు వీరికి ప్రభుత్వములో సరియైన మర్యాద ఇవ్వడంలేదు. రైతులు తాలూకాఫీసులకు పోయినప్పుడు వారు కూర్చుండేందుకు ఏలాటి సౌకర్యములేదు, వారిని చాలా హీనంగా చూస్తున్నారు. మన ప్రజాస్వామ్యములో, మన దేశానికి మన ప్రభుత్వానికి వెన్నెముక అయినటువంటి రైతాంగాన్ని మనం గౌరవించనక్కరలేదా? వారు కూర్చునేందుకు తాలూకాఫీసులలో రెండు బెంచీలైనా ఎందుకు వేయకూడదని అడుగుతున్నాను. మనకు వోటు ఇచ్చి మనలను ఎన్నుకొని పరిపాలనంతా మన చేతిలో పెట్టినటువంటి వారిని చూడవలసిన విధమిదేనా? వారికి గౌరవ మర్యాదలు అక్కరలేదా? వారు ఆఫీసులకు పనిమీద

వచ్చినప్పుడు వారు కూర్చుండుటకు 1, 2 బెంచీలనైనా ఏర్పాటు చేయించ కూడదా ? తరువాత వారినుండి ఏమైనా అర్జీలు వచ్చినట్లయితే వాటికి 5 రూపాయలైనా లంచాలు యివ్వకపోతే వాటిని చించి వేయడం జరుగుతున్నది. ఈ విషయంలో ఎన్నో నిదర్శనాలు చూపించగలను. సాక్షులు కూడ ఉన్నారు. Substancial cases ఉన్నాయి. ఈ లంచగొండి తనము పొయ్యేంతవరకు పరిపాలన బాగుపడదని, ప్రజలు సంతృప్తి చెందరని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER:—Time is over. The hon. Member will please sit.

Sri BOJJA APPALASWAMI:— అధ్యక్షా, ఈ బడ్జెటు సమావేశములో కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు ప్రతిపాదించినటువంటి ఈ బడ్జెటును విమర్శించడమే గాని, మెచ్చుకొనడానికి తాహతులేదు అనుకొంటాను. ఎందుకంటే ఆర్థికశాస్త్రవేత్తలు, నిపుణులుమాత్రమే దీనియొక్క మంచిచెడ్డలు, లోటుపాట్లు కనుక్కొనగలరు. అయినప్పటికీ, అటు కాంగ్రెస్‌పార్టీ సభ్యులు, యిటు ప్రతిపక్షసభ్యులు, ప్రతివారు ఏదో కొంచెము నిరాశ, నిస్పృహ వెల్లడిస్తూ చర్చిస్తున్నారు. కాబట్టి, ఈ బడ్జెటు చాలమట్టుకు సభ్యులందరికీకూడ తృప్తికరంగాలేదు అని అనుకొంటాను. 40. 50 కోట్లు ఆంధ్రరాష్ట్రము ఖర్చుపెడుతున్నప్పటికి, ఏవర్గానికికూడ సంతృప్తి లేకుండా ఉండడం ఆశ్చర్యకరంగావున్నది. నామట్టుకు నాకు తృప్తి కరంగా కన్పడలేదు. ఎందుకంటే, గత ఎన్నో సంవత్సరాలనుంచి మీరు హరిజనాభ్యుదయం, హరిజనాభ్యుదయం అంటూ గొప్పగా చెప్పుతూ వచ్చారు. ఈ విషయంగురించి విమర్శిస్తున్నందుకు మీరా అందరికీకూడ కోపమురావచ్చును. ఎంతోమంది ఈ విషయాన్నిగూర్చి ఎన్నోసార్లు అప్పటికప్పుడు విమర్శించారు. దాన్నిగురించి నేనుకూడ విమర్శించడమంటే, అది మీరాకు అరణ్యరోదనముగా కన్పడవచ్చును. ఈ విషయముగురించి ఎంతమంది విమర్శించినా, వింటూండడమేగాని, దానికి గాను యేమీ చర్యలు తీసుకొన్నట్లు నాకు కనపడలేదు. ఈ బడ్జెటులో ఏదో కొంతే మేలు జరుగుతుందని ఆశించాము. ఎందుకంటే, ఇదివరలో ప్రకాశంపంతులుగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఒకకోటి రూపా

Sri Bojja Appalaswami] [10h March 1954

యలు హరిజనులకొరకు ప్రత్యేకించి, ప్రతిఏడు 50, 60 లక్షల రూపాయలు ఖర్చుపెడుతూ ఉండినారు. అందువల్ల, యిప్పుడుగూడ ప్రకాశం పంతులుగారు ప్రధానమంత్రిగా ఉన్నారు. కాబట్టి, కనీసము 70 లక్షల రూపాయలైనా హరిజనాభ్యుదయంకోసం ఖర్చుపెడతారని ఆశించాము. కాని, 56 లక్షలుమాత్రము యిందుకొరకు ఖర్చుపెడుతూ, అందులో 10 లక్షల నిధిని ఏర్పాటుచేశారు. ఇది చాలా అసంతృప్తికరంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. కనీసం 75 లక్షల రూపాయలైనా కేటాయించినట్లయితే, 50 లక్షలు administration కు పోయినప్పటికిని, కేవలం 20 లక్షలైనా హరిజనులకు అందగలదు. ఇప్పుడు యీ ప్రభుత్వమువారు, హరిజనులకు scholarships కని, hostels మొదలగువాటికని, 2, 3 లక్షలుమాత్రం ఖర్చుపెట్టుచుండుట చాలా శోచనీయంగా వున్నది. 10 సంవత్సరములనుంచి హరిజనులకు నివాసస్థలాలు యిస్తామని చెప్పుతున్నారు గాని అందుకు సరియైన ఏర్పాట్లు ఏమీ జరగలేదు. ఎన్నో సందర్భాలలో యీ స్థలాలగురించి చాలా తగాదాలు వచ్చినవి. హరిజనులు ఎన్నో కష్టాలకు గురికావలసివచ్చింది. ఈ విషయాలనుగురించి ప్రతిపక్షసభ్యులు ఎన్నోసార్లు విమర్శిస్తూనే వచ్చారు. ఇవన్నీ ప్రభుత్వానికి తెలియనివి కాదు. అయినప్పటికి హరిజనులకు చెప్పుకోదగినంత సహాయము జరగలేదు. నిజంగా మానవజాతిని ఉద్ధరించదలచుకొంటె తప్పక ఈ హరిజనులకు మొట్టమొదటి ప్రాధాన్యత నిచ్చి, వారిని ఉద్ధరించవలసి యుంటుందని ఆంధ్రప్రభుత్వానికి, ఆంధ్ర ప్రజానీకానికి హెచ్చరిక చేస్తున్నాను. నిజంగా హరిజనులు పడుతున్న యిబ్బందులు చెప్పనలవికాదు. ఈ విషయములో పార్టీ వివక్షత లేకుండా ప్రతివారు విమర్శిస్తున్నారు. హరిజనజాతి అన్నివిధాలా అడుగున పోయింది. కనుకనే యీవిధంగా విమర్శించవలసివచ్చింది. హరిజనులకు ఎన్నోలక్షలు ఖర్చుపెడుతున్నాము, ఉద్యోగాలు యిస్తున్నాము, యింకా వారికి తృప్తిలేదని గోపాలరెడ్డిగారు చెప్పారని తెలుస్తున్నది. నిజమే, కాంగ్రెసు ప్రభుత్వము కొంత ఖర్చుపెట్టియుండవచ్చు. కాని అది ఏమాత్రము తృప్తికరముగా లేదని చెప్పవలసియున్నది. ఎందుకంటె హరిజనులయొక్క పరిస్థితి గమనించినట్లయితే, వారు చాలా హీనస్థితిలో వున్నారు. వారిని ఉద్ధరించడానికి తృప్తికరమైన సహాయము ఏమిచేశారని అడుగుచున్నాను. ఉద్యోగాలలో చూచుకొన్నట్లయితే,

మన రాష్ట్రములో 189 తాశీల్దార్లు వుండగా, ఒక హరిజనుడైనా తాశీల్దారుగా ఉన్నాడా? లేడా? 89 రేంజర్లు వుంటే, వారిలో ఒకే ఒక హరిజనుడున్నాడు. ఇక non-gazetted officers ఎన్ని వేలమంది ఉంటే, కేవలము కొన్ని పదులుకూడ హరిజనులు ఉండరని తెలుస్తున్నది. ఇలు వంటి పరిస్థితులుంటున్నప్పుడు, హరిజనాభ్యుదయము విషయంలో ఏమి చేస్తున్నారని తృప్తిపడవలసిన ప్రయత్నంలో నాకు అర్థంకావడంలేదు. దీన్ని గురించి సభ్యులందరు విమర్శిస్తున్నారంటే, ఆశ్చర్యపడవలసిన అవసరం లేదని చెప్పుచున్నాను. కనుక ప్రభుత్వము యిప్పుడు చేస్తున్న సహాయం యేమాత్రం చాలదని, హరిజనాభ్యుదయంకొరకు యింకా యెక్కువగా ఖర్చుపెట్టి, దాన్ని ప్రధానంగా తీసుకొని, వారిని ఉద్ధరించవలెనని కోరుతున్నాను.

తరువాత మరొక విషయము మనవి చేయవలసిందేమిటంటే, ఈబడ్జెటులో మా అమలాపురం తాలూకా గురించి ఏవిధమైన ఖర్చు పెట్టకపోవడం చాలా శోచనీయంగా ఉన్నది. అయితే, మీ అమలాపురం చాలా సస్యశ్యామలమైనటువంటి ప్రదేశము, సుఫలాం, సుజలాం అని దాన్ని పొగడి దానికేమికావలసిందని చెప్పుతారేమో. నిజమే అది అటువంటి సస్యశ్యామలమైనటువంటి ప్రదేశమే. మరియు అది ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా, యావద్భారత దేశానికికూడ అన్నపూర్ణగా పరిగణించ వలసివుంటున్నది. అటువంటి అమలాపురం తాలూకాకు మీరేమి ఖర్చు పెడుతున్నారు, ఏమిసహాయం చేస్తున్నారని అడుగుతున్నాను. ఒక అణా అయినా దానికి ఖర్చుపెట్టదలచకుండుట చాలా శోచనీయంగా ఉన్నది దీనికి సరియైన సహాయం చేసి కాపాడక పోయినట్లయిన, ఆంధ్ర రాష్ట్రమేకాకుండా, యావద్భారతదేశముకూడా నష్టపడుతుందని హెచ్చరిస్తున్నాను. దేశములో ఉన్న పెద్ద నదీ లోయలలో రెండవదిగా ఈ గోదావరినదీ ముఖద్వారం ఇక్కడ ఉంటున్నది. కావలసిన నావలు, పడవలు నిర్మించుకొనడానికి అవకాశమున్నది. ఈనదిలో ఎప్పుడో కాటన్ దొరగారు కట్టిన ఆనకట్టలు తప్పితే ఈ కాంగ్రెసు ప్రభుత్వము చేసిందేమి లేదు. అమలాపురం తాలూకాలో, సరియైనటువంటి నీటి సౌకర్యములు కల్పించగలిగితే, కావలసినంత పంట పండించే అవకాశమున్నది. కాని ప్రభుత్వము దీనికే విధమైన సహాయము చేస్తున్నట్లు కనపడలేదు. ప్రణాళికలో

కొంతమందికి సంబంధించినంతవరకు ఏమిలేదు. కనుక ఈ విషయమై ప్రభుత్వము పట్టించుకొని శ్రద్ధవహించి ఆ తాలూకాకు తగు సహాయం చేయవలెనని కోరుచున్నాను.

ఈ అదనపు పన్నులు విధించే విషయములో 10 రూపాయలు శిస్తులు కట్టేవారికైనా విధించినట్లయితే, వారికి కష్టతరముగా వుంటుంది. 20 రూపాయలు శిస్తుకట్టే వాడిపైన యీ అదనపు పన్ను విధిస్తే కొంచెము బాధగా వుంటుంది. 200 రూపాయలు శిస్తుకట్టే వాడు 50 రూపాయలు దానికి అదనంగా కట్టితే, నష్టము ఏమిటి? అటువంటి వ్యాపారస్థులమీద, భాగ్యవంతులమీద పన్నువేస్తే కష్టముండదు. పన్నులమీద పన్నులువేస్తే, ఎంతసేపటికి పేదవారినే ఎక్కువగా బాధించేటట్లు వుంటుంది. భాగ్యవంతులుగావుండి, ఎక్కువ రాబడివచ్చే వారిమీద యీ పన్నులు వేయడం మంచిదిగాని, పేదవారుగావుండి ఏదో విధంగా వ్యవసాయముచేసుకొని పొట్టకూటాలకుండా జీవించేవారిమీద, వారికి బాడా పొలము కొద్దోగొప్పో వున్నదనే సాకుతో అదనపుపన్నులు విధించడం న్యాయమేనా అని అడుగుతున్నాను. భాగ్యవంతులుగావున్న వారిమీద, పెద్దపెద్ద భూస్వాములమీద వేసినచో వారు భరించగల స్థితిలో వుంటారు.

ఇప్పుడు ప్రభుత్వం ప్రజల ఆందోళనవల్ల యీ prohibition రద్దు చేయడము అవసరమవునా, లేదా అనేదాన్ని నిర్ణయించుటకు ఒక కమిటీని వేశారు. కమిటీ రిపోర్టు వచ్చిందనిన్ని, అది ప్రభుత్వం పరిశీలనలో వున్నదని వింటున్నాము. పల్లెలలోవున్న మాల మాదిగవాళ్లే ఎక్కువగా యీ త్రాగుడుకు అలవాటుపడిన వారని అంటున్నారు. ఈ మాలమాదిగలకోసము యింతవరకు హరిజనోద్ధరణ అని ప్రభుత్వముపక్షు సభ్యులు, ప్రతిపక్షు సభ్యులు అంటున్నారు. ప్రభుత్వము ఈ హరిజనులకొరకు ఏమి ప్రయోజనాలు కలిగించింది ఊరికి దూరముగా ఎక్కడనో మురికి ప్రదేశాలలో గుడిసెలుపాకలు వేసుకొని నివసిస్తున్న యీ పేదవాళ్ళసంగతి ప్రభుత్వము విచారించిందా? వాళ్లకు యిళ్లస్థలాలను యివ్వండి అని అంటే ప్రభుత్వము యింతవరకు ఆటీగటీ కనుక్కొన్న పాపాన పోలేదు. నిజంగా ఈ త్రాగుడుకు

అలవాటుపడిన వాళ్ళను ఆ అలవాటునుంచి తప్పించటానికి ప్రభుత్వా తలపెట్టినను, దీన్ని సక్రమముగా నిర్వహించలేక పోయింది. ఇప్పుడు ప్రభుత్వము prohibition తీసివేసేటట్లయితే, మాల, మాదిగలు అంటి ... కొనే హరిజనులకుగాను, యీ prohibition వల్ల వచ్చే ఆదాయము, ఏమైనా ఖర్చుపెట్టదలచారా? దీని ఆదాయము ఏదుకొని వెళ్ళి, ... electricity కోసమో, ఏ ప్రాజెక్టులకోసమో కైంకర్యము చేయదలచుకున్నారుగాని, హరిజనవాడ అని చెప్పబడే యీ మాలమాదిగలు నివసించే ప్రదేశములో రోడ్లువేయించారా, electricity పెట్టించారా, లాంతరులైనను పెట్టించారా? ప్రభుత్వము యీ మూడేండ్లనుండి ఏమి లాభముచేశారని అనుకుంటున్నారు. బ్రాహ్మణ అగ్రహారాలు లాగు యీ మాలపల్లెలు ఏమైనా వృద్ధిచెందాయా? రోడ్లు irrigation schemes అని, electricity అని, వాటిక్రింద ప్రభుత్వము 50, 60 లక్షలు ఖర్చు చేయబోతున్నారు. మురికి కూపాలలో యిరుక్కుపోయి సరియైన స్థలము వసతిలేకుండా నివసిస్తున్న యీ మాలపల్లెలలో ఏ మునిసిపాలిటీ వారుగాని, పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లుగాని, ఏవైన ప్రయోజనములు, వసతులు కల్పించటానికి, ప్రభుత్వపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఎందుకు చేయలేదని అడగలిగారా? ఈ హరిజనుల పట్ల ఎంత నిరాదరణ చూపుచున్నారో ఎవరికి తెలియకుండా వున్నది? ప్రతిపక్ష సభ్యులు గాని, ప్రభుత్వము పక్షసభ్యులుగాని యీ మాలమాదిగ పల్లెలలోపలికి వచ్చి పరిశీలించారా?

Sri T. NAGI REDDI:— ప్రతిపక్ష సభ్యులు అధికారములో లేరు, మీరు ప్రతిపక్షసభ్యులను వదిలివేసి మాట్లాడండి.

Sri B. APPALASWAMI:— ప్రతిపక్షము కాదు. ఇటువంటి విషయాలలో ప్రభుత్వమునకు వచ్చే 50 కోట్లరూపాయలలో ఏ 30 కోట్లో యీ హరిజనాభివృద్ధికిగాను ఖర్చుచేయకూడదా! గ్రామప్రాంతాలలో హరిజనులు, అక్కడ భూములు బాగుచేసి, పంటలు పండించి ప్రభుత్వానికి ఆదాయము రావటానికి కారణాభూతులని అని

Sri B. Appalaswami] [10th March 1954

పించుకోడగరా? గ్రామ ప్రాంతాలకు వెన్నెముకవంటి యీ హరిజనులను ప్రభుత్వము నిర్లక్ష్యము చేస్తున్నారంటే ప్రజలలోను, యీ హరిజనులలోను గగ్గోలము ఎందుకు పుట్టదని అంటున్నాను. Prohibition తీసివేసి, దానివల్ల వచ్చే ఆదాయమును హరిజనోద్ధరణకుగాను ఖర్చుచేయకుండా ఏ Electricity Schemes కొరకో, ప్రాజెక్టుల కొరకో ఖర్చుచేయడము సమంజసమేనా అని అడుగుతున్నాను. ప్రభుత్వము దిక్కుమొక్కులేని యీ పేదహరిజనుల సంగతి పాటించడము లేదని చెప్పకతప్పదు. ప్రభుత్వమువారు యిప్పటికైనను యీ పేద వాళ్ళమీద దయాదాక్షిణ్యము చూసి. వీరిని ముందుకు తీసుకువచ్చే మార్గము ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. టైము చాల నందున సగములో ముగించుచున్నాను.

Mr. SPEAKER :—The House stands adjourned till 11 A. M. tomorrow. (The House then adjourned)